# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
గురువారం
03-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 183
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


శ్రావణ మాసం, గురువారం, తిథి : విదియ ఉ.04.17 వరకు, నక్షత్రం: ధనిష్ట, ఉ :09.56 వరకు, వర్జ్యం: సా.04.17-05.42 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.14-11.05 వరకు, రాహుకాలం: మ.01.58-03.33 వరకు



## 370 అధికరణ రద్దు అంశం

### విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసనం

**న్యూఢిల్లీ, ఆగస్టు 2 :** జమ్మూ కశ్మీరులో 370వ అధికరణను రద్దు చేసి రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించడం లోని రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ సారథ్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం బుధవారం ..మిగతా 2లో

# రుణమాఫీ మళ్లీ షురూ



## నేటి నుంచే పునఃప్రారంభం

### నేటి నుంచే రైతుల ఖాతాల్లో జమ!

### విడతల వారీగా మొత్తం రూ.19 వేల కోట్లు మాఫీ

### నెలన్నర రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయాలి

### రైతాంగ సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే ప్రధాన లక్ష్యమని పునరుద్ఘాటన

### రైతు సాధికారత సాధించే వరకు విశ్రమించబోమని స్పష్టీకరణ

### 29.61లక్షల రైతు కుటుంబాలకు లబ్ధి

### బకాయిలు చెల్లించినా మాఫీ వర్తింపు! : సీఎం కేసీఆర్

**హైదరాబాద్, ఆగస్టు 2 (మనం న్యూస్):**

రైతు రుణమాఫీని తక్షణమే పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్రావు ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియను గురువారం నుంచే పునఃప్రారంభించాలని స్పష్టం చేశారు. తెలంగాణ రైతాంగ సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఎన్ని కష్టాలొచ్చినా రైతుల సంక్షేమం కోసం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తిరిగి చక్కబడిన నేపథ్యంలో, రాష్ట్రంలోని రైతుల పంట రుణాల మాఫీ కార్యక్రమాన్ని పునః ప్రారంభించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం ప్రగతిభవన్ లో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కరోనా, కేంద్రం వైఖరితోనే ఆలస్యం.. ఇచ్చిన మాట ప్రకారం, రైతు రుణమాఫీ కార్యక్రమం కొనసాగించాం. అయితే కేంద్రం తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయం, కరోనా వల్ల సంభవించిన ఆర్థిక సమస్యలు, ఎఫ్ఆర్బీఎం నిధులను విడుదల చేయకుండా కేంద్రం రాష్ట్రం పట్ల అనుసరించిన కక్షపూరిత వైఖరి తదితర కారణాల వల్ల ఏర్పడిన ఆర్థిక లోటుతో.. రుణ మాఫీ ఇన్నాళ్లూ కొంత ఆలస్యమైంది. కానీ రైతులకు అందించాల్సిన రైతుబంధు, రైతుబీమా, ..మిగతా 2లో



## లోక్సభలో మళ్లీ గందరగోళం

### మణిపూర్, ఢిల్లీ ఆర్డినెన్స్లపై ఆందోళన

### సభను నేటికి వాయిదా వేసిన సభాధ్యక్షుడు

### సభ్యుల తీరుకు నిరసనగా సభకు స్పీకర్ ఓంబిర్లా గైర్హాజరు

**న్యూఢిల్లీ, ఆగస్టు 2 :** పార్లమెంట్ ఉభయసభల్లో విపక్షాల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. అలాగే వాయిదాలు కూడా తప్పడం లేదు. వర్షాకాల సమావేశాల ప్రారంభం నుంచి మణిపూర్ హింసాత్మక ఘటనలపై పార్లమెంటులో చర్చ కోసం విపక్ష పార్టీలు పట్టుబట్టాయి. దాంతో ఎలాంటి తొలి వారం పూర్తిగా ఎలాంటి కార్యకలాపాలు లేకుండా ఉభయసభల్లో వాయిదాల పర్వం కొనసాగింది. ఇప్పుడు మణిపూర్ అంశానికితోడు ఢిల్లీ అధికారుల నియంత్రణ బిల్లుకు వ్యతిరేకంగా విపక్ష ఎంపీలు ఆందోళనకు దిగుతున్నారు. బుధవారం లోక్ సభ ప్రారంభం కాగానే మణిపూర్ అల్లర్లు, ఢిల్లీ అధికారుల నియంత్రణ బిల్లుకు వ్యతిరేకిస్తూ విపక్ష సభ్యులు ..మిగతా 2లో



## మణిపూర్ అంశంపై జోక్యం చేసుకోండి

### ఈశాన్యంలో మంటలను చల్లారేలా చేయండి

### రాష్ట్రపతికి ఇండియా కూటమి నేతల వినతి

**న్యూఢిల్లీ, ఆగస్టు 2 :** పార్లమెంట్ ఉభయసభలకు చెందిన వివిధ పార్టీల సభాపక్ష నాయకులతోపాటు ఇటీవల మణిపూర్ను సందర్శించిన 21 మంది ప్రతిపక్ష ఇండియా కూటమికి చెందిన ఎంపీలు బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకుని ఒక వినతిపత్రం సమర్పించారు. మణిపూర్ మంటలను చలార్చేందుకు జోక్యం చేసుకోవాలని వారు రాష్ట్రపతిని ..మిగతా 2లో



## మేం అందరినీ రక్షించలేం కదా!

### హరియాణాలో ఉద్రిక్తతలు..

### సీఎం వివాదాస్పద వ్యాఖ్యలు

**గురుగ్రామ్, ఆగస్టు 2 :** రెండురోజులుగా రాష్ట్రంలో నెలకొన్న ఉద్రిక్తతలపై హరియాణా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ స్పందించారు. ఈ సమయంలో ప్రజలంతా సంయమనం పాటించాలని కోరారు. రాష్ట్రంలోని శాంతి భద్రతలపై పోలీసులు హామీ ఇవ్వలేదని వ్యాఖ్యానించారు. అంతేగాకుండా తాము ప్రతిఒక్కరినీ రక్షించలేమంటూ వివాదాస్పద ..మిగతా 2లో

# దక్షిణాదిలో హ్యాట్రిక్

# సీఎంగా చరిత్ర సృష్టిస్తాం



### పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు వదులుకోరు

### మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్

### అధికారంలోకి వచ్చాక ఆర్నెల్లు రాజకీయాలు చేస్తే చాలు

### మిగిలిన సమయంలో అభివృద్ధిపై దృష్టిపెట్టాలి

### టిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మంత్రి కేటీఆర్ ధీమా

**హైదరాబాద్, ఆగస్టు 2 (మనం న్యూస్):** తెలంగాణలో కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖాయమని మంత్రి కేటీఆర్ అన్నారు. మూడోసారి గెలిచి దక్షిణ భారత దేశంలో హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ విశ్వనగరంగా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని, పనికొచ్చే ప్రభుత్వాన్ని ప్రజలు వదులుకోరని మంత్రి ..మిగతా 2లో



వివరాలు..2లో

# బాధితులను తక్షణమే ఆదుకోవాలి



## నేను నిర్దోషిని..

### సమావేశాల్లో పాల్గొనే అవకాశమివ్వండి: రాహుల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 2 :** పరువు నష్టం కేసులో తాను ఎలాంటి నేరానికీ పాల్పడలేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తాను నిర్దోషినని, తనకు విధించిన రెండేళ్ల శిక్షపై స్టే విధించాలని సుప్రీంకోర్టును కోరారు. ప్రస్తుతం జరుగుతున్న లోక్సభ సమావేశాల్లో పాల్గొనే అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. 'మోదీ ఇంటి పేరు' కేసులో ఈ మేరకు ఆయన సుప్రీంకోర్టులో తాజాగా అఫిడవిట్ దాఖలు చేశారు. కర్ణాటకలో జరిగిన ఓ ఎన్నికల సభలో మాట్లాడుతూ.. దొంగలందరికీ మోదీ ..మిగతా 2లో

## మంచిమాట

గాయపరచిందని గతాన్ని
కలసి రావట్లేదని కాలాన్ని
నిందించరాదు..
ప్రతి నదికి ఒక మలుపులా
ప్రతి జీవితానికి
ఒక గెలుపు ఉంటుంది..

శుభోదయం

# నేటి నుంచి శాసనసభ



### కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన అధికారులు

### ఆర్టీ ఉద్యోగుల బిలలును ఆమోదించే ఛాన్స్

### చివరి సమావేశాలు కావడంతో పలు కీలక బిల్లులకు అవకాశం

### రాజకీయ ఎజెండాతో నడుచుకునేలా బిఆర్ఎస్ ప్లాన్

### అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు

**హైదరాబాద్, ఆగస్టు 2 (మనం న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇవే చివరికి సమావేశాలు అయ్యే అవకాశం ఉండటంతో ప్రభుత్వం కీలక బిల్లులను ఆమోదించబోతోంది. ఆర్టీసీ ఉద్యోగుల్ని ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తిస్తూ నిర్ణయం తీసుకోనున్నారు. దీనికి సంబంధించిన బిల్లును ..మిగతా 2లో



# ఏ రాష్ట్రం ఇస్తారో?

### నేడు మోడీతో బండి భేటీ

**న్యూఢిల్లీ/హైదరాబాద్, ఆగస్టు 2 (మనం న్యూస్):** కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ నేడు ప్రధాని నరేంద్ర మోడీని కలవనున్నారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో కుటుంబ సమేతంగా కలవనున్నట్లు సమాచారం. జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి దక్కిన నేపథ్యంలోనే కృతజ్ఞతలు తెలియజేయడానికి ఆయన కలుస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆయన హస్తినలో పలువురు పెద్దలను వరుసగా కలుస్తూ వచ్చారు. ఇదిలా ఉంటే.. రేపు ఉదయం ఢిల్లీ కేంద్ర ..మిగతా 2లో




# బిజెపిలో చేరిన నటి

### తరుణ్చుగ్, కిషన్ రెడ్డి సమక్షంలోచేరిక

### జయసుధకి కాషాయ కండువా కప్పి ఆహ్వానం

**న్యూఢిల్లీ/హైదరాబాద్, ఆగస్టు 2 (మనం న్యూస్):** సహజ నటిగా పేరు పొందిన ప్రముఖ సినీనటి, మాజీ ఎమ్మెల్యే జయసుధ బీజేపీకి కండువా కప్పుకున్నారు. బుధవారం ఢిల్లీ వెళ్లిన ఆమె తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి తరుణ్చుగ్ సమక్షంలో బీజేపీలో చేరారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, డికె అరుణ తదితరులు కూడా జయసుధ వెంట ఉన్నారు. అనంతరం జయసుధ మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి మోదీ చేసిన అభివృద్ధిని చూసి బీజేపీలో చేరుతున్నానని జయసుధ అన్నారు. రాష్ట్ర బీజేపీ నేతలతో ఏడాదిగా సంప్రదింపులు జరుపుతున్నానని, మొత్తానికి నేడు బీజేపీలో చేరినట్లుగా వెల్లడించారు. తన వర్గం అయిన క్రైస్త్రవుల ప్రతినిధిగా తాను గళం ..మిగతా 2లో

## లోక్‌సభలో మళ్లీ గందరగోళం

(మొదటిపేజీ తరువాయి)

ఆందోళనకు దిగారు. దాంతో సభలో గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో స్పీకర్ లోక్‌సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం రెండు గంటలకు సభ తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దాంతో సభాపతి లోక్‌సభను నేటికి వాయిదా వేశారు. అయితే లోక్ సభలో అధికార, ప్రతిపక్ష సభ్యులు వ్యవహరిస్తున్న తీరుపై సభాపతి ఓం బిర్లా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎడతెగకుండా సభా కార్యకలాపాలకు అంతరాయం కల్పిస్తుండటాన్ని తప్పుబట్టారు. సభా గౌరవానికి అనుగుణంగా సభ్యులు ప్రవర్తించే వరకు తాను సభకు హాజరుకాబోనని మంగళవారం హెచ్చరించారు. ఈ హెచ్చరికకు అనుగుణంగానే ఆయన బుధవారం సభాధ్యక్ష స్థానంలో కనిపించలేదు. మణిపూర్ సమస్యపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వయంగా పార్లమెంటులో ప్రకటన చేయాలని ప్రతిపక్ష సభ్యులు అవిశ్రాంతంగా పట్టుబట్టారు. దీంతో లోక్ సభ గురువారానికి వాయిదా పడింది. లోక్ సభ కార్యకలాపాలను బుధవారం బీజేపీ ఎంపీ కిరీట్ సోలంకి నిర్వహించారు. సభ్యులు శాంతియుతంగా వ్యవహరించాలని కిరీట్ కోరినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఆయన సభను వాయిదా వేశారు. దేశ రాజధాని ఢిల్లీ ప్రాంత ప్రభుత్వ సవరణ బిల్లు, 2023ను బుధవారం లోక్ సభ పరిశీలించి, ఆమోదించవలసి ఉంది. కానీ సభ వాయిదా పడటంతో అది సాధ్యం కాలేదు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు గత నెల 20న ప్రారంభమైనప్పటి నుంచి అధికార, ప్రతిపక్ష సభ్యులు పదే పదే అంతరాయం కలిగించడంపై స్పీకర్ ఓం బిర్లా అసంతృప్తిగా ఉన్నారనే విషయాన్ని అధికార, ప్రతిపక్ష సభ్యులకు అధికారులు తెలిపారు. ఇదిలావుండగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు లోక్ సభలో ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై చర్చ ఈ నెల 8 నుంచి ప్రారంభమవుతుంది. 10వ తేదీన మోదీ సమాధానం చెబుతారు.

## మేం అందరినీ రక్షించలేం కదా!

(మొదటిపేజీ తరువాయి)

వ్యాఖ్యలు చేశారు. హరియాణాలోని నూహ్ జిల్లాలో సోమవారం రెండు వర్గాల మధ్య హింస చెలరేగింది. ఆ సమయంలో ఓ వర్గం ప్రజలు మరో వర్గం వారిపై రాళ్లతో దాడి చేశారు. పలు కార్లు, దుకాణాలకు నిప్పుపెట్టారు. ఆ ఘర్షణల ప్రభావం గురుగ్రా్ం కూడా పడింది. ఈ హింసలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. అలాగే పదుల సంఖ్య లో ప్రజలు గాయపడ్డారు. అలాగే ఈ హింసాత్మక ఘటనల్లో జరిగిన ఆస్తి నష్టంపై ముఖ్యమంత్రి మాట్లాడారు. అల్లరి మూకల నుంచే బాధితులు పరిహారం పొందుతారన్నారు. 'మా ప్రభుత్వం గతంలో ఓ చట్టాన్ని తీసుకువచ్చింది. దానికింద ప్రభుత్వ ఆస్తికి నష్టం వాటిల్లితేనే ప్రభుత్వం పరిహారం ఇస్తుంది. ప్రైవేటు ఆస్తుల విషయంలో ఎవరైతే నష్టం కలిగించారో వారి నుంచే పరిహారం అందుతుంది. ఆ మొత్తాన్ని బాధ్యుల్ని నుంచి వసూలు చేయాల్సి ఉం టుంది' అని ఆయన అన్నారు.

## నేను నిర్దోషిని..

(మొదటిపేజీ తరువాయి)

ఇంటి పేరే ఎందుకుంటుంది అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దీనిపై గుజరాత్‌కు చెందిన భాజపా ఎమ్మెల్యే పూర్ణేశ్ మోదీ పరువు నష్టం దావా వేశారు. దీంతో సూరత్ కోర్టు రాహుల్ గాంధీకి రెండేళ్ల శిక్ష విధించింది. ఫలితంగా ప్రాతినిధ్య చట్టం కింద వయనాడ్ ఎంపీ పదవి కోల్పోయారు. సూరత్ కోర్టు తీర్పుపై సుప్రీం కోర్టులో సవాల్ చేసిన రాహుల్ గాంధీ తాజాగా అఫిడవిట్ దాఖలు చేశారు. తాను ఎలాంటి నేరానికీ పాల్పడలేదని రాహుల్ గాంధీ తన అఫిడవిట్లో పేర్కొన్నారు. తానేమీ శిక్షార్హమైన నేరానికి పాల్పడలేదని తెలిపారు. ఒకవేళ క్షమాపణ చెప్పాల్సి వస్తే అదే అతిపెద్ద శిక్ష అవుతుందని పేర్కొన్నారు. ఒకవేళ క్షమాపణే అయితే ఈ పాటికే చెప్పేవాడినని పేర్కొన్నారు. తాను క్షమాపణ చెప్పడానికి నిరాకరించినందువల్లే తాను 'అహంకారి' అని పూర్ణేష్ మోదీ పేర్కొన్నారని తన అఫిడవిట్లో తెలిపారు. ఏ తప్పూ చేయకపోయినా ప్రజాప్రాతినిధ్య చట్టం కింద క్రిమినల్ నేరాలు మోపి బలవంతంగా క్షమాపణ చెప్పించాలనుకోవడం న్యాయ వ్యవస్థ సమయాన్ని దుర్వినియోగం చేయడమే అవుతుందన్నారు. తనపై విధించిన శిక్షపై స్టే విధించి వర్షాకాల సమావేశాల్లో పాల్గొనేందుకు అనుమతివ్వాలని రాహుల్ గాంధీ కోరారు.

## మణిపూర్ అంశంపై జోక్యం చేసుకోండి

(మొదటిపేజీ తరువాయి)

కోరారు. అనంతరం రాష్ట్రపతి భవన్ వెలుపల వారు విలేకరులతో మాట్లాడుతూ తమ మణిపూర్ సందర్శన వివరాలను రాష్ట్రపతి ముర్ముకు వివరించినట్లు తెలిపారు.మణిపూర్‌లో పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతోందని రాష్ట్రపతికి తెలిపినట్లు కాంగ్రెస్ ఎంపి అధిర్ రంజన్ చౌదరి వివరించారు. రెండు వేర్వేరు జాతులకు చెందిన ఇద్దరు మణిపురి మహిళలను రాజ్యసభకు నామినేట్ చేయవలసిందిగా రాష్ట్రపతిని తాము కోరినట్లు చౌదరి చెప్పారు. మణిపూర్‌లో మహిళలకు జరిగిన అన్యాయాన్ని ఈ చర్య ద్వారా కొంతవరకు ఉపశమనం కలిగించవ చ్చని వారు సూచించారు. మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలతోపాటు తీసుకోవలసిన పునరావాస చర్యలను, ఇత ర పరిస్థితులను రాష్ట్రపతికి వివరించినట్లు చౌదరి చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే మణిపూర్‌ను సందర్శించి రాష్ట్రంలో శాంతి పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలన్నదే తమ ప్రధాన డిమాండని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. మణిపూర్ సమస్య పరిష్కారం కోసం జోక్యం చేసుకోవాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. జూలై 29,30 తేదీల్లో ఆ రాష్ట్రంలో పర్యటిం చిన ఎంపీలు, ఇండియా కూటమి ఫ్లోర్ లీడర్స్ ఈ బృందంలో ఉన్నారు. రాష్ట్రపతిని కలిసిన అనంతరం ఈ బృందం మీడియాతో మాట్లాడింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ, తాము మణిపూర్ సమస్యను రాష్ట్రపతికి వివరించామని చెప్పారు. మణిపూర్‌లో మహిళలపై దురాగతాలు జరుగుతున్నాయని, పునరా వాస కేంద్రాల్లో సరైన సదుపాయాలు లేవని చెప్పామని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మణిపూర్‌లో పర్యటించి, శాంతిని పునరుద్ధరించేందుకు కృషి చేయాలనేదే తమ ప్రధాన డిమాండ్ అని చెప్పారు. మణిపూర్‌లో మే 3 నుంచి హింసాత్మక ఘర్షణలు జరుగుతున్నాయి. దాదాపు 160 మంది ప్రాణాలు కోల్పోగా, సుమారు 50 వేల మంది నిరాశ్రయులయ్యారు. ప్రభుత్వం వీరి కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ సమస్యపై ప్రధాని మోదీ పార్లమెంటులో మాట్లాడాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. స్వల్ప కాలిక చర్చ జరిపేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. ఈ చర్చకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా సమాధానం చెబుతారని చెప్పింది. కానీ ప్రతిపక్షాలు మోదీయే మాట్లాడాలని పట్టుబడుతున్నాయి. ప్రతిపక్ష సభ్యుల నినాదాల హోరుతో పార్లమెంటు వర్షాకాల సమావేశాలు తరచూ వాయిదా పడుతున్నాయి.

# రుణమాఫీ మళ్లీ షురూ

(మొదటిపేజీ తరువాయి)

ఉచిత విద్యుత్ వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కొనసాగిస్తూనే వస్తోంది. మేం ఇప్పటికే చెప్పినట్టు ఎన్ని కష్టాలు నష్టాలు వచ్చినా, ఆరునూరైనా రైతుల సంక్షేమాన్ని, వ్యవసాయాభివృద్ధి కార్యాచరణను విస్మరించే ప్రసక్తేలేదు. పైగా వ్యవసాయాభివృద్ధి కోసం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు వంటి ఆదర్శవంతమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నాం. రైతు సాధికారత సాధించే వరకు, రైతులను ఆర్థికంగా ఉన్నతంగా తీర్చిదిద్దే వరకు విశ్రమించే ప్రసక్తేలేదు..'అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే అందించిన రుణమాఫీ పోను మరో రూ.19వేలకోట్ల రుణమాఫీని రైతులకు అందించాల్సి ఉందని తెలిపారు.

బకాయిలు చెల్లించినా మాఫీ వర్తింపు!.. లక్షలోపు పంట రుణాలను ప్రభుత్వం మాఫీ చేస్తోంది. ఇప్పటివరకు రూ.36 వేల వరకు బకాయిలను మాత్రమే ప్రభుత్వం విడుదల చేయగా.. ఇప్పుడు మిగిలిన వారికీ మాఫీ సొమ్మును ప్రభుత్వం అందజేయనుంది. అయితే చాలామంది రైతుల నుంచి రైతుబంధు సొమ్మును బ్యాంకులు రుణ మాఫీ కింద తీసుకున్నాయి. మరోవైపు కొత్త రుణం పొందాలంటే రెన్యువల్ చేయాల్సి ఉంటుంది కాబట్టి రైతులు బకాయిలు చెల్లించినట్టైతే తర్వాత రుణమాఫీ సొమ్మును వారి ఖాతాల్లో వేస్తామని ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు కొందరు రైతులు సొంతగా బ్యాంకులకు చెల్లింపులు చేశారు. కొందరు మాత్రం చెల్లించలేకపోయారు. దీంతో లక్షలాది మంది రైతులు డిఫాల్టర్లుగా మారినట్లు అంచనా. కాగా కొత్త రుణాల రెన్యువల్ కోసం బ్యాంకులకు రుణం చెల్లించిన రైతులకు సైతం ఇప్పుడు రుణమాఫీ వర్తిస్తుందని వ్యవసాయ శాఖ వర్గాలు వెల్లడించాయి. గతంలో ప్రభుత్వం ప్రకటించిన రైతుల జాబితా ప్రకారమే సొమ్మును వారివారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని చెబుతున్నారు. దీనిపై ప్రభుత్వం మరోసారి స్పష్టత ఇవ్వాల్సి ఉందని అధికారులు అంటున్నారు.రూ.19వేల కోట్ల చెల్లింపుతో రూపాయి కూడా మిగలకుండా రాష్ట్రంలో సంపూర్ణ రైతు రుణమాఫీ కార్యక్రమం పూర్తి కానుందని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో మొత్తం 42లక్షల ఖాతాలకు సంబంధించి రుణమాఫీ జరగనుంది. తద్వారా 29.61 లక్షల రైతు కుటుంబాలు లబ్ధి పొందనున్నాయని ప్రభుత్వం ప్రకటించింది.

రైతుబంధు తరహాలో విడతల వారీగా.. రైతుబంధు తరహాలో విడతల వారీగా కొనసాగిస్తూ నెలా పదిహేను రోజుల్లో, సెప్టెంబర్ రెండో వారం వరకు రైతు రుణమాఫీ కార్యక్రమం మొత్తం పూర్తి చేయాలని సీఎం స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమాన్ని గురువారం నుంచే పునఃప్రారంభించాలని ఆర్థిక మంత్రి హరీశ్రావును, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును కేసీఆర్ ఆదేశించారు. దీంతో ఆగస్టు 3వ తేదీ నుంచే రైతుల ఖాతాల్లో నగదు జమ అయ్యే అవకాశం ఉందని అధికార వర్గాలు వెల్లడించాయి. సీఎం ముఖ్య సలహాదారు సోమేశ్‌కుమార్, హెచ్ఎండీఏ ప్రిన్సిపల్ సెక్రటరీ అర్వింద్ కుమార్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## నేటి నుంచి శాసనసభ

(మొదటిపేజీ తరువాయి)

ఈ సమావేశాల్లోనే ఆమోదించనున్నారు. అలాగే వరద సాయం, కేంద్రం తీరు, సహాయక నిరాకరణ తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. అలాగే కేబినేట్ తీసుకున్న అనేక నిర్ణయాలను చర్చించే అవకాశం ఉంది. బహుశా ఈ ఎన్నికలను బిఆర్ఎస్ తన రాజకీయ ఎజెండాగా మార్చుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. బిఆర్ఎస్ ఈ తొమ్మిదేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడంతో పాటు విపక్షాలను అవసరమైన సందర్భంలో ఏకిపారేసే అవకాశం ఉంది. బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు అవకాశం ఇవ్వకుండా శాసనసభ సమావేశాలలో వివిధ అంశాలలో ప్రతిపక్ష పార్టీలను ఎండగట్టడం కోసం బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఇప్పటికే తెలంగాణ గవర్నర్‌కు ప్రభుత్వానికి మధ్య సయోధ్య లేకపోవడంతో అనేక బిల్లులను గవర్నర్ తిప్పి పంపిన వ్యవహారంలో బిజెపిని కేంద్రంగా చేసుకొని తీవ్రస్థాయిలో విరుచుకు పడటం కోసం బీఆర్ఎస్ రెడీ అవుతోంది. అలాగే ఉచిత విద్యుత్ విషయంలో కాంగ్రెస్ తీరును కూడా కేసీఆర్ సభ ద్వారా ప్రజలకు వివరించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావుపై రాష్ట్ర హైకోర్టు వేటు వేయడం, జలగం వెంకట్రావును ఎమ్మెల్యేగా పరిగణించాలంటూ తీర్పు వెలువరించింది. దీంతో గురువారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలకు ఈ ఇద్దరు నేతల్లో ఎవరు హాజరవుతారనే చర్చ జరుగుతోంది. తన ఎన్నిక చెల్లదంటూ వెలువరించిన తీర్పుపై స్టే కోసం వనమా తిరిగి హైకోర్టును ఆశ్రయించగా.. హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో కోర్టు తీర్పును అమలు చేయక తప్పని పరిస్థితి.. మరోవైపు, కోర్టు తీర్పు ఆధారంగా తనను ఎమ్మెల్యేగా గుర్తించాలంటూ జలగం వెంకట్రావు అసెంబ్లీ కార్యదర్శిని కలిసి వినతిపత్రం అందచేశారు. కానీ ఎలాంటి నిర్ణయంమ తీసుకోలేదని సమాచారం. సమావేశాలకు హాజరవ్వాలంటే జలగం వెంకట్రావు ఎమ్మెల్యేగా ప్రమాణం చేయాల్సి ఉంటుంది.స్పీకర్ అలాంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రమాణ స్వీకారం చేయించాలని స్పీకర్ నిర్ణయం తీసుకుంటే ఎమ్మెల్యేగా ఆయన అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావొచ్చు. ఈ విషయంపై తన నిర్ణయాన్ని స్పీకర్ పెండింగ్ లో పెడితే మాత్రం ఈసారి అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే అవకాశం ఇద్దరిలో ఎవరికీ ఉండదని భావిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలను పురస్కరించుకుని పటిష్ట ఏర్పాట్లు చేసారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. అసెంబ్లీ సమావేశాలు పారదర్శకంగా నిర్వహించి, ప్రజలకు అన్ని విషయాలను తెలియ జేయాల్సిన అవసరముందని స్పీకర్ పోచారం ప్రకటించారు. గతంలో లాగానే ఈ సమావేశాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సహకారం అందించాలని స్పీకర్ పోచారం కోరారు. సభ్యులు అడిగిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలన్నారు. గత సమావేశాలకు సంబంధించిన ప్రశ్నలకు పెండింగ్‌లో ఉన్న జవాబులను వెంటనే పంపించాలన్నారు. సమాచారాన్ని తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషలలో ముద్రించి ముందస్తుగా సభ్యులకు అందిస్తే వారు సన్నద్ధం కావడానికి ఉపయోగపడుతుంద న్నారు. సమావేశాలు జరిగినన్ని రోజులు ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు అందుబాటులో ఉండాలి. ప్రతి శాఖ తరుపున ఒక నోడల్ అధికారిని నియమించాలని పోచారం శ్రీనివాస్ ఆదేశించారు.

### అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు

అసెంబ్లీ చుట్టూ 4 కిలోమీటర్ల పరిధిలో గురువారం నుంచి ఆంక్షలు విధిస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. 3వ తేదీ నుంచి శాసన సభ, శాసన మండలి సమావేశాలు ప్రారంభమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సభలు, సమావేశాలు, ర్యాలీలకు, గుంపులుగా వెళ్లడం.. లాంటి వాటిపై ఆంక్షలు విధిస్తున్నట్లు సీపీ తెలిపారు. ప్రశాంతతకు భంగం కలిగించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఆంక్షలు గురువారం ఉదయం 6 గంటల నుంచి సమావేశాలు పూర్తయ్యే వరకు అమలులో ఉంటాయని వెల్లడించారు.

## దక్షిణాదిలో హ్యాట్రిక్ సీఎంగా చరిత్ర సృష్టిస్తాం

(మొదటిపేజీ తరువాయి)




కేటీఆర్ అన్నారు. వాళ్లు తిరిగి గెలిపించుకుంటారనే విశ్వాసం ఉందని పేర్కొన్నారు. ఆ నమ్మకంతోనే 415 కిలోమీటర్ల మేర మెట్రో నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించామని చెప్పుకొచ్చారు. 24 గంటలూ రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని సలహానిచ్చారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కేటీఆర్.. జీవో నెం.118 కింద రెగ్యులరైజ్ చేసిన పట్టాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్నెల్ల పాటు రాజకీయాలు చేస్తే చాలని.. మిగతా నాలుగున్నరేండ్ల పాటు అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు ఏం చేయాలనే దానిపైనే దృష్టి పెట్టాలని అన్నారు. కానీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇల్లు మేమే కట్టిస్తున్నాం.. పెళ్లి మేమే చేస్తున్నాం.' అని మంత్రి కేటీఆర్ తెలిపారు. నగరంలో డబుల్ బెడ్రూం ఇండ్లు లక్ష పూర్తయినయి. ఈ ఇండ్లను ఆగస్టు 15 నుంచి అక్టోబరులోగా పంపిణీ చేయబోతున్నామని ప్రకటించారు. ఇప్పటికే ఇండ్లు పూర్తయినయని.. అలాట్‌మెంట్ చేసుకుని.. నియోజకవర్గానికి 4వేల చొప్పున ఇండ్లు ఇవ్వబోతున్నామని తెలిపారు. గృహలక్ష్మీ పథకం కింద నియోజకవర్గానికి మూడు వేల కుటుంబాలకు ఇవ్వబోతున్నాని చెప్పారు. ఒక్క ఎల్బీనగర్ నియోజకవర్గంలోనే డబుల్ బెడ్రూం ఇండ్లు 4 వేలు, గృహలక్ష్మీ పథకం కింద 3వేలు వస్తాయని అన్నారు. జీవో నెం.58, 59 కింద 11వేలు వచ్చాయని, జీవో నెం.118 కింద 18 వేల కుటుంబాలకు లబ్ధి చేకూరిందన్నారు. అంటే ఒక్క నియోజకవర్గంలోనే 40 వేల పైచిలుకు కుటుంబాలకు సొంతింటి కల నెరవేరిందని వివరించారు. సంక్షేమ కార్యక్రమాలు, వ్యక్తిగతంగా లాభం జరిగే పథకాలు మాత్రమే కాదని.. హైదరాబాద్ విస్తరణను దృష్టిలో పెట్టుకుని సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని మంత్రి కేటీఆర్ తెలిపారు. రానున్న 50 నుంచి వందేండ్లలో ఎంత అభివృద్ధి జరిగినా సరే ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మెట్రో నిర్మాణం చేపడుతున్నట్టు తెలిపారు. ఇప్పుడు అందుబాటులో ఉన్న 70 కిలోమీటర్ల మెట్రో మార్గం, నిర్మాణంలో ఉన్న ఎయిర్‌పోర్టు మెట్రో మార్గం 31 కిలోమీటర్లు కాకుండా మరో 314 కిలోమీటర్ల మెట్రో మార్గానికి సీఎం కేసీఆర్ అనుమతిచ్చారని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా నియోజకవర్గంలోని నాగోలు నుంచి ఎల్బీనగర్ మార్గాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ మీదుగా ఓఆర్ఆర్ దాకా మెట్రోను తీసుకెళ్తున్నామని.. అదేవిధంగా ఓఆర్ఆర్ చుట్టూ 159 కిలోమీటర్ల పొడవున మెట్రో రైలు నిర్మించాలని నిర్ణయించామని చెప్పారు. ఓఆర్ఆర్ నిర్మించినప్పుడే మెట్రో కోసం స్థలం కేటాయించారు కాబట్టి ఎలాంటి భూసేకరణ పనులు లేకుండా తక్కువ ఖర్చుతోనే ఈ మెట్రో నిర్మాణం చేయొచ్చని అన్నారు. కొన్ని సందర్భాల్లో కొన్ని విషయాలు చెబితే నమ్మశక్యంగా అనిపించదని.. కేసీఆర్ ఏ ఛాలెంజ్ తీసుకున్నా అలాగే అనిపిస్తుందని మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ సాధిస్తా అని కేసీఆర్ బయల్దేరిననాడు చాలామంది నమ్మలేదన్నారు. కానీ తెలంగాణ సాధించడమే కాదు.. సాధించిన తెలంగాణను తలసరి ఆదాయంలో భారతదేశంలోనే అగ్రభాగంలో నిలబెట్టారని గుర్తు చేశారు. ప్రపంచంలోనే అత్యంత లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు (కాళేశ్వరం)ను ఐదేండ్లలో కడతామంటే ఎవరూ నమ్మలేదన్నారు. మనదేశంలో ఒక ప్రాజెక్టు మొదలైందంటే.. ఆ ప్రాజెక్టు పూర్తయ్యేసరికి ఐదారుగురు ముఖ్యమంత్రులు మారతారు. కానీ ఒక్క ముఖ్యమంత్రి పట్టుబట్టి ఐదేండ్లలో ప్రపంచంలో అతిపెద్దలిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేశారన్నారు. 'ఇంటింటికీ నీళ్లు ఇస్తానని, 70 ఏండ్ల భారతదేశ స్వాతంత్యంర అనంతం ఎవరూ చేయని పనిచేస్తానని అంటే కూడా ఎవరూ నమ్మలేదు. ఇదేదో ఓట్ల కోసం చెబుతున్నా మాట అన్నారు. కానీ ఆ పని కూడా పూర్తి చేసి రాష్ట్రంలోని ప్రతి గ్రామీణ ప్రాంతంలో ఇంటింటికీ నీళ్లు ఇచ్చిన నాయకుడు కేసీఆర్' అని అన్నారు. అపరిష్కృతంగా దశాబ్దాల నుంచి పేరుకుపోయిన నల్లగొండ ఎలోరైడ్, పాలమూరులో వలసలు.. ఇలా అన్నింటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నారని అన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఎన్నో సమస్యలను పరిష్కరించుకున్నామని తెలిపారు. కరోనా వచ్చిన తర్వాత ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ తరహాలో తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( టిమ్స్ ) పెట్టి నగరానికి నాలుగువైపులా ఒక్కో చోట 2వేల పడకలతో ఆస్పత్రులను నిర్మిస్తున్నామని చెప్పారు. నిమ్స్‌లో మరో రెండు వేల పడకలు జత చేసి కొత్తగా 10 వేల పడకలు పేదల సౌలభ్యం కోసం ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ వచ్చాక కొత్తగా జిల్లాలను ఏర్పాటు చేసుకున్నాం. భారత దేశంలో ఎక్కడా లేనట్టుగా జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసుకుంటున్నామని తెలిపారు.

## ఏ రాష్ట్రం ఇస్తారో?

(మొదటిపేజీ తరువాయి)

కార్యాలయంలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా బండి సంజయ్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆపై మధ్యాహ్నానికి హైదరాబాద్‌కు చేరుకుంటారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్ట్‌లో ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు శ్రేణులు సిద్ధమవుతున్నాయి. అనంతరం శంషాబాద్లోనే ఓ ఫంక్షన్ హాల్లో సంజయ్ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం జరగనుంది. దానికి బీజేపీ తెలంగాణ చీఫ్ కిషన్‌రెడ్డి, ముఖ్యనేతలు హాజరు కానున్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాతో బండి సంజయ్‌కు ఏదో ఒక రాష్ట్రం బాధ్యతలు ఇచ్చే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే.. దక్షిణాది రాష్ట్రం అయితే బాగుంటుందన్న భావనలో బండి సంజయ్ ఉన్నట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ ఇన్ చార్జ్ పోస్ట్ ఖాళీగా ఉంది.

## 370 అధికరణ రద్దు అంశం

(మొదటిపేజీ తరువాయి)

విచారణ ప్రారంభించింది. రాజ్యాంగ ధర్మాసనంలో చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్‌తోపాటు జస్టిస్ ఎస్‌కె కౌల్, జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు. పిటిషనర్ల తరపున వాదనలు ప్రారంభిం చిన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ దీన్ని చారిత్రాత్మకంగా అభివర్ణించారు. అనేక విధాలుగా ఇది చారిత్రాత్మక క్షణమని ఆయన అన్నారు. 2019 ఆగస్టు 6న చరిత్ర ఎందుకు తిరగరాయబడింది. ప్రజాస్వామ్య బద్ధంగానే పార్లమెంట్ అనుసరించిందా, జమ్మూ కశ్మీరు ప్రజల మనోభీష్టం అణచివేతకు గురైందా వంటి విషయాలను న్యాయస్థానం అధ్యయం చేయనున్నదన్నారు. ఈ కేసు విచారణ చేపట్టడానికి న్యాయస్థానానికి ఐదేళ్ల సమయం పట్టడం, ఈ ఐదేళ్లుగా అక్కడ ప్రజలచేత ఎన్నుకున్న ప్రభుత్వం లేకపోవడం వంటివి కూడా చారిత్రాత్మకం అనడానికి కారణాలని సిబల్ అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఉద్దేశించిన ఈ 370వ అధికరణ క్షీణించిందని, ఆ రాష్ట్రంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఇప్పుడు జరుగుతుందా అంటూ ఆయన వాదన కొనసాగించారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలను కూడా కనుగొనకుండా అసెంబ్లీని సస్పెన్షన్‌లో ఉంచాలని 2018 జూన్ 28న ఆ రాష్ట్ర గవర్నర్ నిర్ణయం తీసుకోవచ్చా అని ఆయన ప్రశ్నించారు. 356వ అధికరణను ఉపయోగించక ముందే 2018 జూన్ 21న అసెంబ్లీని రద్దు చేయవచ్చా అని ఆయన ప్రశ్నించారు. ఈ అంశాలను ఎన్నడూ లేవనెత్తలేదని, అందుకే ఇది చారిత్రాత్మక విచారణగా తాను భావిస్తున్నానని సిబల్ చెప్పారు. మౌఖికంగా వాదనలు వినిపించేందుకు సిబల్‌కు కోర్టు 10 గంటల సమయాన్ని కేటాయించగా ఆయన భారత సమాఖ్యలో జమ్మూ కశ్మీరు విలీనానికి సంబంధించిన చారిత్రక నేపథ్యాన్ని వివరించారు. ఈ పిటిషన్లపై విచారణ అనేక రోజులపాటు కొనసాగనున్నది. రాజ్యాంగంలోని 370వ అధికరణ, 35ఎ అధికరణ రద్దుకు సంబంధించి రాష్ట్రపతి జారీచేసిన ఉత్తర్వులు, జమ్మూ కశ్మీరును కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించడాన్ని(జమ్మూ కశ్మీరు లడఖ్) సవాలు చేస్తూ 20కి పైగా పిటిషన్లు దాఖలయ్యాయి. ఆగస్టు 5న వెలువడిన రాష్ట్రపతి ఉత్తర్వులను రాజ్యాంగ విరుద్ధంగా సుప్రీంకోర్టు ప్రకటించాలని పిటిషన్లు కోరుతున్నారు. రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించే జమ్మూ కశ్మీరు పునర్వవస్థీకరణ చట్టం, 2019ఇప్పటికే అమలులోకి వచ్చింది. 2019 అక్టోబర్ 31న చేసిన మార్పులు ఇప్పటికే అధికారిక గెజిట్ ద్వారా నోటిఫైఅయ్యాయి.

## బాధితులను తక్షణమే ఆదుకోవాలి

బాధితులను పరామర్శించిన గవర్నర్ తమిళి సై

భారీ వరదలు ప్రజలపై తీవ్ర ప్రభావం చూపాయి

వరంగల్ వరద ప్రాంతాల్లో గవర్నర్ పర్యటన



వరంగల్, ఆగస్టు 2 (మనం న్యూస్): ఇటీవలి వరదలు తెలంగాణ రాష్ట్రాన్ని ముంచెత్తిన నేపథ్యంలో వరంగల్ వరదల ప్రాంతాల్లో గవర్నర్ తమిళి సై పర్యటించారు. బాధితులను పరామర్శించారు. రాజకీయాలకు ఇది సమయం కాదని, బాధితులను ఆదుకోవడమే ముఖ్యమని అన్నారు. ఆమె బుధవారం ఉదయం నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించారు. ముందుగా ఆమె హైదరాబాద్ నుంచి వరంగల్‌కు చేరుకున్నారు. వరంగల్ వెళ్లిన తరువాత ఆమె ముందుగా భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి గవర్నర్ వస్తున్నారని ముందుగానే తెలుసుకున్న ఆలయాధికారులు ఏర్పాట్లు చేశారు. ఆమెకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అక్కడ నుంచి బయల్దేరిన ఆమె హనుమకొండ జవహర్ నగర్‌లో వరద ప్రాంతాన్ని పరిశీలించారు. వరద బాధితులను ఆమె పరామర్శిచారు. బాధితులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో హెల్త్ కిట్స్, నిత్యావసరాలు పంపిణీ చేశారు. బాధితులను పరామర్శించిన అనంతరం గవర్నర్ మాట్లాడుతూ...'భారీ వరదలు ప్రజలపై తీవ్ర ప్రభావం చూపాయని అన్నారు. వరదల వల్ల ఎంత నష్టం జరిగింది అనేది ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు చేపట్టాలన్నారు. వరంగల్ పట్టణానికి నలువైపులా ఉన్న చెరువులకు వరద పోటెత్తిన కారణంగా ఈ పరిస్థితి చోటుచేసుకుందని ఆమె అభిప్రాయపడ్డారు. కాగా, భారీ వర్షాలున్నాయని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సింది అని గవర్నర్ అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు ముంపు ప్రాంతాల్లో పరిశీలించి, ప్రజల పరిస్థితిని చూసి సహాయక చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. వరంగల్ పట్టణంలో స్థానిక ప్రజలు చాలా ఏళ్లుగా జవహర్ నగర్ కాలనీ బ్రిడ్జిని పున నిర్మించాలని కోరుతున్నా ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. వరంగల్ నగరాన్ని మొత్తాన్ని వరదలు ముంచెత్తినప్పటికీ అధికార పార్టీ నుంచి ఒక్కరు కూడా బాధితులను పరామర్శించడానికి వెళ్లలేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న టైంలో గవర్నర్ సందర్శించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## బీజేపీలో చేరిన నటి

(మొదటిపేజీ తరువాయి)

వినిపిస్తానని జయసుధ వెల్లడించారు. జయసుధ సికింద్రాబాద్ లేదా ముషీరాబాద్ నుంచి పోటీ చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. బీజేపీ చేరికల కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ ఇటీవల ఆమెతో సమావేశమై పార్టీలోకి ఆహ్వానించారు. అందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఆ తర్వాత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో భేటీ అయి చర్చించారు. ఈ క్రమంలో బీజేపీలో చేరారు. సికింద్రాబాద్ చుట్టుపక్కల అత్యధికంగా క్రైస్తవులు ఉంటారు. అందుకే సికింద్రాబాద్, ముషీరాబాద్ ప్రాంతాల్లో ఆమెకు మంచి ఆదరణ ఉందని భావిస్తున్నారు. గతంలో ముషీరాబాద్ నుంచి బీజేపీ తరపున సీనియర్ నేత కె.లక్ష్మణ్ పోటీ చేసేవారు.ఆయన ఇప్పుడు యూపీ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. జయసుధ నాలుగేళ్ల క్రితం వైఎస్ఆర్ సీపీలో చేరినప్పటికీ అటు ప్రభుత్వం ఆమె సేవలను ఉపయోగించుకోలేదు. తొలుత 2009లో కాంగ్రెస్ పార్టీలో చేరి తొలుత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెసు టికెట్‌పై ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు.. తరవాత కొన్నాళ్ళకి టీడీపీలో చేరారు. మళ్లీ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు 2019లో వైఎస్ఆర్ సీపీలో సీఎం జగన్ సమక్షంలో చేరారు. తాజాగా బీజేపీలో చేరారు.

# ఎంపీ సహకారంతోనే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

- లింగంపేట, ఘనపూర్ సర్పంచ్, ఎంపిటిసిలు

తొగుట, ఆగష్టు 02, మనం న్యూస్: తొగుట మండలంలోని లింగంపేట, ఘనపురం గ్రామాల్లోని పలువురికి ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి సహకారంతో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరైనట్లు లింగంపేట సర్పంచ్ మంగ రేణుక నర్సింలు, ఘనపురం ఎంపిటిసి కొమ్ము శరత్‌లు తెలిపారు. లింగంపేటకు చెందిన శంకరయ్యకు రూ. 18 వేలు మంజూరు కాగా సర్పంచ్ మంగ రేణుక నర్సింలు అందజేశారు. ఘనపురం గ్రామానికి చెందిన దొంతరమైన మల్లవ్వకు రూ.14 వేలు మ్యాదరి చంద్రవ్వకు రూ. 16 వేలు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందించారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్య ఖర్చులు చేసిన నిరుపేదలకు అండగా ఉండడానికి సీఎం కేసీఆర్ అందిస్తున్న సహాయం గొప్పదని కొని యాడారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల మంజూరుకు సహకరించిన ఎంపి ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల కన్వీనర్ బోధనం కనకయ్య, ఆయా గ్రామాల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ అబిద్ హుస్సేన్, భాను, ఉప సర్పంచ్ గంగసాని రాజిరెడ్డి, బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంకుర్తి నర్సాగౌడ్, దాసిరి గణేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.





## మృతుడి కుటుంబానికి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆర్థిక సాయం



జిన్నారం, ఆగష్టు 02, మనం న్యూస్: జిన్నారం మండల పరిధిలోని ఊట్ల గ్మానికి చెందిన వనం ఐలయ్య యాదవ్ అనారోగ్యంతో నిన్నవ మృతి చెందారు. వారి కుటుంబాన్ని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ బుధవారం పరామర్శించి వారికి రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా కాంగ్రెస్ పార్టీ తరుపున తాను అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల వైస్‌ఎంపిపి గంగు రమేష్, ఉప సర్పంచ్ జింకల రవిందర్, గ్రామ అధ్యక్షులు పట్లోళ్ల మహేందర్‌రెడ్డి, జింకల మధు, ప్రవీణ్‌చారి,నందు గౌడ్, వడ్ల శ్రీనివాస్ చారి, నీరుడి సాయిబాబా, సాకలి యాదయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పట్టించుకోరా?

- పారిశుద్ధ్య కార్మికుల డిమాండ్‌లు వెంటనే పరిష్కరించాలి
- కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు డా.సూర్యవర్మ



సిద్దిపేట, ఆగస్టు 02, మనం న్యూస్ ప్రతినిధి: పారిశుద్ధ్య కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెలకు ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరమని కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఎల్. సూర్యవర్మ అన్నారు. బుధవారం రోజున పారిశుద్ధ్య కార్మికుల సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28 రోజులుగా కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మెచేస్తున్నా ఇవేమీ పట్టనట్లుగా ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. పారిశుద్ధ్య కార్మికులు నిత్యం గ్రామాలను పరిశుభ్రం చేయడం ద్వారానే రాష్ట్రానికి గ్రామాలకు జాతీయ అవార్డులు అందుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గ్రహించాలన్నారు. అలాంటి కార్మికుల డిమాండ్‌లను టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమ్మెను ఉధృతం చేసి డిమాండ్‌ను సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డి ఓబిసి మండల అధ్యక్షులు మిద్దె ప్రసాద్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రమేష్, మైనార్టీ నాయకులు అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

- తొగుట పీహెచ్‌సీ వైద్యాధికారి డా. రాధాకషన్



తొగుట, ఆగష్టు 02, మనం న్యూస్: గత జూలై 20 వ తేదీ నుండి నిర్వహించ వలసిన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్స వాన్ని భారీ వర్షాల నేపథ్యంలో వాయిదా వేయడంతో గురువారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తొగుట మండల వైదాయధికారి డా రాధాకిషన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 1 - 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ నట్టల నిఆరణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వబడుతుందన్నారు. ఈ మాత్రలు మండలంలోని ప్రతి అంగన్‌వాడి కేంద్రం, ప్రాథమిక, ప్రాథమిక్నత పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో అందుబాటులో ఉంటాయన్నారు. ప్రజాప్రతి నిధులు, అధికారులు ప్రతి ఒక్కరు ఈ మాత్రలు తీసుకునేలా సహకరించాలని కోరారు.

## గోదావరి బ్రిడ్జిపై రక్షణ వలయం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

- ఏసీపీని కోరిన సీపీఐ నేత దినేష్

గోదావరిఖని,ఆగష్టు 2 (మనం న్యూస్): గోదావరి బ్రిడ్జిపై రక్షణ వలయం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సిపిఐ నేత మద్దెల దినేష్ ఏసిపి తుల శ్రీనివాస్ ను కోరారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావును బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దినేష్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల గోదావరిఖని సమీపంలో ఉన్న గోదావరి నది బ్రిడ్జి వద్ద నీరు అధికంగా చేరిందని తెలిపారు. పట్టణంలో వివిధ సమస్యలతో బాధపడుతున్న పలువురు గోదావరి బ్రిడ్జి నుండి నది లోకి దూకి ఆత్మ హత్యకు పాల్పడుతున్నారని ఏసిపి దృష్టికి తీసికెళ్ళారు. గోదావరి నదిపై పోలీస్ ఔట్ పోస్ట్ వద్ద పని చేస్తున్న పోలీసులు తమ ప్రాణాలను పణంగా పెట్టి ఆత్మ హత్యలకు పాల్పడుతున్న బాధితులను కాపాడుతున్నారని తెలిపారు. ఆత్మ హత్యల నివారణకు, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు గోదావరి బ్రిడ్జి చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఏసిపి ని కోరారు. ఈ సందర్భంగా ఏసిపి సానుకూలంగా స్పందించి గోదావరి బ్రిడ్జి చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు కు సంబంధిత అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేష్ కుమార్ పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వంలోనే ప్రజలకు మెరుగైన ఆరోగ్యం

- ప్రతి నియోజకవర్గానికి వందపడకల ప్రభుత్వాసుపత్రులు
- ప్రజాహిత ఫౌండేషన్ ఛైర్మన్, రాష్ట్ర నాయకులు మామిడి మోహన్‌రెడ్డి



దుబ్బాక టౌన్, ఆగష్టు 02, మనం న్యూస్: గత పాలకులు ప్రజా ఆరోగ్యాన్ని పూర్తిగా విస్మరించారని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాకే ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి కార్పోరేట్ తరహాలో వైద్యం అందిస్తుందని ప్రజాహిత ఫౌండేషన్ ఛైర్మన్, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం రోజున ఆయన దుబ్బాకలో విలేకర్లతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని దానిలో భాగంగానే హైదరాబాద్‌లో టిఐఎంఎస్ స్థాపించి నలుదిక్కులా ఒక్కో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను 1200 పడకలతో నిర్మించారన్నారు.

70 ఏండ్ల గత ప్రభుత్వాల పాలనలో తెలంగాణకు అడుగడుగునా అన్యాయమే జరిగిందని, రాష్ట్రం సిద్ధించాకే రాష్ట్రం అభి వృద్ధి పథంలో ముందుకు వెళ్తుందన్నారు. గతంలో ఉస్మానియా, వరంగల్‌లో మాత్రమే మెడికల్ కళాశాలలు ఉండేవని, నేడు ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్, ఆరోగ్య మంత్రి హరీష్‌రావుకే దక్కుతుందన్నారు. నేడు ప్రతి నియోజక వర్గానికి వంద పడకల ఆసుపత్రులు నిర్మించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సంకల్పించిందని, దానిలో భాగంగానే దుబ్బాకలో వంద పడకల ఆసు పత్రి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కానీ నేడు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు తానే ఆసుపత్రి నిర్మించానని అబద్ధపు మాటలు మాట్లాడడం సరికాదన్నారు. ఈ ప్రాంత ప్రజల కోసం రాష్ట్ర కేబినెట్ 71 మంది వైద్య సిబ్బందిని నియమిస్తే తానే నియమించినట్లు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. అబద్ధపు హామీలతో గెలిచిన ఎమ్మెల్యే ఈ ప్రాంత ప్రజలకు చేసిందేమీ లేదని, దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అది బిఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేసి బిఆర్‌ఎస్‌ను గెలిపించాలన్నారు.

## విజ్ఞాన ప్రధాతకు సముచిత గౌరవం ఇవ్వండి

- మేయర్, సుడా ఛైర్మన్‌లకు పూర్వ విద్యార్థుల వినతి



ఖమ్మం, ఆగష్టు 2, (మనం న్యూస్): మహా విద్యాదానశీలి గెంటేల నారాయణరావు పేరు ఇల్లెందురోడ్డుకు నామకరణం చేసి ఆయనకు సముచిత గౌరవం ఇవ్వాలని ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పి.నీరజకు, సుడా చైర్మన్ బచ్చు విజయ కుమార్ లకు యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థులు వినతిపత్రం సమర్పించారు. బుదవారం ఉదయం యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల వేదిక తరపున కో-ఆర్డినేటర్ నల్లమోతు తిరుమల రావు నేతృత్వంలో పూర్వ విద్యార్థుల బృందం మేయర్ పి.నీరజ,సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్ లను కలిసి వినతిపత్రం సమర్పించారు. కళాశాల రోడ్డుకు గెంటేల నారాయణరావు మార్గంగా నామ కరణం చేయాలని, కళాశాల భూరి విరాళం దాత నారాయణ రావు విగ్రహం ఏర్పాటు చేయాలని, కళాశాలను ప్రభుత్వ యూనివర్సిటీ స్థాయికి అప్ గ్రేడ్ చేయాలని, కళాశాల భూములకు రక్షణ కల్పించాలని , కళాశాల భవనాలు మరమ్మతులు కు నిధులు కేటాయించాలని కళాశాల పూర్వ విద్యార్థులు వినతిపత్రం లో కోరారు. ఈ కార్యక్రమంలో వి.ఆనంద్, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, టి.మణిభూషనా చారి, ఇస్మాయిల్, భూతం వసంతరావు తదితరులు ఉన్నారు. రానున్న సమావేశం లో ప్రతిపాదనలు పెడతామని ,ఈ మేరకు జిల్లా మంత్రి దృష్టికి సైతం తీసుకెళ్ళామని, మేయర్ నీరజ, సుడాచైర్మెన్ బచ్చువిజయకుమార్ ప్రతినిధి బృందం కుహామీ నిచ్చారు. కళాశాల అభివృద్ధి కి ఇప్పటికే మంత్రి నిధులు ఇచ్చారు. ఆయన మార్గ దర్శకత్వంలో కళాశాల అభివృద్ధి కి తోడ్పడతామని పూర్వ విద్యార్థుల ప్రతినిధి బృందం కు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## పంట నష్ట పరిహారం ఎప్పుడు ఇస్తారు?



- పది రోజుల్లో ఇస్తామని రెండు నెలలు గడిచింది
- కాంగ్రెస్ గెలిస్తే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ

కొండపాక, ఆగష్టు 02, మనం న్యూస్: వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేలు ఇస్తామని ప్రకటించి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఇవ్వలేదని కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు ఆరోపించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ప ఆర్టీని గెలిపిస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని బుధవారం మండల పరిధి వెలికట్ట క్రాస్‌రోడ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. యాసంగిలో వరి పంట అకాల వర్షాలకు తీవ్రంగా దెబ్బతిని రైతులు నష్టపోయారన్నారు. ఎకరాకు రూ. 10 వేల పరిహారం ఇచ్చి ఆదుకుంటామని చెప్పిన బిఆర్‌ఎస్ నాయకులు ఇంత వరకు నయాపైసా ఇవ్వలేదని మండిపడ్డారు. ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు మరోసారి సాగుచేసిన పంటలు నష్టపోయారని, వెంటనే రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తక్షణమే యాసంగిలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సిద్ధులు, భాను ప్రకాష్, సతీష్, పరశురాములు పాల్గొన్నారు.

## మంచినీటి కోసం ఆదివాసుల పోరుయాత్ర

- పైప్ లైన్లు వేసి ఇంటింటికీ మిషన్ భగీరథ నీళ్ళు సరఫరా చేయాలి
- 12కి,మీ నడిచి ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా



చర్ల, ఆగష్టు 2, (మనం న్యూస్): చర్ల మండలం కలివేరు గ్రామ పంచాయతీ రజబ్ అలి కాలనీ లో నివసిస్తున్న ప్రజలకు మిషన్ భగీరథ నీళ్ళు సరఫరా చేయాలని, రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మచారి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, బుధవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో కలివేరు రజబలి కాలని నుంచి చర్ల ఎంపీడీవో కార్యాలయం వరకు ఆదివాసులు ఖాళీ నీటి బిందెలతో, ఎర్రజెండా చేతబట్టి సుమారు 12కి,మీ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ముందు వందలాది మంది తో ధర్నా నిర్వహించి ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ గ్రామాల అభివృద్ధికి కేటాయించిన నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. మిషన్ భగీరథ పైప్ లైన్లు వేయకుండానే బిల్లులు మాయం చేశారని విమర్శించారు, వెంటనే రజబ్ అలి కాలనీ కి మిషన్ భగీరథ పైప్ లైన్ వేసి ప్రతి ఇంటికి నీళ్ళు సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఆ గ్రామానికి రోడ్డు వేయాలని కోరారు. లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆదివాసులకు అండగా సిపిఎం పోరాడుతుందని అన్నారు.పెండింగ్ లో ఉన్న పోడు పట్టాలు వలస ఆదివాసుల సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, జిల్లా కమిటీ సభ్యురాలు జిలకర పద్మ, మండల కార్యదర్శి కారం నరేష్, జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు, తాళ్లూరి క్రిష్ణ, కొమరం కాంతారావు, మండల కమిటీ సభ్యులు మచ్చ రామారావు, పొడుపుగంటి సమ్మక్క, బందెల చంటి, తాటి నాగమణి, బాలాజీ, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మెట్రోరైల్ సాధన సమితి క్షీరాభిషేకం





పటాన్‌చెరు, ఆగష్టు 02, మనం న్యూస్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మెట్రోరైల్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే సత్యనారాయణ ఆద్వర్యంలో మెట్రోరైల్ సాధన సమితి క్రియాశీలక సభ్యులు పటాన్‌చెరు టౌన్‌లో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించి పూలమాల వేశారు. మెట్రోరైల్ సాధన ఉద్యమాన్ని అంబేద్కర్ స్ఫూర్తితో అక్కడి నుండే ప్రారంభించి మియాపూర్, ఇస్నాపూర్ వరకు మెట్రో సాధించడం పట్ల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే ప్రజల నాయకుడిగా మచ్చలేని మనిషిగా ఉన్న మాజీఎమ్మెల్యే సత్తన్నకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించి నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రుద్రారం శంకర్, అన్వర్ పటేల్, రాజన్‌సింగ్, బాసిత్, మెట్టు శ్రీధర్, చవ్వ రమేష్, రాజేందర్‌రెడ్డి, మాణిక్యం, అశోక్, జంగయ్య, పాపరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ





- జెడ్పివైస్ ఛైర్మన్ కుంచాల ప్రభాకర్

జిన్నారం, ఆగష్టు 02, మనం న్యూస్: జిన్నారం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 21 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ. 6.54 లక్షల విలువైన చెక్కులను జెడ్పి వైస్ ఛైర్మన్ ప్రభాకర్, ఎంపిపి రవిందర్ గౌడ్, ఎంపిటిసి వెంకటేశం గౌ, సర్పంచ్ లావణ్య శ్రీనివాస్, జెడ్పి వైస ఛైర్మన్ కుంచాల ప్రభాకర్‌లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గంలో గూడెం మహిపాల్‌రెడ్డి కృషితో అభివృద్ధి సంక్షేమం పథంలో ముందు వరుసలో పటాన్‌చెరు నియోజకవర్గం ఉందన్నారు. ఊట్ల గ్రామానికి చెందిన దొమ్మ అరుణ్‌కుమార్‌కు రూ.36 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజసిన సర్పంచ్ కొరివి ఆంఒజనేయులు, బిఆర్‌ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కప్పెర మహేష్, శివరాజ్, ఉప సర్పంచ్ మల్లేష్, ఖదీర్, నాయకులు, కృష్ణ, ప్రభాకర్‌రెడ్డి, నాయికోటి రాజేష్, ఇంతియాజ్, ఆదర్శ్, బత్తుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకు వరద నష్టం ప్రతిపాదనల సమర్పణ

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి, ఆగస్టు 2, మనం ప్రతినిధి : జిల్లాలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో నిబంధనల మేరకు వరద నష్టం అంచనాలను పకడ్బందీగా రూపొందించామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. బుధవారం వరద నష్టం అంచనాల పరిశీలన పై జిల్లాలో పర్యటించిన కేంద్ర బందం సభ్యులకు జిల్లాలో వరదల వల్ల జరిగిన నష్టం, భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలు ఇల్లు రహదారులు వివిధ శాఖల ద్వారా జరిగిన నష్టాన్ని జెన్కో మీటింగ్ హాల్ నందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ వివరించారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ చిట్యాల, రేగొండ, గణపురం మండలాలలో 600 సెంమీ పైగా భారీ వర్షం ఒక రాత్రిలో కురిసిన కారణంగా భూపాలపల్లి జిల్లాలో తీవ్ర నష్టం వాటిల్లిందని, ఆరు మండలాల పరిధిలోని 32 గ్రామాలు దెబ్బతిన్నాయని, నలుగురు మరణించారని మరో వ్యక్తి గల్లంతయ్యారని కలెక్టర్ తెలిపారు. భారీ వరదల కారణంగా మొరంచ పల్లి గ్రామం ముప్పుకు గు





రైందని, ఎన్‌డిఆర్ఎఫ్ బందాల సహకారంతో గ్రామస్తులను రెండు పునరావాస కేంద్రాలకు తరలించామని, వరదలు తగ్గిన తర్వాత గ్రామంలో వరద నష్టం అంచనా వేసి ప్రతి ఇంటిని శుభ్రం చేసి, త్రాగునీరు విద్యుత్తు సరఫరా పునరుద్ధరించామని, మోరంచపల్లి గ్రామంలో ప్రతి ఇంటిలో వస్తువులు నష్టం జరిగిందని అన్నారు. భారీ వరదల వల్ల జిల్లాలో 10,528 విద్యుత్ స్తంభాలు, 1532 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు, 23 సబ్ స్టేషన్ దెబ్బతిన్నాయని, నీటిపారుదల శాఖకు సంబంధించి 162 నీటి వనరులు నష్టపోయాయని, 10 కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బి రోడ్డు, 100 కిలోమీటర్ల మేర పంచాయతీ రోడ్లు దెబ్బతిన్నాయని, పశువులు కోళ్లు కలిపి 1164 ప్రాణ నష్టం జరిగిందని, 42 ఇండ్లు పూర్తిగా, 486 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని, 15690 ఎకరాలలో వరి, 15381 ఎకరాలలో పత్తి, 2500ఎకరాలలో మిర్చి, 264 ఎకరాలలో ఇతర పంటలు నష్టం వాటిల్లిందని కలెక్టర్ తెలిపారు. కేంద్ర బందం సభ్యుల టీం లీడర్, ఎన్‌డిఎంఎ జాయింట్ సెక్రటరీ కునాల్ సత్యార్థి మాట్లాడుతూ వరదల వల్ల జరిగిన నష్టం పై నిబంధనల ప్రకారం అంచనా వేస్తూ పకడ్బందీ నివేదిక అందించాలని తెలిపారు. నీటిపారుదల శాఖ కింద దెబ్బతిన్న చెరువులు కాలువలు మరమ్మత్తులకు ప్రతిపాదనలు అందించాలని, విద్యు



త్ శాఖకు సంబంధించి దెబ్బతిన్న డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు స్తంభాలలో ఉపయోగించడానికి అనుకూలంగా ఉన్న వాటిని మినహాయించి మిగిలిన వాటి వివరాలు అందించాలని అన్నారు. పంచాయతీ రోడ్లు, ఆర్ అండ్ బీ రోడ్లు, జాతీయ రహదార్ల స్ట్రెచ్ కు సంబంధించి నిబంధనల మేరకు దెబ్బతిన్న రోడ్ల వివరాలు వాటికి విపత్తు చట్టం కింద అందించాల్సిన సహాయం తదితర వివరాలతో నివేదిక సమర్పించాలని, నిర్వాసిత ప్రజలకు తక్షణ సహాయం అందించే దిశగా దెబ్బతిన్న ఇండ్లకు పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లకు ప్రాణాలు కోల్పోయిన వారికి ఇంటిలో సామాన్లు కోల్పోయిన వారికి, పశు నష్టానికి పరిహారం అందించే దిశగా ప్రతిపాదనలు సమర్పించాలని ఆయన సూచించారు. మోరంచపల్లి గ్రామంలో కేంద్ర బంద సభ్యులు పర్యటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కేంద్ర బందం సభ్యులు ఫైనాన్స్ డిప్యూటీ సెక్రటరీ అనిల్ గైరోల, ఎన్‌హెచ్ రీజినల్ ఆఫీసర్ ఎస్‌కె కుష్వా, మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి డైరెక్టర్ రమేష్ కుమార్, కేంద్ర వ్యవసాయ శాఖ జాయింట్ సెక్రటరీ పూనుస్వామి, ఎన్ఆర్ఎస్సి డైరెక్టర్ జె శ్రీనివాసులు, పవర్ డిపార్ట్‌మెంట్ కేంద్ర ప్రతినిధి భవ్య పాండే, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎల్ఎన్ శిక్షణ తరగతులు ప్రారంభం



పర్వతగిరి, ఆగస్టు 2, మనం న్యూస్: ఎఫ్ఎల్ఎన్ ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి పర్వతగిరి మండల నోడల్ ఆఫీసర్ గాయపు లింగారెడ్డి హాజరై మాట్లాడారు. ఈ శిక్షణ తరగతులు ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాన్ని పెంచుతుందనీ తద్వారా విద్యార్థులకు ఇంకా సులభతరమైన పద్ధతిలో బోధించడానికి దోహదపడతాయని అన్నారు. ఈ శిక్షణ తరగతులను ఉపాధ్యాయులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పర్వతగిరి మండలం లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో అమలు జరుగుతున్న తొలి మెట్టు కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు పరచడానికి ఉపాధ్యాయులకు ఆరు రోజులపాటు శిక్షణ తరగతులు పర్వతగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిఎస్ఎస్ పర్వతగిరి పాఠశాలల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎండి జలీల్, డిఆర్‌పి లు రామ్మోహన్, అశోక్ రిసోర్స్ పర్సన్ టి చైతన్య, డికిషోర్ అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, ఎమ్మార్సి సిబ్బంది నాగినేని శిల్ప, గారె జయరాజ్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెట్టును ఢీ కొట్టిన కారు

- ఒకరు మృతి -ముగ్గురికి తీవ్రగాయాలు




లింగాల ఘణపురం, అక్టోబర్ 2, మనం న్యూస్ : కారు అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టడంతో అంబాటి సింధుజ (22) అనే మహిళ మతిచెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయిన సంఘటన బుధవారం మండలంలోని కుందారం గ్రామం వద్ద చోటుచేసుకుంది. ఎస్ఐ ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా పాల్వంచ మండలం ఉలువనూరు గ్రామానికి చెందిన అంబటి శీను నాగమణి, అంబాటి ప్రశాంత్, సింధుజ లు హైదరాబాదులో నివాసం ఉండడం కోసం లగేజ్ తీసుకొని ఎర్లీగా టీఎస్ 13 ఈసీ 7426 నెంబర్ కారులో పాలకుర్తి మీదుగా జనగామ వైపు బయలుదేరినట్లు తెలిపారు. కాగా ఉదయం ఆరు గంటల ప్రాంతంలో కుందారం గ్రామం వద్ద కారు అదుపుతప్పి చెట్లు ను ఢీకొట్టడంతో కారు నడుపుతున్న ప్రశాంత్ భార్య సింధుజ అక్కడికక్కడే మతిచెందగా ప్రశాంత్ తోపాటు వారి తల్లిదండ్రులైన శీను, నాగమణిలకు కాళ్లు విరిగిపోగా తలకు తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. గాయాలైన వారిని జనగామ ఆస్పత్రి తరలించి కేసు నమోదు చేసినట్టు తెలిపారు. అంబటి ప్రశాంత్ సింధుజల వివాహం మూడు నెలల క్రితం జరగగా జీవనోపాధి కోసం గ్రామాన్ని వదిలి కుటుంబ సమేతంగా హైదరాబాదుకు బయలుదేరుతుంటే మత్యువు కుటుంబంలో ఒకరిని కబలించుకుపోగా, ముగ్గురుని గాయాలతో ఆసుపత్రి పాలుచేసింది, నిండు నూరేళ్లు కలిసి ఉండే వివాహ బంధాన్ని మత్యువు విడదీసింది ఆ కుటుంబాన్ని కష్టాల కడలిలో నెట్టేసింది.

## నూతన ఎస్సైని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



కాటారం, ఆగస్టు 2, మనం న్యూస్: కాటారం ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎం అభినవ్ ను మాదిగ రిజ ర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి ఆ ధ్వర్యంలో శాలువాతో బుధవారం ఘనంగా సత్కరించి, పుష్ప గుచ్చం అందించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు మండలంలోని పలు సమస్యలను గురించి ఎస్సై అభినవ్ తో చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మం డల వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల మహేష్, మండల గౌరవ అధ్య క్షుడు చిట్యాల చంద్రయ్య, సీనియర్ నాయకుడు ఆశయ, వావి ళ్ళ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## అధైర్య పడకండి అండగా ఉంటాం

- పెద్దపల్లి జిల్లా జెడ్పి చైర్మన్ పుట్ట మధు



మల్హర్, ఆగస్టు 2, మనం న్యూస్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కొండంపేట గ్రామానికి చెందిన శనిగరం పోచయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. పోచయ్య కుటుంబాన్ని పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ మంథని నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పుట్ట మధు, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు జక్కు రాకేష్ తో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పుట్ట మధు, జక్కు రాకేష్ మాట్లాడుతూ ఇంటి పెద్దను కోల్పోవడం చాలా బాధాకరమని, అధైర్యపడవద్దని బీఆర్ఎస్ పార్టీ మీ కుటుంబానికి అన్నివేళలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షులు గోనె శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎండి తాజుద్దీన్, కొండంపేట సర్పంచ్ అడ్డూరి కుమారస్వామి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెయింటర్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు

మహబూబాబాద్, ఆగస్టు 02 (మనం న్యూస్) : పెయింటర్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు కోరారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం నూనె శ్రీనివాసు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆకుల రాజు పాల్గొని మాట్లాడారు. పెయింటింగ్ వర్కర్లకు సం క్షేమ బోర్డు ద్వారా లేబర్ కార్డు ఇవ్వాలని అదేవిధంగా ఎనలే ని నిరుపేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని 50 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికుడి కి 5000 రూపాయల పెన్షన్ సౌకర్యం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిఐటియు పట్టణ కార్యదర్శికుమ్మరి కుంట్ల నాగన్న కొత్త ఇంద్రారెడ్డి బోన శ్రీనివాస్ వజ్రం రవి వెంకన్న రాము రాంబాబు మొదలగు వారు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ గా గౌరవ అధ్యక్షులుగా కొత్త ఇంద్ర రెడ్డి అధ్యక్షులుగా నూనె శ్రీనివాసు కార్యదర్శిగా వజ్రం రవి అధ్యక్షులుగా పుచ్చకాల శ్యామ్ సహాయ కార్యదర్శిగా గాడి పెల్లి శ్రీపాల్ సిలువేరు సతీష్ ను ఎన్నుకున్నారు.

## కలెక్టర్‌ను కలిసిన స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవో రామ్మూర్తి





స్టేషన్ఘన్పూర్, ఆగస్టు 2, మనం న్యూస్: స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో రామ్మూర్తి స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోగా పదవీ బాధ్యత లు చేపట్టిన తర్వాత మర్యాదపూర్వకంగా కలెక్టర్ శివలింగ య్యను కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా వి లేకరులతో మాట్లాడుతూ స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో పరిధిలోని గ్రా మాలలో రెవెన్యూ పరమైన సమస్యలను ఆయా తాసిల్దార్లతో చర్చించి తప్పకుండా నా వంతు కషి చేస్తానని రైతులు ప్రజలు అధికారులతో సమన్వయం అయితే తప్పకుండా వారి సమ స్యలు తీర్చేందుకు కషి చేస్తామని ఆయన అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తప్పకుండా ఆర్డీవో కార్యాలయానికి వచ్చి మమ్మల్ని కలవవచ్చునని భూతగాదాల్లో లాంటివి చట్టపరం గా చూస్తామని పరోక్షంగా ఉండకుండా అందరికీ సమన్వా యం జరిగే విధంగా కషి చేస్తానని ఆయన తెలిపారు.

## వరద బాధితులను అన్ని విధాల ఆదుకుంటాం

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా
- ప్రతి కుటుంబానికి 10,000 చొప్పున గ్రామంలో 320 కుటుంబాలకు పంపిణీ

భూపాలపల్లి, ఆగస్టు 2, మనం ప్రతినిధి: జిల్లాలో వరదల వలన నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. బుధవారం మోరంచ పల్లి గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే తో కలిసి గ్రామంలో ఉన్న 320 కుటుంబాలకు కుటుంబానికి పదివేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా మొరన్చపల్లి గ్రామం ముంపుకు గురైందని, ఎన్‌డిఆర్ఎఫ్ బందాల సహకారంతో గ్రామస్తులను రెండు పునరావాస కేంద్రాలకు తరలించామని, వరదలు తగ్గిన తర్వాత గ్రామంలో వరద నష్టం అంచనా వేసి ప్రతి ఇంటిని శుభ్రం చేసి, త్రాగునీరు విద్యుత్తు సరఫరా పునరుద్ధరించామని అన్నారు. గ్రామంలోని రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు పూర్తి చేసామని, రవాణా పునరుద్ధరించామని కలెక్టర్ తెలిపారు. గ్రామంలో వరదల కారణంగా ప్రతి ఇంట్లోని ఆహార పదార్థాలు కొట్టుకుపోయిన నేపథ్యంలో ప్రతి ఇంటికి 25 కిలోల బియ్యం, 5 కిలోల పప్పు, నూనె ఇతర 15 రకాల నిత్యావసర వస్తువులు ఉచితంగా పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు.



ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామంలోని ప్రతి ఇంటికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని, గ్రామంలో ఉన్న 320 కుటుంబాలకు మొత్తం 32 లక్షల ఆర్థిక సహాయం పంపిణీ చేశామని కలెక్టర్‌తెలిపారు. వరదల కారణంగా పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లు పూర్తిగా దెబ్బ తిన్న ఇండ్ల వివరాలు సేకరించామని, అదేవిధంగా ప్రాణ నష్టం జరిగిన పశువుల వివరాలు సేకరించామని వాటికి త్వరలోనే పరిహారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాల్‌పల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జిల్లా పరిషత్ సీఈవో విజయలక్ష్మి, డిపిఓ ఆశాలత, తాసిల్దార్ ఇక్బాల్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభ్యాసన సామర్థ్యం పెంచాలి



తిరుమలగిరి, ఆగస్టు 2 (మనం న్యూస్): ఉపాధ్యాయులు పాఠశాలల్లోని విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని పెంపొందించాలని జిల్లా విద్యా శాఖ అధికారి కె. అశోక్ అన్నారు.బుధవారం మండల వనరుల కేంద్రంలో మౌలిక బాష గణిత శాస్త్ర అభివృద్ధి తొలిమెట్టుపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్ర మాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాటాడుతూ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని ప్రతి ఉపాధ్యాయులు అంకితబావంతో పనిచేయాలని చెప్పారు. శిక్షణలో నేర్చుకున్న విషయాలు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా నేర్పించాలని సూచించారు. మన ఊరు మనబడి కింద మంజూరైన పాఠశాలలను పరిశీలించి ఆయా పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఎంఈఓ ఐ. శాంతయ్య, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కె. అశోక్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్, జి.అశోక్, ఆర్పీలు, కె. అశోక్‌రెడ్డి, బ్రహ్మం, డీఆర్పీలు కమల, ప్రశాంతి,స్రవంతి ఉన్నారు.

## కేసీఆర్ కనుసన్నల్లోనే అసైన్డ్ భూముల అమ్మకం

- ప్రభుత్వ భూములను కాపాడినందుకే యాదాద్రి కలెక్టర్ బదిలీ
- బీఆర్ఎస్ పాలనలో భూదందాలు, భూ మాఫియా

జాజిరెడ్డిగూడెం, ఆగస్టు 02 (మనం న్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్ కనుసన్నల్లోనే పేదల అసైండ్ భూములను ప్రభుత్వం వేలం వేస్తుందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ అన్నారు. జాజిరెడ్డిగూడెంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో భూదందాలు, భూ మాఫీయా ఎక్కువైందన్నారు. ధరణి పేరుతో పేదల అసైన్డ్ భూములను నిషేదిత జాబితాలో నమోదు చేసి వేల ఎకరాల భూములను ప్రైవేట్ కంపెనీలకు అమ్ముతున్నారన్నారు. బుద్వేల్‌లో వేసేల్లా కంపెనీకి వందల ఎకరాల భూములు ఎక్కడివని ప్రశ్నించారు. సెక్రా కంపెనీకి 10వేల ఎకరాల భూమి ఎక్కడి నుండి వచ్చిందో ప్రభుత్వం సమాదానం చెప్పాలన్నారు. బీఆర్ఎస్ మంత్రి, ఎమ్మెల్యేల ఒత్తిడికి తలొగ్గకుండా ప్రభుత్వ భూములను కాపాడినందుకే యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని ప్రభుత్వం బదిలీ చేసిందన్నారు. నిజాయతీ గల కలెక్టర్లకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పూర్తిగా విఫలమైరన్నారు. రిటైర్డ్ ఐఏఎస్‌లకు కాలత పదువులు ఇచ్చి రహస్య జీవీలతో వేల ఎకరాల భూములను బినామీ కంపెనీలకు అప్పగించి దోపిడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు ఆసైన్డ్ భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజుకొని పల్లె ప్రకృతి వనం, క్రీడా మైదానాలు, వైకుంఠదామాలకు కేటాయిస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆదిపత్య దోపిడి పార్టీలను ఓడించి బీఎస్పీని గెలిపించాలన్నారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షుడు బుడిగ మల్లేష్, జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షుడు చెరుకుపల్లి లక్ష్మణ్, నాయకులు దాసరి శ్రీను, నకిరేకంటి వెంకన్న, కిషన్, సరిత, నియోజకవర్గ అధ్యక్షుడు మల్లెపాక వెంకటేష్, మహిళా కన్వీనర్ మరికం మనిషా, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



## దేశ మహిళలకు క్షమాపణ చెప్పి మోడి రాజీనామా చేయాలి



నడిగూడెం, ఆగస్టు 02 (మనం న్యూస్): భారతదేశంలో ఉన్న మహిళలందరికి దేశ ప్రధాని నరేంద్రమోడి క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని భారత జాతీయ మహిళా సమైక్య ఎన్ఎఫ్ఐడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన అన్నారు. బుధవారం మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి మహిళలపైన దారుణంగా దాడులు అత్యాచారులు మానభంగాలు కిడ్నాప్ వంటి ఘోర సంఘటనలు జరుగుతున్నాయని లక్షల మంది మహిళలు అతి కిరాతకంగా చంపబడుతూ కిడ్నాప్‌లకు గురవుతున్నారని తెలిపారు. దేశాన్ని ఒక్కసారిగా కుదిపేసిన మణిపూర్ సంఘటన చాలా బాధాకరమని 80 రోజుల నుండి అక్కడ హింసలు దాడులు చంపుకోవడాలు జరగుతుంటే నరేంద్రమోడి విదేశాలు తిరుగుతూ పదవులు అనుభవిస్తున్నాడని తెలిపారు. మణిపూర్ సంఘటనలో ముఖ్యమంత్రి ప్రభుత్వ అధికారులు ఎమ్మెల్యేలు అల్లరి మూకలను ప్రోత్సహించి దాడులు ప్రేరేపించారన్నారు. ఈకార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కార్యదర్శి దేవారం మల్లీశ్వరి, జిల్లా సహాయ కార్యదర్శి సాతులూరు అలివేలు, జిల్లా కౌన్సిల్ సంటు అంజమ్మ తదితరులు ఉన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

జాజిరెడ్డిగూడెం, ఆగస్టు 02 (మనం న్యూస్): తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కారమని జాజిరెడ్డిగూడెం ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్య యాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. బుధవారం అర్వపల్లి మండల పరిషత్ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 01 నుండి 7వరకు ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు నిర్వహిసున్నట్లు తెలిపారు. ఆనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపీవో సందీప్‌కుమార్, సీహెచ్‌వో చరణ్‌నాయక్, సీహెచ్‌వో అనిత, ఏపీఎం మల్లేష్, వీబీకేలు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్స్, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎంపీపీ తనిఖీ



యాలాల్, ఆగష్టు 2, మనం న్యూస్: పర్యటనయాలాల మండల కేంద్రం లోని కాస్తూర్బా గాంధీ కళాశాల లో స్థానిక శాసనసభ్యులు రోహిత్ రెడ్డి ఆదేశాల అనుసారం బుధవారం యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా స్థానిక కళాశాల లో గత ఎనిమిది సంవత్సరాలనుండి ఉన్న ఇబ్బందులను, గతంలో విద్యార్థుల సంఖ్య తక్కువగా వుండే కాని ఇప్పుడు 400 మంది విద్యార్థులకు వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైనా సదుపాయాలు కల్పించడానికి యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా మరియు పంచాయత్ రాజు ఏ. ఈ. సంతోష్ కుమార్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ మంగమ్మ తో కలిసి సౌచాలయాళను మరియు ప్లంబర్ పనులను లైటింగ్స్ ను వాటికి అవసర మైన పనులను పూర్తిచేయడానికి ఎంపీపీ సిద్ధమైనా రు. దీంతో కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఇన్ని రోజులకు మా ఇబ్బందులు తీరుతున్నందుకు అందరూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తో పాటు కళాశాల ప్రిన్సిపాల్ మంగమ్మ, కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ అభివృద్ధికై నిధులు మంజూరు చేసినందుకు హర్షం

- బీజేపీ కౌన్సిలర్ సాహు శ్రీలత లక్ష్మీకాంత్



తాండూర్ టౌన్, ఆగష్టు 2, (మనం న్యూస్): ప్రయాణికుల అవసరాలకు తగ్గట్లుగా ఆధునిక సౌకర్యాలతో పాలు అభివృద్ధి పనులకై కేంద్ర ప్రభుత్వం' అమృతభారత్ స్టేషన్లు' అనే పథకాన్ని ప్రారంభించడం జరిగిందని వికారాబాద్ జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు, తాండూర్ మున్సిపల్ కౌన్సిలర్ సాహు శ్రీలత లక్ష్మీకాంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాండూర్ రైల్వే స్టేషన్ ఆధునికరణక్కై, పలు అభివృద్ధి పనుల నిమిత్తం భారీ ఎత్తున 244 కోట్ల రూపాయలను కేటాయించినందుకు రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 39 రైల్వేస్టేషన్ల లో పలు దఫాలుగా అభివృద్ధి పనులకై నిధులను మంజూరు చేసిందని, ఇదివరకు రైల్వే స్టేషన్ల అభివృద్ధికై ఏ ప్రభుత్వాలు చేయని పనులను కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసి చూయిస్తుందని ఆమె పేర్కొన్నారు.

## సంకూర్ బాలప్ప కుటుంబానికి పరామర్శ

- టీపీసీసీ ఉపాధ్యక్షుడు రమేష్ మహారాజ్



బషీరాబాద్ ఆగస్టు 2 మనం న్యూస్ : బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన కీర్తిశేషులు సంకూర్ బాలప్ప కుటుంబ సభ్యులను బుధవారం రోజు పరామర్శించిన టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు ఎం రమేష్ మహారాజు సాయిపూర్ నరసింహులు నర్సిరెడ్డి బషీరాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాధవ రెడ్డి కలాల్ నరసింహులు గౌడ్ మహేష్ ముదిరాజ్ పోతురాజు భీమప్ప కుటుంబ సభ్యులతో మాట్లాడి కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటదని మనో ధైర్యాన్ని కల్పించిన రమేష్ మహారాజ్. అలాగే గత సంవత్సరం నుంచి అనారోగ్యంతో ఉన్న వడ్ల లాలప్ప గారిని కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న రమేష్ మహారాజు,ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



దౌల్తాబాద్, ఆగష్టు, 2, (మనం న్యూస్): ఢిల్లీలో ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే సమక్షంలో, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరటానికి ఢిల్లీ వెళ్లిన కొడంగల్ నియోజక వర్గం సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే గురు నాథ్ రెడ్డి , కొస్గి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులూ అన్నా కిష్టప్ప , మద్దూరు మాజీ జెడ్పీటీసీ మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ రెడ్డి బొంరాస్ పేట టిఆర్ఎస్ సీనియర్ నాయకులూ సి సి వెంకటయ్యా .. వారితో పాటు ఢిల్లీ వెళ్లిన కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయ్ కుమార్ సీనియర్ నాయకులు ఢిల్లీ వెళ్లారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి








- వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

వికారాబాద్, ఆగష్టు 2, మనం ప్రతినిధి: వికారాబాద్ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపీడీవోలు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులతో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, గ్రామపంచాయతీ భవనాలు, మన ఊరు మనబడి, ఆయిల్ పామ్, హరితహారం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా ప్రాంగణాలన్ని ఐదు రోజులలో పూర్తి కావాలని అన్నారు. క్రీడా ప్రాణాలకు సంబంధించిన క్రీడా సామాగ్రి అన్ని మండలాలకు చేరవేయడం జరిగిందని, క్రీడా సామాగ్రి కిట్లను క్రీడా ప్రాంగణాలలో ఏర్పాటు చేయాలని సూచించారు. వారం రోజులలో గ్రామపంచాయతీ భవనాలకు స్థల సేకరణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. స్థల సేకరణలో అలసత్వం వహిస్తే అట్టి గ్రామపంచాయతీని రద్దుచేసి వేరే గ్రామ పంచాయతీకి కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. మన ఊరు మన బడి పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. చేపట్టే పనులను ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలని, పాఠశాలలకు పెయింటింగ్ పనులను చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగును విస్తృత పరిచే దిశగా రైతులను ప్రోత్సహించి లక్ష్యం మేరకు రైతుల ఎంపిక, డిడిల సేకరణ పనులను వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖలు సమన్వయంతో పనిచేస్తూ వారం రోజులలో లక్ష్యం సాధించాలని సూచించారు.

తొమ్మిదో విడత హరితహారంలో భాగంగా అవెన్యూ ప్లాంటేషన్ కు ప్రాధాన్యతనిస్తూ క్వాలిటీ గల పెద్ద సైజు మొక్కలను నాటాలని సూచించారు. ఈసారి హరితహారం కార్య క్రమాన్ని గతం కన్నా గొప్పగా నిర్వహించాలని అన్నారు. వారం రోజుల తర్వాత క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. సంక్షేమ శాఖల వసతి గృహాలలో విద్యార్థులకు కనీస వసతులైన త్రాగునీరు, విద్యుత్తు, మరుగుదొడ్లు తదితర సదుపాయాల కల్పన కోసం అవసరమైన మరమ్మతు పనులను చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డి ఆర్ డి ఓ కృష్ణన్, డిప్యూటీ సీఈఓ సుభాషిని, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దేశంలో ప్రశాంతతను కోరుకుందాం





- ఎజి ఇమ్మానియేల్ ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు
- శాంతి సందేశానిచ్చిన ముఖ్య వర్ధకులు పాస్టర్ వరప్రసాద్

తాండూర్, ఆగష్టు 2, మనం న్యూస్: తాండూర్ పట్టణ శివారులోని ఎజి ఇమ్మానియేల్ చర్చిలో పాస్టర్ టి లక్ష్మణ్ పాల్ ఆధ్వ ర్యంలో సెంట్రల్ తెలంగాణ రీజినల్ ఎజి ఫెలోషిప్ కూటమి ద్వారా ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ ప్రార్థన కూటమిలో పాల్గొన్న ముఖ్య వక్తలు రెవ సి.వర ప్రసాద్ మాట్లాడుతూ.లూకా సువార్త తొమ్మిదవ అధ్యాయం. ఆయన తన పన్నెండుగురు శిష్యులను పిలిచి వారికి దయ్యాలన్నిటి మీద శక్తినీ అధికారాన్నీ, రోగాలు నయం చేసే శక్తినీ ఇచ్చాడు. 2 దేవుని రాజ్యాన్ని ప్రకటించడానికీ రోగులను బాగు చేయడానికీ వారిని పంపాడు. 3 అప్పుడు ఆయన, మీరు ప్రయాణం కోసం చేతికర్రను గానీ సంచిని గానీ రొట్టెను గానీ వెండిని గానీ ఇంకా దేనినైనా తీసుకు వెళ్ళవద్దు. రెండు అంగీలు దగ్గర ఉంచుకోవద్దు. 4 మీరు ఏ ఇంట్లో ప్రవేశిస్తారో ఆ ఇంట్లోనే బస చేయండి. అక్కడ నుండే బయలుదేరండి. 5 మిమ్మల్ని ఎవరైనా చేర్చుకోకపోతే ఆ ఊరిలో నుండి బయలు దేరేటప్పుడు వారిమీద సాక్ష్యంగా ఉండడానికి మీ కాలి దుమ్మును దులిపి వేయండి అన్నాడు. 6 వారు బయలుదేరి అన్ని స్థలాల్లో సువార్త ప్రకటిస్తూ, రోగులను బాగు చేస్తూ గ్రామాల్లో పర్యటించారు. 7



జరుగుతున్నవన్నీ రాష్ట్రపాలకుడు హేరోదు విని కలవరపడ్డాడు. ఎందుకంటే ఆయన గురించి కొందరు 'యోహాను చనిపోయి లేచాడు' అనీ, 8 మరి కొందరు 'ఏలీయా కనిపించాడు' అనీ, ఇంకొంతమంది 'పూర్వకాలంలో నివసించిన ప్రవక్త ఒకరు లేచాడు' అనీ చెప్పుకుంటూ ఉన్నారు. 9 అప్పుడు హేరోదు 'నేను యోహాను తల తీయిం చాను కదా. మరి ఎవరిని గురించి ఈ సంగతులు అంటున్నారో' అనుకుని ఆయనను చూడాలనుకున్నాడు. దేశంలోని క్రైస్తవ సమాజంతో పాటు ప్రజలందరూ కూడ మంచి ఆలోచన విధానం కల్గి ఉండాలని, ప్రతి ఒక్కరూ శాంతి నీ కోరుకునే విధంగా చూడాలని ప్రభువైన ఏసుక్రీస్తు పేరున ప్రత్యేక ప్రార్థన చేశారు. అనంతరం ప్రార్థన కూటమిలో పాల్గొన్న దైవ సేవకులు సంఘస్తులను ఉద్దేశించి ముఖ్య వక్తలు వరప్రసాద్ బైబిల్ సందేశాన్ని ఇచ్చి పలు సూచనలు చేశాను. తదుపరి వరప్రసాద్ జన్మదినం సందర్భంగా పలువురు పాస్టర్లు సంఘ పెద్దల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ ప్రార్థన కూటమిలో సంఘ పెద్దలు ప్రేమ్ కుమార్, మ్యాతరి సుధాకర్, యవనస్తులు సంఘస్తులు పాల్గొన్నారు.

## అధికారులు అంకితభావంతో పని చేయాలి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



వికారాబాద్, ఆగష్టు 2, మనం ప్రతినిధి: విధి నిర్వహణలో పేద ప్రజలకు మేలు జరిగేలా అధికారులు అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని తన కాన్ఫరెన్స్ హాల్లో ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ జిల్లాలో శిక్షణ ముగించుకొని జిల్లా నుండి వెళ్తున్న సందర్భంగా ఆయనకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ వీడ్కోలు సమావేశంలో అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, జిల్లా అధికారులు పాల్గొని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగులు సేవా దృక్పథంతో పని చేయాలని అన్నారు. విధి నిర్వహణలో మానవత్వంతో ప్రజలకు మేలు చేసే విధంగా పనిచేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం అనేది గౌరవంతో కూడుకనేదని, పనిచేసే క్రమంలో సంతృప్తిని కలిగించేలా ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వాలు చేపట్టే ప్రతి పని పేదలకు సంబంధించినవని వాటి ఫలితాలను అందించే ప్రజలకు మేలు జరిగేలా కార్యచరణ ఉండాలని ఆయన సందర్భంగా తెలిపారు. ఉద్యోగ సర్వీసులో పనిచేస్తూనే కుటుంబాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ సంచిత్ గాంగ్వార్ ను పూల దండలు, శాలువాలతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు ఘనంగా సత్కరించారు.

## గొర్రెలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే




పరిగి ఆగష్టు 2, (మనం న్యూస్): మహమ్మదాబాద్. ఉమ్మడి గండేడ్ మండల పరిధిలోని పెద్ద వార్వాల్ దేశాయిపల్లి గ్రామాలకు చెందిన యాదవులకు ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి బుధవారం గొర్రెలను పంపిణీ చేశారు. అదేవిధంగా మంగం పేట్ గ్రామంలో బస్ షెల్టర్ ఓపెనింగ్ చేశారు గ్రామంలో బీసీ కమ్యూనిటీ భవనం కోసం భూమి పూజ చేశారు. ఈ కార్యక్ర మంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి ఎంపీపీ మాధవి వైస్ ఎంపిపి ఈశ్వరయ్య గౌడ్ గ్రామ సర్పంచ్‌లు దేవరకద్ర శ్రీను రాఘ వేందర్ ఎంపిటీసీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, వికలాంగులకు ప్రభుత్వం అందించే సహాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి



- వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

వికారాబాద్, ఆగష్టు 2, మనం ప్రతినిధి: వికారాబాద్, ఆగస్టు 2, మనం ప్రతినిధి: ప్రభుత్వం అందించే సహాయక పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం మహిళ, శిశు, వికలాంగులు, వయో వృద్ధులు, ట్రాంజెండర్ వ్యక్తుల సాధికారత శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా సెలక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 2022 -23 సంవత్సరంలో సహాయ పరికరాల కోసం అర్హులైన దివ్యాంగుల దరఖాస్తులను పరిశీలించి ఎంపిక చేయడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా ఐదు రకాల సహాయ పరిక రాలు జిల్లాకు మంజురు అయినందున జిల్లా ఎంపిక కమిటీ దివ్యాం గుల విద్య, దివ్యంగా లోపం శాతాన్ని బట్టి జిల్లా స్థాయి ఎంపిక కమిటీ అభ్యర్థులను ఎంపిక చేయడం జరి గిందన్నారు. జిల్లాకు మంజూరైన 10 రిట్రో ఫిట్టర్ మోట్రైజెడ్ వెహికిల్స్, 8 బ్యాటరీ వీల్ చైర్స్, 5 లాప్ టాప్‌లు, 13 ఫోర్ జి స్మార్ట్ ఫోన్స్, 1 డైజి ప్లేయర్స్, 19 ట్రై సైకిల్స్ , 3 వీల్ చైర్స్, 37 ఊత కర్రలు, 13 వినికిడి పరికరాలు, 15 వాకింగ్ స్టిక్స్, 3 స్మార్ట్ కేన్స్, 8 టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ మంజూ రు చేయడం జరిగిందని ఆయన అన్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హతల మేరకు ఎంపిక చేసి రాష్ట్ర కార్యాలయానికి ప్రతిపాదనలు పంపిం చడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. సహాయక పరికరాలు వచ్చిన పిదప అర్హులైన దివ్యాంగులకు పంపిణీ చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. లలిత కుమారి, డిఆర్‌డిఓ అడిషనల్ పిడి నర్సింలు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి పల్వన్ కుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మేఘా గాంది, ఫీల్ రెస్పాన్స్ ఆఫీసర్ వెంకటేష్ పాల్గొన్నారు.

## బీరోల్ గ్రామ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఖాజామియా ఎన్నిక

కోటపల్లి, ఆగష్టు 2, (మనం న్యూస్) : కాంగ్రెస్ పార్టీని గ్రామాలలో మరింత బలోపేతం చేయడానికి గ్రామ కమిటీలను వేయడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామావత్ నర్సింగ్ నాయక్ అన్నారు. మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని బీరోల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్ నాయక్ ఆధ్వర్యంలో బీరోలు గ్రామ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఖాజామియా ను ఎన్నుకోవడం జరిగింది. అలాగే ఉపాధ్యక్షుడిగా మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బేగరి సుధాకర్, కోశాధికారిగా లక్ష్మణ్, యూత్ అధ్యక్షులుగా, యూత్ ఉపాధ్యక్షుడిగా తరుణ్, రెడ్డి సెల్ అధ్యక్షునిగా మాధవరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా తాండ్ర ఐనయ్య, బీసీ సెల్ అధ్యక్షునిగా మంగలి నారాయణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా మేస్త్రి ఖాజామీయ, సోషల్ మీడియా అధ్యక్షునిగా బాలరాజు, మహిళా అధ్యక్షురాలుగా బాలమ్మ, కిసాన్ సెల్ అధ్యక్షునిగా రాజయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు మండల పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ పేర్కొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్కరికి తెలియజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఆయుబ్ అన్సారి, బార్వాద్ ఎంపిటిసి నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 5న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సర్వసభ్య సమావేశం



వికారాబాద్, ఆగష్టు 2, మనం ప్రతినిధి: ఆగష్టు 5న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ సభ్యుల, ఆఫీస్ బేరర్స్ ఎన్నికల నిమిత్తం సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) / ఎన్నికల అధికారి లింగ్యా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ కేంద్రంలోని రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయం, సద్గురు సాయిరాం హాస్పిటల్ , అలీ బాగ్ నందు (శనివారం) ఉదయం 10 గంటలకు సమావేశ నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లా శాఖ రెడ్ క్రాస్ సొసైటీ లో నమోదు కాబడిన 574 మంది సభ్యులు సకాలంలో హాజరై ఎన్నికల ప్రక్రియను విజయ వంతం చేయవలసిందిగా అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# అభ్యర్థి కోసం.. బిఎస్పీ పార్టీ.. అన్వేషణ..?

- అధికార పార్టీలో కొనసాగుతున్న బడుగు వర్గాల నేతలపై కన్ను
- ఇప్పటికే.. ఒకరిద్దరిపై.. ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం
- బరిలో నిలిచే నేతకోసం వెతుకులాటలో నాయకులు
- సూర్యాపేట సెగ్మెంట్‌లో జెండా ఎగురవేసే ప్రయత్నంలో అడుగులు
- బిఆర్ఎస్ పార్టీలో ఒక నేతకు..గాలం..?



సూర్యాపేట ఆగస్టు 2 మనం ప్రతినిధి: బడుగు బలహీన వర్గాలున్న సూర్యాపేట అసెం బ్లీ సెగ్మెంట్.... బహుజన సమాజ్‌వాది పార్టీ(బిఎస్పీ) దృష్టి సారించినట్లు తెలుస్తుంది...... ఈ నియోజకవర్గంలో సూమారు 53 శాతం బడుగు బలహీన వర్గాల ఓట్లు ఉండటంతో ఆ పార్టీ రాష్ట్ర ముఖ్య నేత.. ఆర్ఎస్ ప్రవీణ్‌కూమార్ ప్రత్యేక దృష్టిని కేంద్రికరించినట్లు సమాచారం.... నియోజకవర్గంలో గెలిచే గుర్రాన్ని గుర్తించేందుకు ఆ పార్టీ రాష్ట్ర నేతలున్నట్లు విశ్వసనీయ సమాచారం.... ఇప్పటికే పేట సెగ్మెంట్ లోని అధికార బిఆర్ఎస్ పార్టీతో పాటు..... ఇతర పార్టీల్లో సూదీర్ఘకాలం కొనసాగుతూ బడుగుబలహీన నేతగా గుర్తింపు పొందిన అభ్యర్థులను వెతికే పనిలో నిమగ్నమయ్యారు..... దీనిలో భా గంగానే రాష్ట్ర నేత ఈ సెగ్మెంట్‌పై పోకస్ పెట్టినట్లు ఆ దిశగా గాలం వే స్తున్నట్లు బోగ ట్టా..... వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఇత ర పార్టీలతో మైత్రీ కుదిరితే సూర్యాపేట అసెంబ్లీ సెగ్మెంట్‌నుండి బహుజన సమాజ్‌వాది పా ర్టీ బిసి నేతను బరిలో దింపుతామని పలు సందర్భాలలో ప్రస్తావించిన సందర్భాలు లేకపోలేదు...... ప్రధానంగా అధికార పార్టీలోని కీలకంగా వ్యవహరిస్తున్న ఒక బిసి నేతను బరిలో దిప్పేందుకు ఉవ్విళ్లు ఊరుతున్న ట్లు తెలుస్తుంది...... కానీ ఆ నేత బరిలో నిలువాలా వద్ద అనే సంగ్దింతో కొట్టుమిట్టాడుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం...... సామాన్య కార్యకర్తనుండి అంచెలంచెలుగా ఎదిగి తనకంటు ప్రత్యేక స్థానం ఏర్పచుకున్న అధికార పార్టీలో కొనసాగుతున్న ఆ నేతను. ఎలాగైనా ఒ ప్పించి తమ అభ్యర్థిగా బరిలోకి దించాలనే ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి...... విషయమేమిటంటే బలహీనవర్గాలకు చెందిన నేతకు అటు అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలతోనే కాకుండా ప్రజాసంఘాలు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల నాయకులు ఆయనతో సన్నిహితంగా ఉండటం కూడా బిఎస్పీ పార్టీ గ్రహించి నేతను ఎలాగైనా ఒప్పించాలనే ఆపసోపాలు పడుతున్నట్లు కొందరు నాయకులు గుసగుసలాడుకుంటున్నారు....... ఇప్పటివరకు సూర్యాపేట అసెంబ్లీ సెగ్మెంట్ ఏర్పడిన నాటినుండి 1952 నుండి 2018 వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం ఒక్కసారి మాత్రమే అప్పటి కమ్యూనిస్టు యోధుడు ధర్మబిక్షం ఎమ్మెల్యేగా గెలిచి శాసన సభలో అడుగు పెట్టారు...... ఆ నాటి నుండి ఇప్పటివరకు ఎస్సీ రిజర్వుడుతో పాటు జనరల్ స్థానానికి కేటాయించిన ఈ సెగ్మెంట్‌లో బిసి నేత ఎవరు విజయం సాధించలేదు..... ఇటివల కాలంలో బిసీలకు గుర్తింపు పొందిన పార్టీలలో తగిన ప్రధాన్యత దక్కడం లేదనే ఆవేధన తరుచు ఆయా పార్టీల నాయక మదిని తొలుస్తుంది..... కొంతమంది నేతలు ప్రతిసారి అసెంబ్లీ ఎన్నికల ముందు.... బిసిలకు



ప్రాతినిధ్యం దక్కాలని అడపదడప ప్రయత్నాలు చేసి చివరిలో అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఆయా పార్టీల నుండి బరిలో నిలిచే అభ్యర్థుల విజయం కోసం పని చేయడం ఆనవాయితిగా వస్తుంది..... కానీ నేడు ఆ పరిస్థితిని కొనసాగించకుండా ఎలాగైనా బడుగుబలహీన వర్గాలకు చెందిన నేతను రంగంలోకి దించేందుకు బిసి నాయకులు ఊవ్విళ్లురుతున్నారు...... ఇప్పటికే ఆయా పార్టీలలో ఉన్న బిసి నేతలు పార్టీలకు అతీతంగా రహస్యంగా మంతనాలు జరుపుతున్నారు..... దీంతో పాటు కలిసొచ్చే ప్రజా సంఘాలు ఎస్సీ, ఎస్టీ నేతలను మచ్చిక చేసుకునే పనిలో నిమగ్నమయ్యారని కొందరు బిసి వర్గాలకు చెందిన నేతలే వారి సన్నిహితుల వద్ద ప్రస్తావిస్తున్నారు....... ఇదిలా ఉండగా గుర్తింపు పొందిన పార్టీలలో కొనసాగుతున్న కొంతమంది నేతలు లోపాయికారికంగా మద్దతు పలుతున్నారు....... మరి కొందరు బలహీన వర్గాల అభ్యర్థి బరిలో నిలిచుంటే గెలుపోటముల బేరీజును వేసుకుంటు తమ మద్దతు ప్రకటిస్తామంటు చెబుతున్నట్లు సమాచారం.... ఏదిఏమైనా బహుజన్ సమాజ్‌వాది పార్టీ తెరపైకి తీసుకువచ్చిన బడగుబలహీన వర్గాల నినాదం సూర్యాపేట సెగ్మెంట్‌లోఏ మేరకు ఫలితాన్ని ఇస్తుందో రాబోయే రోజుల్లో వేచిచూడాల్సిందే మరి.

## భూసేకరణ పనులను వేగవంతం చేయాలి : కలెక్టర్



సూర్యాపేట ఆగస్టు 02 మనం ప్రతినిధి: భూసేకరణ పనులను జిల్లా వ్యాప్తంగా వేగవంతం చేయాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలోని తన చాంబర్‌లో దేవాదలు ప్రాజెక్టుకు 06 కాలువల కొరకు రైతుల వద్దనుండి భూసేకరణ కొరకై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ...... సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరిలోని 5 గ్రామాలు, మాలిపురం, నందపురం, అనంతారం, తొండ, తిరుమలగిరి గ్రామాలలో 204 ఎకరాల భూసేకరణ కొరకు అధికారులతో చర్చించి, పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్‌డిఓ వీరబ్రహ్మాచారి, ఇరిగేషన్ ఎస్సీ సుదీర్, ఈఈ ప్రవీణ్, ఎమ్మార్వో రమణరెడ్డి, సూపరిండెంట్ హేమమాలిని, తదితరులు పాల్గొన్నారు.ప్రజావాణి నమోదు రిజిస్టర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్‌పతి సోమవారం నిర్వహించే గ్రివెన్స్‌డేలో నమోదు అయిన ధరఖాస్తులకు సంబంధించి జిల్లా గ్రామీణ అభివృద్ధి కార్యాలయంలో ఆకస్మీకంగా కలెక్టర్ బుధవారం రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో పెన్షన్‌లపై అందిన ధరఖాస్తులపై అధికారులు తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిర్యాధు నమోదు రిజిస్టర్‌ను పరిశీలించి మండలాలవారిగా ధరఖాస్తు వివరాలు, వాటిపై పిడిని వివరణ కొరగా ఇప్పటికే మండలాలవారిగా ఎంపిడిఓలకు పంపించడం జరిగిందన్నారు.

## యువత చెడు అలవాట్లకు బానిస కావద్దు



సూర్యాపేట టౌన్ ఆగస్టు 02 మనం న్యూస్: నేటి యువత చెడు అలవాట్లకు బానిసలుగా మారొద్దని, కనిపెంచిన తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తెచ్చేవిధంగా ఉన్నత స్థానాలను అధిరోహించాలని డీఎస్పీ నాగభూషణం సూచించారు. బుధవారం స్థానిక 2వ వార్డులో తెల్లవారుజామున ఆయన ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... చెడు వ్యసనాలకు బానిసలుగా మారి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడం మిమ్మల్ని నమ్ముకున్నవారికి, మీకు, సమాజానికి చెడు చేసినవారవుతారని పేర్కొన్నారు. దీంతో చట్ట ప్రకారంగా మీవద్దనున్న వాహనాల పత్రాలు ఉన్నాయలేవా చూసుకోవాలని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతను పాటించాలని, నేరాల నియంత్రణ మేరకే కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్నామని, రహదారులపై ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పకుండా హెల్మెంట్‌ను ధరించాలన్నారు. ప్రజల రక్షణ, భద్రత కోసం పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని, గుర్తు తెలియన వ్యక్తులు, అపరిచితులు అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

## నట్టల నివారణకు చర్యలు

సూర్యాపేట టౌన్ ఆగస్టు 02 మనం న్యూస్: పిల్లల ఎదుగుదలకు ఆటంకాన్ని కలిగించే నులిపురుగులు/నట్టల నివారణకు చర్యలలో భా గంగా ఆరోగ్యవంతమైన పిల్లలకు నేడు అన్ని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశా లలు, అంగన్‌వాడి కేంద్రాల ద్వారా అల్బెండజోల్ ట్యాబ్లెట్‌ను వేసే కార్య క్రమాన్ని చేపట్టనున్నట్లు జిల్లా వైద్యారోగ్యశాఖధికారి కోటా చలం బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎన్నికల హామీల అమల్లో ఎమ్మెల్యే విఫలం

- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




తిరుమలగిరి ఆగస్టు 02 మనం న్యూస్: గత ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన గెలిచిన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ నియోజక వర్గానికి ఇచ్చిన హామీలు అమలుకాలేదని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్, డా. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ ప్రభుత్వ డీగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తానని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదని, బిక్కేరు వాగు, తాటిపాములు, అనంతారం తదితర గ్రామాలలో ఇసుక దందా కొనసాగుతుందని, దీనిని ఆపడానికి పట్టించుకునే నాధుడే లేడని విమర్శించారు. ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రి కనుసన్నల్లోనే ఈ దందా కొనసాగుతుందని పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని, వారు తలుచుకుంటే ఇసుక దందా ఆగుతుందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అనుచరులు పట్టపగలు అడ్వకేట్ యుగేంధర్‌పై దాడి చేస్తే దోషులను శిక్షించకుండా, పిట్టి కేసు పెట్టి వదిలేశారని, దీంతోపాటు ఇదే గ్యాంగ్ ఫణిగిరిలో వృద్ధునిపై దాడిచేయడంతో వారం రోజులపాటు చికిత్సపొంది మృతి చెందాడని తెలిపారు. ఇసుక దందాలున్న గులాబి నాయకులు కిందనుండిపె స్థాయి వరకు వాటాలు అందుతున్నాయని ఆరోపించారు. దళారులు ఫేక్ ఇన్వాస్‌లు సృష్ఠించి దళితులకు అందవల్సిన రూ. 10 లక్షలలో వారికి రూ. 5 లక్షలే ముట్టజెప్పి మిగిలిన డబ్బును కాజేశారని పేర్కొన్నారు. దీనిపై విజిలేన్స్, ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు విచారణ జరిపి దోచుకున్న వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 30వేల ఎకరాల అస్సైన్డ్ భూములను సిఎం కేసిఆర్ గుంజుకున్నాడని, దానిని రియల్‌ఎస్టేట్ వ్యాపారులకు అతి తక్కువ ధరకు కట్ట బెట్టడంతో వేలాది కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి దండుకున్నారని ఆరోపించారు. యాదాద్రి జిల్లాలో కాందీశుకుల భూములను 400 ఎకరాలపై కన్నేసి మంత్రి ఎమ్మెల్యేల నుండి ఆ భూములను కాపాడాలని చూసిన కలెక్టర్, ఆర్‌డీఓలను వెంటనే అక్కడి నుండి బదిలీ చేశారన్నారు. ఇటివల కురిసిన వర్షాలకు వరదల్లో 30 మంది చనిపోతే ముఖ్యమంత్రి పరామర్శించకుండా మహారాష్ట్రాకు వెళ్లి రాజకీయాలు చేస్తున్నాడని ఎద్దేవ చేశారు. మంత్రి కేటిఆర్ రాష్ట్రంలో వరదల తాకిడికి బిడ్జీలు కొట్టుకుపోతుంటే కేబుల్ బిడ్జీపై తిరుగుతున్నాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బుడిగ మల్లేష్‌యాదవ్, నియోజకవర్గ అధ్యక్షుడు మల్లెపాక వెంకటేశ్, శ్రీను, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్/మఠంపల్లి, ఆగస్టు 02, మనం న్యూస్: ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) యునిసెఫ్ సంయుక్తంగా ఆగస్టు మొదటి వారంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్బంగా బుధవారం మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాలుపై అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ మాట్లాడుతూ... అప్పుడే పుట్టిన పిల్లలకు ముర్రుపాలు, 6నెలల వరకు తల్లిపాలు తప్పనిసరిగా అందించాలన్నారు. కాబోయే తల్లుల్లో సమాజంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్గించడమే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శాంతకుమారి, ఎంపీవో లావణ్య, సీడీపీవో విజయలక్ష్మీ, సీహెచ్‌వో పద్మ, ఎపీఎం సౌజన్య, సీసీ పరిమళ, అంగన్వాడీ టీచర్లు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు. మఠంపల్లిలో.... మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలపై నిర్వహించిన అవగాహణ సదస్సులో ఎంపీపీ ముడావత్ పార్వతి కొండనాయక్, జెడ్పీటీసీ బానోత్ జగన్‌నాయక్‌లు పాల్గొని మాట్లాడుతూ... తల్లిపాలు అమృతంతో సమానం అని తల్లిపాలతో తల్లిబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని, గర్భిణీ లకు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానకిరాములు, ఎంపీవో ఆం జనేయులు, ప్రత్యేకాధికారి సంధ్యారాణి, ఎంపీఎం సౌజన్య, అంగన్వాడీ సూపర్‌వైజర్లు వసంత, లక్ష్మీ, నిర్మళ, పంచాయితీకార్యదర్శులు, అంగన్వా డీ టీచర్లు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.




## గ్రామపంచాయితీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



- సీపీఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి

హుజూర్‌నగర్/గరిడేపల్లి, ఆగసు 02, మనం న్యూస్: గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీపీఎం రాష్ట్ర కమిటీసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు జీపీ కార్మికుల రిలేనిరాహార దీక్షలకు బుధవారం 28వ రోజుకు చేరాయి ఈ దీక్షలకు సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి మద్దతు తెలిపి మాట్లాడుతూ. జీపీ కార్మికుల గౌరవ వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్‌కే. యాకూబ్, సత్యం కొండలు, రాజు, జానయ్య, గోపి,లింగమ్మ, కనకమ్మ, నాగమ్మ, నాగేంద్ర, శ్రీను, తదితరులు పాల్గొన్నారు. హుజూర్‌నగర్‌లో. హుజూర్ నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న దీక్షలు బుధవారంకు 28వ రోజుకు చేరాయి. ఈ దీక్షలలో జీపీ కార్మికులతో కలిసి సీఐటీయూ నాయకులు దీక్షలలో పాల్గొని శీలం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోషనబోయిన హుస్సేన్ నిరసనలో పాల్గొని మా ట్లాడుతూ. గ్రామపంచాయితీ కార్మికులను దేవుళ్ళుగా కొనియాడిన ప్రభుత్వం ప్రస్తుతం గ్రామపంచాయితీ కార్మికులపై పనిభారం పెంచుతూ కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తక్షణమే పట్టణ ప్రజలకు అనుగుణంగా కార్మికులన్ని నియమించాలని, పెండింగ్ బిల్లులకు తక్షణమే నిధులు కేటాయించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు జీపీ కార్మికుల సమస్యల పరిష్కారానికై కలెక్టర్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు అస్సాన్‌మియా, వెంకట్‌రెడ్డి, వీరస్వామి, మరియమ్మ, కొప్పుల, లాజర్, కనకయ్య, మట్టయ్య, మేరమ్మ, రవి, సునీల్, సత్యనారాయణ, పుల్లయ్య, నాగరాజు, సైదులు, రంగారెడ్డి, పున్నయ్య, సైదులు, శ్రీను, నాగమణి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నవీన్, సైదులు, రామయ్య, మరియమ్మ, కాటయ్య, రవి, రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, శాంతయ్య, నాగేశ్వర్‌రావు, భూపాల్, రత్నం, రాములు, ఇందిరమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులు పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

సూర్యాపేట టౌన్ ఆగస్టు 02 మనం న్యూస్: రాష్ట్ర ప్రభు త్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని, జి ల్లాలో ప్రతి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాలింత, గర్భిణీ మ హిళలు, చిన్నారులకు మంచి పౌష్టికాహారం అందుతుందని, అం దేలా చూడాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరమాళ్ల అన్నపూర్ణ తెలి పారు. బుధవారం పట్టణ స్థాయి అవగాహన కార్యక్రమంలో పా ల్గొని మాట్లాడారు. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రీరామర క్షఅని పేర్కొన్నారు. ఈ నెల 7 వరకు తల్లిపాల



వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గోడ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రామాంజులరెడ్డి, అధికారులు జ్యోతి పద్మా, రమేష్, ఆదిలక్ష్మీ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎస్ గార్డెన్ ప్రారంభించిన మంత్రి



సూర్యాపేట టౌన్ ఆగస్టు 02 మనం న్యూస్: జిల్లా కేంద్రంలోని జనగాం క్రాస్ నుండి పిల్లలమర్రి వెళ్లే రోడ్డు నందు జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్, బిఎస్ఆర్‌పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల శ్రీనివాస్‌స్రవంతి గౌడ్ నూతనంగా నిర్మించిన ఎన్ఎస్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌ను బుధవారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆహ్లాదకరమైన వాతవరణంలో చూట్టు పచ్చని పోలాల మధ్యన శుభకార్యాలతో పాటు ఇతర కార్యక్రమాలకు అనువైన వేదికగా ఏర్పాటు చేసిన ఈ గార్డెన్ అన్నిరకాల వసతులతో ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదయ్య. మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమీషనర్ రామాంజుల రెడ్డి, కౌన్సిలర్‌లు బచ్చలకూరి శ్రీనివాస్, భరత్, చిరువేళ్ల లక్ష్మీకాంతమ్మ, అన్నెపర్తి రాజేశ్, ఉప్పల ఆనంద్, పెద్ది రెడ్డి రాజా, తోట శ్యామ్, సవరాల సత్యనారాయణ, బూరబాల సైదులు, వై వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రికి వినతి పత్రాన్ని అందజేసిన మార్కెట్ సిబ్బంది



సూర్యాపేట టౌన్ ఆగస్టు 02 మనం న్యూస్: జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది బుధవారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గత 20 సంవత్సరాలుగాతాము మార్కెట్‌లో ఔట్ సోర్సింగ్ పద్దతిన సెక్యూరిటీ, వాచ్‌మెన్, అటెండర్లుగా విధులు నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం తమను ఎలాగైనా పర్మినెంట్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని మంత్రికి వినతి పత్రాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఔట్‌సోర్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి నామ సైదులు, నోమలు వెంకటయ్య, దోమల వెంకటరమణయ్య, యాదయ్య, శ్రీనివాస్, హుస్సేన్, నరసింహ, రాము, ఉపేందర్, ఎల్క సైదులు, భాగ్యమ్మ, చిన్ని, శంకర్, పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ



తిరుమలగిరి ఆగస్టు 02 మనం న్యూస్: మండల కేంద్రంలోని కవనేంట్ చర్చిలోని చిల్డ్రెన్స్ హోమ్‌లో ఉంటు విద్యనభ్యసిస్తు అనాధపిల్లలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాత ఇమ్మడి సోమనర్సయ్య సహకారంతో, క్లబ్ అధ్యక్షుడు మంద పద్మారెడ్డి చేతులమీదుగా బుధవారం నోట్‌బుక్స్‌ను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి డా. గాదరబోయిన సురేష్ యాదవ్, పాస్టర్ ఇరుగు సంసోన్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ మండల అధ్యక్షుడి ఎన్నిక



పెన్‌పహాడ్ ఆగస్టు 02 మనం న్యూస్: బహుజన సమాజ్‌వాది పార్టీ పెన్‌పహాడ్ మండల అధ్యక్షుడుగా అ నంతారం గ్రామానికి చెందిన బీమ పంగు నాగరాజును నియమిస్తున్న ట్లు సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షుడు స్టాలిన్ అంబేద్కర్ బుధ వారం తెలిపారు. ఈ సందర్భంగా నియా మక పత్రాన్ని అందించి ప్రధాన కార్యదర్శిగా కొండమీది బుచ్చిబా బును నియమించడం జరిగిందని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహక రించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీని మరింత బ లోపేతం చేసేందుకు కృషి చేస్తానని, రానున్న ఎన్నికల్లో మండలంలో పార్టీని గెలిపించే లక్ష్యంగా పని చేస్తానన్నారు.

## జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం



హుజూర్‌నగర్, ఆగస్టు 02, మనం న్యూస్: పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పేషెంట్‌కు ఒ పాజిటివ్ రక్తం అత్యవసరం కాగా బుధవారం జనచైతన్య ట్రస్ట్ నిర్వాహకులు వంశీ, పారా సాయి, శివశంకర్‌లకు తెలుపగా తక్షణమే స్పందించి బ్లడ్‌డోనర్ జయంత్‌తో మాట్లాడి హస్పిటల్ వదకు వెళ్ళి ఒ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున 3వ సారి రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు జయంత్‌ను అభినందించారు. ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు పినపారాళ్ళ వంశీ, సాయి, శివశంకర్‌లు వమాట్లాడుతూ... రక్తదానం ప్రాణదానంతో సమానామని, ప్రతివ్యక్తి సంవత్సరానికి 3సార్లు రక్తదానం చేయవచ్చు అన్నారు. రక్తం అవసరం ఉన్న వారికి జన చైతన్య బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుం దని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.

## కన్న కొడుకే కాల యముడు...

- తల్లిని పారతో కొట్టి చంపిన కొడుకు



తిమ్మాపూర్, ఆగష్టు 2, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణిగుంట గ్రామానికి చెందిన తమ్మనవేణి కనకవ్వ (60) అనే మహిళపై కన్న కొడుకే పారతో దాడి చేయడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం జంగపల్లి శివారు లోని తన వ్యవసాయ పొలం వద్ద వ్యవసాయ పనులు చేసుకుంటు న్నా కనకవ్వ వద్దకు కన్నకొడుకువినోద్ చేరుకొని కనకవ్వతో గొడవ పడి పక్కనే ఉన్నపారతో దాడి చేయగా, తీవ్ర రక్తస్రావంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు కనుకవ్వకి ముగ్గురు కూతుర్లు, ఒక కొడుకు కాగా భూమి విషయంలో తల్లి కొడుకుల మధ్య తరచూ గొడవలు జరిగేవని, ఆస్తిలో తన ముగ్గురు అక్కలకు అమ్మ వాటా ఇస్తుందనే నెపంతో ఈ దారుణానికి ఒడిగట్టి నట్లు, నిందితుడు పరారీలో ఉన్నట్లు సమాచారం. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తు న్నారు.

## హోంగార్డులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని మంత్రికి వినతి



కరీంనగర్ క్రైం, ఆగష్టు 2 (మనం న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా విధులు నిర్వహిస్తోన్న హోంగార్డులను పర్మినెంట్ ఉద్యోగులుగా చేయాలని కోరుతూ బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలా కర్‌కు కరీంనగర్ కమిషనరేట్‌లో విధులు నిర్వహి స్తోన్న హోంగార్డులు వినతి పత్రం అందించారు. బుధవారం మంత్రి మీ సేవా కార్యాల యంలో గంగులను కలిసిన హోంగార్డులు ముఖ్య మంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. విధి నిర్వహణలో కానిస్టేబుళ్లతో సమానంగా ఉద్యోగ బాధ్య తలు నిర్వహిస్తున్నామని, తమకు కూడా ప్రభుత్వం నుండి లభించే జీవిత బీమా, ఆరోగ్య భద్రత, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి సదుపాయాలు హోంగార్డుకు లేకపోవడంతో పదవి విరమణ తర్వాత ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ చాలా సందర్భాల్లో హోంగార్డులను కానిస్టేబుల్‌గా చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కెసిఆర్ ప్రతి విషయాన్ని మానవీయకోణంలో ఆలోచిస్తారని, హోంగార్డు సేవలను గుర్తించి త్వరలో వారికి కూడా గుడ్ న్యూస్ చెప్తారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన కేసీఆర్

- మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ బ్యూరో, ఆగష్టు 2, (మనం న్యూస్): ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో కేసీఆర్‌వెలుగులు నింపారని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం మీసేవ కార్యాలయంలో ఆర్టీసీ కార్మికులు ఉద్యోగులుమంత్రి గంగుల కమలాకర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కేసీఆర్ రవాణా శాఖ మంత్రిగా పని చేసిన సమయంలో ఉద్యోగుల సమస్యలను ప్రత్యక్షంగా చూశారన్నారు.తెలంగాణ వచ్చాక ఆర్టీసీ స్థితి గతులను పూర్తిగా అధ్యయనం చేసి సంస్థను ఒక తోవలో పెట్టి ఉద్యోగులకు పూర్తి భరోసా ఇచ్చారని అన్నారు.చాలా క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా సంస్థను నిలబెట్టి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించారని అన్నారు.కార్మికులు' అనే పదాన్ని తీసేసి 'ఉద్యోగులు'గా వారి గౌరవాన్ని మరింత పెంచారన్నారు. కరోనా సమయంలోనూ ఆర్టీసీని ఆదుకున్నారని ఇప్పుడు ఏకంగా ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని ఆనందం వ్యక్తం చేసారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు మద్దతుగా కాంగ్రెస్ సంఘీభావం

చిగురుమామిడి, ఆగష్టు 2, (మనం న్యూస్): చిగురుమామిడి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గత 28 రోజులనుండి గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న నిరవదిక సమ్మె కు మద్దతుగా కాంగ్రెస్ సంఘీభావం తెలిపింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె న్యాయమైందని తమ హక్కులను నెరవేర్చాలని, జీ వో51 ని సవరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ19500 ఇవ్వాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో,జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికారప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు షాబొద్దిన్, బిసీ సెల్ మండల అధ్యక్షుడు పొన్నం సంపత్, గ్రామ అధ్యక్షుడు అనువోజు బాలకృష్ణాచారి,గ్రామ పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు ఏల్పుల రాములు, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు ప్రతిపాదనలు సిద్ధం

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్

మంచిర్యాల, ఆగస్టు 2 (మనం న్యూస్): జిల్లాలో పోలింగ్ కేంద్రాలు హేతుబద్ధీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి. రాహుల్, మోతిలాల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమితో కలిసి జిల్లా అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం-2023, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎలాంటి పొరపాట్లు లేని వంద శాతం స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని సూచించారు. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కీలకమైనదని, బూత్ స్థాయి అధికారుల సమన్వయంతో ఓటరు జాబితా తయారు చేయాలని తెలిపారు. ఎన్నికల ఓటరు నమోదు అధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారులు, ఆయా మండలాల తహశిల్దార్లు ఓటరు నమోదు, మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఓటరు నమోదు, జాబితా సవరణలపై జిల్లా వ్యాప్తంగా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. టర్నోవర్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్లో భాగంగా జిల్లాలో ఓటింగ్ పరిస్థితులను పరిశీలించి కార్యచరణ రూపొందించాలని, గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా తయారు చేయాలని తెలిపారు. ఈ నెల 21న ముసాయిదా జాబితా ప్రదర్శించాలని, ఈ నెల 21 నుండి సెప్టెంబర్ 19వ తేదీ వరకు జాబితాపై ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరించాలని తెలిపారు. ఆగస్టు 26, 27, సెప్టెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిబిరాలలో నూతన ఓటరు నమోదు, సవరణలు, మార్పులు, తొలగింపుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగు తుందని, జిల్లాలో వయసు అర్హత గల ట్రాన్స్ జెండర్లు, దివ్యాంగులు, 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితా సంబంధించిన 6, 7, 8 దరఖాస్తు ఫారములు బూత్ స్థాయి అధికారుల వద్ద తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని తెలిపారు. ఆ దిశగా సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సెప్టెంబర్ 28వ తేదీన ఫిర్యాదులు, అభ్యంతరాలు పరిష్కరించడం జరుగుతుందని, అక్టోబర్ 1వ తేదీన భారత ఎన్నికల సంఘం అనుమతి మేరకు పూర్తి వివరాలతో సమగ్రమైన తుది ఓటరు జాబితా రూపొందించి అక్టోబర్ 4వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించాలని, ఈ జాబితా ఆధారంగా వచ్చే సాధారణ శాసనసభ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలి పారు. అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధు బూత్ స్థాయి



ఏజెంట్లను ప్రతి పోలింగ్ కేంద్రానికి నియమించాలని, ఇందు కొరకు బి.ఎల్.ఎ. 2 ఏజెంట్ ఫారంను ఈ నెల 21వ తేదీ లోగా సంబంధిత ఓటరు నమోదు అధికారికి, సహాయ ఓటరు నమోదు అధికారికి అందించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియలో భాగంగా 1 వేయి 300 మంది ఓటర్లు దాటిన 25 నూతన పోలింగ్ కేంద్రాలను గుర్తించడం, 26 పోలింగ్ కేంద్రాలను పూర్తి సౌకర్యాలు గల నూతన భవనాలకు తరలించడం, 31 పోలింగ్ కేంద్రాల పేరు మార్పుకు ప్రతిపాదనలు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి పంపించడం కొరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనలు, సలహాలు, అభ్యంతరాలు అందించాలని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 726 పోలింగ్ కేంద్రాలు ఉండగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ అనంతరం 751 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు ఓటు వేసే విధానం తెలిసే విధంగా అవగాహన, శిక్షణ కొరకు జిల్లాలో 4 ఈ.వి.ఎం. అవగాహన కేంద్రాలను జిల్లాలోని సమీకృత కలెక్టరేట్ భవనంలో, చెన్నూర్ మండల తహశిల్దార్ కార్యాలయంలో, బెల్లంపల్లి తహశీల్దార్ కార్యాలయంలో, మంచిర్యాల తహశీల్దార్లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ.వి.ఎం. సంచార అవగాహన కేంద్రం ద్వారా జిల్లాలోని 3 నియోజకవర్గాలలో ప్రజలకు అవగాహన కల్పించడం. జరుగుతుందని, సంచార అవగాహన కేంద్రం పై జూలై 22వ తేదీన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు కార్యచరణ అందించడం జరిగిందని, తదనుగుణంగా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చెన్నూర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సిడాం దత్తు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములు, ఎన్నికల డి.టి. శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బస్సు యాత్రను జయప్రదం చేయాలి

- టీడీపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి



కరీంనగర్, ఆగస్టు 2 (మనం న్యూస్): బడుగు, బలహీన వర్గాల రాజ్యాధికారం దిశగా సంక్షేమ పాలన కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి దామె ర సత్యం, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి గంగాధర కనకయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీని గ్రామ, గ్రామాన బలోపేతం చేసి పూర్వ వైభవం తెచ్చేందుకు జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆయన నాయకత్వంలో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలపడిందని, పూర్వ వైభవం వచ్చే దిశగా ఎన్నికల బరిలో తెలుగుదేశం పార్టీ 119 సీట్లలో పోటీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. గ్రామ, పట్టణ, మండల, నియోజకవర్గాలతో పాటు అనుబంధ సంఘాలను పూర్తి చేసి ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. తర్వాత పార్లమెంట్ స్థాయిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు, అసెంబ్లీ సమావేశాలకు రాష్ట్ర నాయకులు హాజరయి కార్యకర్తలకు దిశా, నిర్దేశం, ఎజెండా రూపొందించి ఎన్నికలలో గెలుపు లక్ష్యంగా మార్గదర్శకత్వం చేయనున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల ప్రజలు పూర్తి వ్యతిరేకతతో ఉన్నారన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందాయని మళ్లీ టిడిపి అధికారంలోకి వస్తే బడుగు, బలహీన,మైనార్టీ వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఓటుతో ప్రభుత్వానికి బుద్ధి చెప్పి బిఆర్ఎస్ ప్రభుత్వాని గద్దె దించే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. కష్టకాలంలో పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన కార్యకర్తలను గుర్తించి అధిష్ఠానం సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడకూడదని, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నాయకత్వంలో కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాల వలన జనజీవనం స్తంభించి, రాష్ట్రం అతలా కుతలమైనా పర్యటించి పరామర్శించని ముఖ్యమంత్రి, మహా రాష్ట్రలో ఏదో వెలగబెడదామని పర్యటించడం సిగ్గుచేటని వ్యాఖ్యానిం చారు. వరద బాధితుల సహాయార్థం ప్రభుత్వం కంటే ముందుగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ స్పందించి బాధితులకు నిత్యావసర వస్తువులు, దుప్పట్లు అందే విధంగా సంఘటన స్థలాలకు తెలుగుదేశం పార్టీ బృందాలను పంపించడం జరిగిందన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం కేసీఆర్ కుట్ర అని, గతంలో ఆర్టీసీ ఉద్యోగులపై తీవ్రస్థాయిలో విమర్శించి ఇప్పుడు విలీనం పేరుతో ప్రేమ ఒలకపోస్తున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆర్టీసీ ఆస్తులు 50 వేల కోట్లు ఉన్నందున వాటిని కొల్ల కొట్టాలని దుర్మార్గపు ఆలోచనలతో మరోసారి ఆర్టిసి ఉద్యోగులను వంచించడానికి కెసిఆర్ పథక రచన చేస్తున్నారని ఆరోపించారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ తప్పనిసరి



- టి యు డబ్ల్యూ జే (ఐజేయు)జగిత్యాల జిల్లా సహాయ కార్యదర్శి దాసం కిషన్.

మెట్‌పల్లి, ఆగష్టు 2, (మనం న్యూస్): వర్కింగ్ జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ తప్పనిసరని టియుడబ్ల్యూజే (ఐజేయు) వర్కింగ్ జర్నలిస్ట్ జగిత్యాల జిల్లా సహాయ కార్యదర్శి దాసం కిషన్,మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షులు ఆగ సురేష్‌లు అన్నారు. జర్నలిస్ట్ కుటుంబాల భరోసా కోసం ఇన్సూరెన్స్ పాలసీ ఉపయోగం పడుతుందని టి యు డబ్ల్యూ జే ఐజేయు మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు ఆగ సురేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చేయించిన 40 పోస్టల్ ఇన్సూరెన్స్ పాలసీ బాండ్ పేపర్లను సభ్యులకు పంపిణీ చేశారు. జర్నలిస్టులు విధినిర్వహణలో రాత్రి పగలు అని తేడా లేకుండా ఆయా ప్రాంతాలకు వెళుతుంటారని అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు ఇన్సూరెన్స్ పాలసీ బాసటగా నిలుస్తుందని ఉద్దేశంతో ప్రెస్ క్లబ్ సభ్యులకు ఇన్సూరెన్స్ పాలసీ చేయించడం జరిగిందని అన్నారు. జర్నలిస్టులకు మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి భూరం సంజీవ్, ఉపాధ్యక్షులు మాసుల ప్రవీణ్, మహ్మద్ అజీమ్, సంయుక్త కార్యదర్శులు జంగం విజయ్, తరి రాజశేఖర్, కోశాధికారి అలల రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆదిల్ పాషా, కార్యవర్గ సభ్యులు మాదాస్తు రాజేష్, జోరిగే శ్రీనివాస్, ఎస్కే రఫీ ఉల్లా, గంట రామ్మోహన్ రావు, ఎస్ కే సాజిద్, హుస్సేన్ సోహెల్, ఎండి అఫ్రోజ్, మహేందర్, కుర్ర రాజేందర్, సబ్బుద్దీన్, మసూద్, డికొండ మురళి, ఎండి హైమద్, యానం రాకేష్, ఎండి సాజిద్, దాసరి కుమారస్వామి, మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం...

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ఆగష్టు 2, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని రైతన్నలు రాజులుగా అభివృద్ధి చెందాలని దృఢ సంకల్పంతో ముఖ్య మంత్రి కేసీఆర్ అనేక రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం పాలకుర్తి మండల పరిధిలోని పుట్నూరు గ్రామంలో శ్రీ జననీ మహిళా స్వశక్తి పొదుపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వ్యవసాయ పనిముట్లు, యంత్ర అద్దె కేంద్రంతో పాటు గెదేలకు టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ రామగుండం నియోజకవర్గంలో ఒక నూతన ఒరవడి ప్రారంభమవ్వటం చాలా సంతోషమని అన్నారు. ఈ కేంద్రం ఏర్పాటు కావడంతో రైతులకు కూలీల కొరతనుంచి విముక్తి పొందుతారని,శ్రమ, సమయం వృధా కాకుండా ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రైతు సంక్షేమ దిశగా కెసిఆర్ పాలన కొనసాగుతుందన్నారు. ఇందులో భాగంగా పెట్టుబడి, విద్యుత్తు, ఎరువులు, సాగునీరు అందిస్తూ రైతు సంక్షేమానికి వెన్నుదనుగా కేసీఆర్ నిలిచారని తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాలు వినూత్న ఆలోచనలతో 10 లక్షల రూపాయలతో వ్యవసాయ పనిముట్లు అద్దె కేంద్రం ఏర్పాటు చేశారని, రైతులందరూ ఈ కేంద్రమును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల ఎంపీపీ వాల్వ అనసూయ రాంరెడ్డి,వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, సర్పంచ్ రావుల శారదా సాగర్, నాయకులు అల్లం రాజన్న, మదన్ మెహన్ రావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆసిఫాబాద్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ సురేష్ కుమార్



కొమురంభీం ఆసిఫాబాద్, ఆగస్టు 2 (మనం న్యూస్): ఆసిఫాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్‌ను బుధవారం ఎస్పీ కె.సురేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో కేసులకు సంబంధించిన ఫైళ్లను, పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను పరిశీ లించారు. తదుపరి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాది దారులతో మర్యాదపూర్వకంగా ఉంటూ వారి సమస్యలను ఓపికతో విని పరిష్కరించాలని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల మధ్యే ఉంటూ పోలీసు స్టేషన్ లో పని చేస్తున్న పోలీసుల పాత్రే కీలకంగా ఉంటుందని తెలిపారు. పోలీసు స్టేషన్ పరిధిలోని ప్రతి గ్రామం గురించి అవగాహన కలిగి ఉండాలని, ప్రజలతో మమేకమై, ప్రజలకు మరింత చేరువ కావాలని తెలిపారు. నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గస్తీ వాహనాలను నిరంతరం గస్తీలో తిప్పాలని, బీట్లు, పెట్రోలింగ్ సక్రమంగా నిర్వహిం చాలని అన్నారు. స్టేషన్ రికార్డులను, పరిసరాలను, శుభ్రంగా ఉంచాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క విధి విధానాల గురించి సూచించే 5 ఎస్ విధానాన్ని పోలీస్ స్టేషన్ లో అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ సిఐ సురేష్, ఎస్ఐలు ప్రవీణ్, మహేందర్ , రాజేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

## కులసంఘాల్లో చైతన్యం తీసుకురావాలి

- ఎమ్మెల్యే ఆత్రం సక్కు



కొమురంభీం ఆసిఫాబాద్, ఆగష్టు 2 (మనం న్యూస్): కుల సంఘాల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. ఈనెల 6న జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లి గార్డెన్ లో నిర్వహించనున్న పద్మశాలి సంఘం జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ ఆహ్వాన పత్రికను పద్మశాలీ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం సక్కు మాట్లాడుతూ సంఘం అంటే అందరిని సంఘటితం చేయడంతో పాటు కులకట్టుబాట్లను భావిత రాలకు తెలిసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వాంకిడి ప్రాంతంలో పుట్టిన కొండ లక్ష్మణ్ బాపు తెలంగాణ ప్రాంత ప్రజల ఆకాంక్ష కోసం పోరాటం చేసిన మహనీయుడి వర్గం చాల గొప్పదన్నారు. అనంతరం డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావుకు సంఘం నాయకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు గుండా శంకర్, ఉమ్మడి జిల్లా మహిళా సంఘం మాజీ అధ్యక్షురాలు ఇరుకుల్లా మంగ, మండల అధ్యక్ష, కార్యదర్శులు కోమటిపల్లి లింగయ్య, అల్లే శ్రీకాంత్, పట్టణ ప్రధానకార్యదర్శి బొద్దున చందు, యువజన సంఘం అధ్యక్షుడు జంజిరాల సంజీవ్, మహిళా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రంపల్లి విజయ, చెన్నూరి సునీత నాయకులు అనుమాండ్ల శ్రీకాంత్, చిప్ప సురేష్, శైలేందర్, పోన్న తిరుపతి. వనం మధుకర్, తేలి మోహన్, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వరద నష్ట పనులను చేపట్టేందుకు సమగ్ర నివేదికలు అందించాలి

- మంత్రి సత్యవతి రాథోడ్



మహబూబాబాద్, ఆగస్టు 2, (మనం ప్రతినిధి): భారీ వర్షాల వరదలకు జరిగిన నష్టాన్ని అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి పనులు చేపట్టేందుకు సమగ్ర నివేదికలు అందించాలని రాష్ట్ర గిరిజన సంక్షేమం, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆదేశించారు. బుధవారం ఐ.డి.ఓ.సి.లోని స్టేట్ ఛాంబర్లో భారీ వర్షాల వలన జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ శశాంక, జడ్పి చైర్మన్ ఆంగోత్ బిందు, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యే బాణోత్ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డిలతో కలిసి మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. ఇటీవల కురిసిన భారీ వర్షాల కు వాగులు వంకలు, పొంగిపొర్లిపోవడం నదులు ఉధృతంగా ప్రవహించి వ్యవసాయం రహదారులు విద్యుత్తు శాఖలకు జరిగిన నష్టాన్ని సరి చేసుకునేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ నివేదికలను రూపొందించాలన్నారు. నివేదికలు రెండు రకాలుగా అందించాలన్నారు మొదటిది తాత్కాలిక పనులకు రెండవది శాశ్వత పనులకు చేపట్టేందుకని తెలియ చెప్పారు.వరదల వలన సంభవించిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్ లో పునరావృతం కాకుండా ప్రణాళికపరంగా నివేదికలు రూపొందించాలన్నారు. 1989లో ఇంతటి వరద బీభత్సాన్ని ప్రత్యక్షంగా చూసామని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ... భారీ వర్షాలకు జిల్లాలో అపార నష్టం వాటిల్లిందన్నారు. సుమారు 60 రహదారులు దెబ్బతిన్నాయన్నారు అందులో 35 రోడ్లు భవనాల శాఖవి కాగా మరో 20 పంచాయతీరాజ్ శాఖవి ఉన్నాయని ఐదు గిరిజన సంక్షేమ శాఖ కింద ఉన్నాయన్నారు. 193 ఇండ్లు పాక్షికంగా నష్టం కలిగించగా 27 ఇల్లు పూర్తిగా కూలిపోయాయన్నారు 5 వేల ఎకరాలు వరద ముంపుకు గురికాగా అందులో మూడున్నర వేల ఎకరాలు ఇసు కమేట వేసినట్లు వివరించారు. మొత్తంగా 40 కోట్ల రూపాయల నష్టం వాటిల్లినట్లు చెప్పారు. తెగిపోయిన రహదారులను పునరుద్ధరించామని 24 రహదారులకు మరమ్మతులు చేపట్టామన్నారు. 1590 చెరువులలో కేవలం 6 చెరువులు మాత్రమే నిండలేదని మిగిలిన అన్ని చెరువులు పూరిగా నిండాయన్నారు. విద్యుత్ శాఖ పరంగా 700 పోల్స్ 94 డిటిఆర్ కండక్టర్స్ వైర్స్ దెబ్బ తిన్నట్లు చెప్పారు.వరదలకు ఇబ్బందులు పడుతున్న వారికి 13 పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసి 400 మందికి రక్షణ భోజనం వసతి కల్పించామన్నారు. కేసముద్రం మండలం అర్పణ పల్లి గార్ల రాంపూర్ సీతారాం తండా గున్నేపల్లి గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి అన్నారు మున్సిపాలిటీలో ధర్మన్న కాలనీ కూడా వరదకు గురైందని పెద్ద వంగర మండలం పోచంపల్లి లో ఇద్దరు మృతి చెందినట్లుగా మంత్రికి వివరించారు.సర్పంచులు సహకరించినట్లు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆరు నెలలు దాటిన గర్భిణీ స్త్రీలను ముందుగానే ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలకు తరలించినట్లు తెలియజేస్తూ వారిలో కొంతమంది ప్రసవించినట్లు తెలియచెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న దొరవారి తిమ్మాపూర్ గ్రామానికి ముందుగానే బఫర్ స్టాకు ఏర్పాటు చేసినందున ఇబ్బందులు లేవన్నారు. ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ. ముందుగా రైతులకు ఇబ్బందులు కలగకుండా ఇసుక మేటలు తొలగించాలని వ్యవసాయ సేద్యానికి అనువుగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు .వరదలకు గురైన బంధంకుంట గురించి ప్రస్తావిస్తూ ఇండ్లల్లోకి నీళ్లు వచ్చాయని లోతట్టు ప్రాంతాలలో ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వరాదన్నారు. పట్టణ అభివృద్ధి కొరకు మాస్టర్ ప్లాన్ రూపొందించాలన్నారు డ్రైన్స్ , రోడ్స్ కు పక్కా ప్రణాళిక ఉండాలన్నారు.మహబూబాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ భావితరాలు వరదలకు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు.విద్యుత్ శాఖ పనితీరు సమర్ధవంతంగా ఉందని పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. జిల్లాలో జరిగిన వరద నష్టం పై నివేదికలు ప్రజాప్రతినిధులకు అందించాలన్నారు. వరద నష్టం పనులతో సమయం నిధులు వృధా అవుతున్నాయని పట్టణాన్ని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేపట్టేందుకు మాస్టర్ ప్లాన్ అవసరమన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ ఆంగోత్ బిందు మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ దడవాయిలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి



మహబూబాబాద్, ఆగస్టు 02 (మనం న్యూస్) : జాతీయ మార్కెట్ ధడవాయి కార్మికులను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని వాయిస్ సంఘం రాష్ట్ర కోశాధికారి సరసాని సురేందర్ రెడ్డి కోరారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మంత్రి సత్యవతి రాథోడ్ క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ 2013 తెలంగాణ ఉద్యమం నిర్వహిస్తుండగా వరంగల్లో జరిగిన ఉద్యమంలో కీలక పాత్ర పోషించి పాల్గొన్నమన్నారు. దాడువాయిలను మార్కెట్లో నిరంతరం సేవలందిస్తున్న దడ్వాయిలు నల్గొతరగతి ఉద్యోగులకు అర్హులన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చారు కానీ ఇంతవరకు నెరవేర్చనందున రాష్ట్ర సంఘము నిర్ణయం ప్రకారం ఆయా మార్కెట్ పరిధిలోని మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చి అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావన చేయాలని డిమాండ్ చేశారు. మా ఈ చిరుకోరికను నెరవేరేలా చూడాలని వేడు కొంటున్నామన్నారు. జరిగింది స్పందిచక పోతే రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు పోరాటం ఉధృతం చేస్తామని అవసరం ఐతే అసెంబ్లీ ముట్టడి కూడా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మార్కెట్ సంఘ కార్యదర్శి ఉప్పలయ్య, జనార్దన్, బెల్లి రాజు పాల్గొన్నారు.

## పట్టాల పంపిణీలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలి

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి. సక్రు




గార్ల, ఆగస్టు 2(మనం న్యూస్): గార్ల మండలంలోని పుల్లూరు రెవెన్యూ పరిధిలో గల చిన్న బంజారా తండా కట్టుకుంటా తండాలకు చెందిన గిరిజనులు వాళ్ల తాతలు ముత్తాతలు నుండి సాగు చేసుకున్నటువంటి భూమికి పట్టాలు ఇవ్వకుండా నానా ఇబ్బందులు పెడుతున్నారని కొందరికి పట్టాలు ఇచ్చి మరికొందరు పైకం ఇవ్వకపోవడంతో అర్హులైనప్పటికీ వారికి గత 12 సంవత్సరాల నుండి పట్టాలు ఇవ్వకపోవడం కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం విచారకరమని తక్షణమే వారికి పట్టాలు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జిసక్రు అధికారులను కోరారు. బుధవారంనాడుగిరి జనులు సాగు చేసుకుంటున్నా పుల్లూరు గ్రామపంచాయతీకి చెందిన గిరిజనులకు పట్టాలు ఇవ్వాలంటూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి ఆధ్వర్యంలో గార్ల పట్టణంలో ప్రదర్శన నిర్వహించి అనంతరం గార్ల తహసిల్దార్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సక్రు మాట్లాడుతూ పుల్లూరు రెవెన్యూ పరిధిలో దాదాపు 12 వందల ఎకరాలు సాగు చేస్తున్నటువంటి భూమికి 11 వందల ఎకరాలు పైచిలుకు పట్టాలు ఇచ్చి మిగతా 95 ఎకరాలకు అధికారులు పట్టాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన వాపోయారు. ఆ 95 ఎకరాలకు పట్టాలు ఇచ్చి సాగు చేస్తున్నటువంటి గిరిజలకు హక్కు పత్రాలు కల్పించాలని లేనియెడల అధికారుల అవినీతి అక్రమాలపై దశలవారీగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు సూత్ర మనోహర్, మట్టపల్లి వీరభద్రం, వాంకుడోత్ సక్రు, చిరుమర్తి సర్వయ్య, రైతులు పంచిరామ్ ,తరుణ్, మోతిలాల్, వీరు ,రమేష్ సక్రు ,బాలు, సంతులాల్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది ఆరోగ్యానికే ప్రథమ ప్రాధాన్యత

- మహబూబాబాద్ ఎస్పీ శరత్ చంద్ర పవార్



మహబూబాబాద్, ఆగస్టు 02, (మనం ప్రతినిధి): నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ అధికారులు సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించవద్దని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. పోలీస్ అధికారుల సిబ్బంది ఆరోగ్య పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవ తో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మహబూబాబాద్, కిమ్స్ హాస్పిటల్ ఖమ్మం, ప్రభుత్వ ఆసుపత్రి మహబూబాబాద్ వారి సౌజన్యంతో పట్టణంలోని ఏబి ఫంక్షన్ హాల్ లో బుధవారంనాడు మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ క్యాంప్‌కు ఎస్పీ ముఖ్య అతిధిగా హాజరై పోలీస్ సిబ్బంది వైద్య పరీక్షలు పరిశీలించారు. ఈ వైద్య శిబిరంలో అధికారులకు సిబ్బందికి బ్లడ్ షుగర్ పరిక్షలు ఈ.సి.జి 2 డీకో బిఎమ్ ఐ (బాడీ మాస్ ఇండెక్స్ ) పరీక్షలు నిపుణులైన వైద్యులతో నిర్వహించడంతో పాటు సిబ్బందికి వైద్యులు తగు సూచనలు సలహాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది ఆరోగ్యమే మా ప్రథమ ప్రాధాన్యత అని, పోలీసులు రాత్రింబవళ్లు పని చేయడంతో పాటు ప్రతిరోజు ఎన్నో ఆటంకాలు ఎదుర్కొంటూ అధిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని సిబ్బందికి మద్దతుగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపులు మానసిక ఉల్లసానికి క్రీడలు నిరహిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యమే గొప్ప సంపద అని పౌరులకు నిష్కళంకమైన సేవలను అందించడంలో ప్రతి పోలీసు జీవితంలో ఆరోగ్యం ఎలా కీలక పాత్ర పోషిస్తుందో వివరించారు.పోలీసులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్యుల సలహాలను పాటించాలని సిబ్బందిని ఆదేశించారు.ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక వ్యాయామం యోగ వంటివి మన దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని అన్నారు.ప్రస్తుత సమాజంలో ఎంతో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో కలవని ప్రత్యేకంగా మనకు అందుబాటులోగల ఆరోగ్య భద్రత సద్వినియోగం చేసుకోవాలని 40 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు ప్రతి మూడు నెలలకు ఒకసారైనా ఆరోగ్యం కోసం డాక్టర్లను సంప్రదించి మందులు వాడే దాని కంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిదని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వైద్య శిబిరానికి వచ్చి తమ సేవలు అందించిన హాస్పిటల్ యాజమాన్యానికి డాక్టర్స్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డిఎస్పీ తీర్థాల సత్యనారాయణ, ఐఎంఏటీమ్ మహబూబాబాద్ అధ్యక్షులు డాక్టర్ బీ.మదుసూదనరావు, కార్యదర్శి డాక్టర్ బి.జగదీశ్వర్, కోశాధికారి ఎస్.సురేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మరియు జిల్లా వ్యతిరేక క్యాకరీ సభ్యులు డా. జె.ప్రమోద్ రెడ్డి,డా. అనిల్ గుప్తా,.డా. సిహెచ్.దేవి రెడ్డి,డాక్టర్ కోమల్,డా. బి. రూప్ లాల్ సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు,కిమ్స్ హాస్పిటల్ టీమ్- ఖమ్మం డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి (సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్),డాక్టర్ ఎం.శ్రీకాంత్ కార్డియాలజిస్ట్, డాక్టర్ ఎం.ప్రసాద్ (కార్డియాలజిస్ట్)మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ డాక్టర్ బి.శ్రీనివాస్ హాస్పిటల్ సూపరింటెండెంట్ వైద్యుల బృందం,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- వరదలకు దెబ్బతిన్న పొలాలకు నష్టపరిహారం చెల్లించాలి
- కలెక్టర్ శశాంకకి వినతి పత్రం అందజేసిన ఏఐకేఎంఎస్ నాయకులు



మహబూబాబాద్, ఆగస్టు 02, (మనం ప్రతినిధి): అల్పపీడన ద్రోణి నైరుతి రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా గత వారం కురిసిన వర్షాల తుఫాను బీభత్సవ వలన మహబూబాబాద్ జిల్లాలో ముఖ్యంగా ఏజెన్సీ గిరిజన ప్రాంతాలలో రైతులకు ప్రజలకు అపార నష్టం కలిగించిందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ శశాంకకి బుధవారంనాడు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలతో చెరువులు కుంటలు నిండినప్పటికీ చెరువు పారక కాలువలు సరిగా లేకపోవడం పలుచోట్ల పంట కాలువలకు గండ్లు పడడంతో పాటు వాగులు వంకలు పొంగి రోడ్లు ధ్వంసమయాయని వాగులు వంకలు పొంగడంతో వరి నార్లు పంట పొలాలు పత్తి తదితర పంట చేలు నీట మునగడమే కాకుండా ఆ పొలాల్లో చేలలో చెత్తాచెదారం వండ్రు బట్టి ఇసుక మేట వేయడంతో పంటలు తిరిగి ఆ భూముల్లో సాగు చేసే అవకాశం కానురాక చిన్న సన్నకారు రైతులు అప్పులు చేసి తలలు పట్టుకుని కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. దాదాపు మూడు రోజులపాటు వాగులు వంకలు చెక్ డాములు పొంగడంతో రవాణా సంభవించి పోవడమే కాకుండా పలు గ్రామాల్లో పేదలు నివసించే ఇల్లు నేల మట్టమై రోడ్డున పడి ప్రజలు బిక్కు బిక్కు మంటు జీవనం సాగిస్తున్నారని అన్నారు. గత సంవత్సరం వర్షాల సమయాలలో అధికార యంత్రాంగం చెరువులు కుంటలు చెక్ డాంలు రోడ్లు పంట కాలవల మరుమతులు చేయవలసిన అవసరాన్ని గుర్తించి నివేదికలు తయారుచేసుకునే దిశగా చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీ ఈ సంవత్సరం సైతం గత సంవత్సరం జరిగిన తీరుగానే మళ్లీ నష్టం వాటిల్లిందన్నారు. ప్రజలకు రైతులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు కాకపోవడంతో హామీలు నీటి మూటలుగానే మిగలడంతో తుఫాను వరదనీటి తాకిడికి ఈ సంవత్సరం సైతం జిల్లాల్లో జనజీవన వ్యవస్థ అల్లాకుతులమైందని అధికారులుప్రజాప్రతినిధులు గత సంవత్సరం ఇచ్చిన హామీలు మార్చినందునే ఈ దుస్థితి నెలకొందని వాపోయారు. ప్రస్తుతం తుఫాను వర్ష బీభత్సంకు సంబంధించి మా ప్రతినిధి వర్గం పర్యటించి పరిశీలించి గుర్తించిన మేర కు ఈ అంశాలను తక్షణమే పరిగణంలోకి తీసుకొని సత్వరమే పరిష్కరిం చాలని కోరురా. గార్ల మండలంలో గార్ల రాంపురం గ్రామాల మధ్య ప్రా ణాంతకంగా మారిన చిరకాల డిమాండ్ అయినా పాకాల చెక్ డాంపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం గావించాలని గతంలో ప్రభుత్వ పాలకులు ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీ మేరకు బయ్యారం పెద్ద చెరువును మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా లేదా సీతారాం ప్రాజెక్టుతో అనుసంధాన గావించి రిజర్వాయర్గా మార్చాలని బయ్యారం పెద్ద చెరువు తూములు కాలువలకు యుద్ధ ప్రతిపాదకన మరమ్మతులు గావించాలని జిల్లాలో ఇల్లు కూలిపోయి నిరాశ్రయులైన పేదలందరికీ గ్రామాల వారీగా నివేదిక తెప్పించుకొని వారికి తక్షణం ఆర్థిక సహాయం ఆవాసం కల్పించి వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లుకేటాయించాలని వాగులు వంకలు ఉప్పొంగి పంటలు మునిగిపోయి వరదల కారణంగా పంటలు మునిగిపోయి చెత్త ఒండ్రు పట్టి మేటవేసి పంట నష్టపోయిన రైతులను ఆదుకొని వారికి నష్ట పరిహారం చెల్లించడం తోపాటు ప్రత్నియంసాగు కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కొత్త రుణాలు మంజూరు చేస్తూ పాత రుణాలు రద్దు చేయాలని వర్ష ఉధృతి కారణంగా కొట్టుకుపోయిన రోడ్లు గుంతలు పడి ధ్వంసమైన రోడ్లును వెంటనే మరమ్మతులు చేపట్టాలని పంట నష్టపోయిన రైతు లకు పరిహారంతో పాటు ఉచితంగా విత్తనాలు ఎరువు లతో పాటు నిత్య వసర సరుకులి అందించి ఆయా కుటుంబాలను ఆదు కోవాలనే తదితర డిమాండ్లతో జిల్లా కలెక్టర్‌కి అఖిల భారత రైతుకుల సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గం కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లతోపాటు జిల్లా ప్రధాన కార్యదర్శి జి సక్రు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె బాబు, కోశాధికారి ఆళ్లకుంట సాయిలు, నాయకులునున్న ఉపేందర్, జెబిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు బీఆర్ఎస్ అండ

- బాధిత కుటుంబానికి రూ.2లక్షల చెక్కు అందజేత
- ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు



మరిపెడ, ఆగస్టు 02, (మనం న్యూస్): బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు అండగా ఉంటుందని, ఆపద సమయంలో చేదోడువాదోడుగా నిలుస్తుందని మరిపెడ ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు అన్నారు. బుధవారం ఆమె మరిపెడ మండలం ధర్మారం లచ్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని సోమ్లు తండకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గుగులోతు సూర్య ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబానికి పార్టీ నుంచి రూ.2లక్షల బీమా చెక్కు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చనిపోయిన సూర్య బీఆర్ఎస్ సభ్యత్వం కలిగి ఉండడంతో ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్, జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు ల కృషితో పార్టీ సమూహ ప్రమాద బీమా నుంచి మంజూరైన రూ.2 లక్షల చెక్కును అందిచినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి సభ్యుడి కుటుంబానికి నేనున్నానంటూ సీఎం కేసీఆర్ భరోసాగా నిలిచి వారి కుటుం బాలకు ఆర్థికసాయం అందించేందుకు శ్రీకారం చుట్టారన్నారు. దీనివల్ల ఆ కుటుంబాలకు ఎంతో కొంత పార్టీ ద్వారా ఆర్థికసాయం అందుతుందన్నారు. అంతే కాకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్నీ రాష్ట్రంలో ప్రజల ముంగిటకు తీసుకెళ్లిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుగులోతు వెంకన్న, లచ్య తండ సర్పంచ్ బిక్కు నాయక్ బీఆర్ఎస్ నాయకులు గుగులోతు లక్పతి పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు బలం



మరిపెడ, ఆగస్టు 02 (మనం న్యూస్): తల్లి పాలు బిడ్డకు అత్యంత శ్రేయస్కరం, బలవర్ధకమని ఐసీడీఎస్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్ వెరమరెడ్డి వసుమతి అన్నారు. బుధవారం వారు తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మరిపెడ మండలంలోని దేశ్య తండా అంగన్వాడి కేంద్రంలో గర్భిణులను ఆహ్వానించి పుష్పగుచ్చాలు అందజేసినట్లు మాట్లాడారు. తల్లిపాలు బిడ్డకు బలవర్ధకమైన అని అనేక వ్యాధులు రాకుండా వ్యాధినిరోధక శక్తిని పెంపొందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తల్లి, పిల్లల శ్రేయస్సుదృష్ట అంగన్వాడి కేంద్రాల్లో బలవర్ధకమైనటువంటి పాలు పప్పు, గుడ్లుతో కూడినటువంటి సమతల ఆహారం అందిస్తున్నారన్నారు. గర్భిణులు మూడు సంవత్సరాల వయ సున్న పిల్లలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా ఇప్పించాలి

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. బి.హరీష్ రాజ్



మహబూబాబాద్, ఆగస్టు 2 (మనం ప్రతినిధి): జూలై 20వ తేదీన నిర్వహించవలసిన వార్మింగ్ మాత్రల పంపిణీ కార్యక్రమం భారీ వర్షాల కారణంగా వాయిదా పడిందని, గురువారంనుండి ఇవ్వడం జరుగుతుందని, జాతీయనులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 1-19 సంవత్సరాల వయస్సు గల 1,76,106 పిల్లలకు డీ వార్మింగ్ మాత్రలను (అల్బెండజోల్ ) ఇవ్వడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బిహరీష్ రాజ్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందు కోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అన్ని ఏర్పాట్లను వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్లు సిబ్బంది మహిళా శిశు సంక్షేమ శాఖ విద్యా శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ మెప్మా అన్ని సంక్షేమ హాస్టల్స్ కళాశాలల అధికారులు ఇతర సంభోదిత అధికారుల సహకారంతో చేయడం జరిగిందని అన్నారు. ఆగస్టు 3 వ తేదిన అంగన్వాడీ కేంద్రాలు, ప్రభు త్వ, ప్రైవేట్ పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలల్లో 1-19 స ల పిల్లలకు భోజన అనంతరం చేతుల పరిశుభ్రతపై అవగాహన కలిగించి అల్బెండజోల్ మాత్రలు తప్పక ఇప్పించాలనికోరారు. ఈ మాత్రలను అక్కడే మింగించాలని ఇంటికి ఇవ్వకూడదన్నారు. ఈ మాత్రల వలన ఎటువంటి అపాయంగాని సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని ఒకటి నుంచి రెండు సంవత్సరాల పిల్లలకు అఫ్ టాబ్లెట్స్ పొడిచేసి, 2 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఫుల్ టాబ్లెట్ మింగించాలని కోరడం జరిగింది. 3వ తేదీన వేసుకోని పిల్లలకి ఈ నెల 10 వ తేదీన మాపప్ రౌండ్లో వేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ఎవరెస్టు అధిరోహించాలన్నది లక్ష్యం

- ప్రభుత్వ అండ కోసం ఎదురు చూపులు
- పర్వాతారోహకుడు భూక్య యశ్వంత్ నాయక్

మరిపెడ, ఆగస్టు 02(మనం న్యూస్): ప్రపంచంలోని ఎన్నో పర్వతాలు ఎక్కానని, అత్యంత ఎత్తైన పర్వతం ఎవరెస్ట్ ఎక్కడం తన లక్ష్యమని, అందుకోసం ప్రభుత్వం తోడ్పాటు అందించాలని పర్వాతారోహకుడు భూక్య యశ్వంత్ నాయక్ కోరారు. బుధవారం ఆయన మరిపెడ మండలంలోని భూక్య తండాలో స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రపంచంలోనే అతి ఎత్తైన శిఖరం మౌంట్ ఎవరెస్టు ఎక్కాలన్నది తన కోరికని, అందుకోసం రూ.40లక్షలు ఖర్చవుతుందన్నారు. ఇప్పటికే పలు కంపెనీల వారు, ప్రజా ప్రతినిధులు కొంత మేర సాయం చేయగా ప్రభుత్వం కూడా తనకు అండగా నిలవాలని కోరారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ స్పందించి తనకు చేయూత నివ్వాలని కోరారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు భూక్య తండా ఎంపీటీసీ భూక్య జ్యోతి, భూక్య రామ్మూర్తి ఉన్నారు.

# ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులే కీలకం

- శిక్షణా శిబిరంలో కలెక్టర్ విపి గౌతమ్




ఖమ్మం, ఆగస్టు 2 (మనం బ్యూరో) : ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులది కీలకపాత్ర అని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బధవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులకు కలెక్టర్ మొదటి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలకు నాలుగు నెలల ముందుగా సెక్టార్ అధికారుల నియామకం చేసి, వారికి శిక్షణ ఇవ్వాలని ఎన్నికల సంఘం మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. సెక్టార్ అధికారులు రిటర్నింగ్ అధికారులకు కేటాయించబడతారన్నారు. సెక్టార్ అధికారులు, రిటర్నింగ్ అధికారికి క్షేత్ర స్థాయిలో కళ్ళు, చెవుల వాటి వారన్నారు. ఒక్కో రిటర్నింగ్ అధికారి క్రింద 20 నుండి 30 సెక్టార్లు వుంటాయని, ఒక్కో సెక్టార్ అధికారికి 10 నుండి 20 పోలింగ్ కేంద్రాల పరిధి ఉంటుందని అన్నారు. సెక్టార్ అధికారులకు ఎన్నికల సమయంలో మెజిస్టీరియల్ అధికారాలు ఇస్తారన్నారు. సెక్టార్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించాలని వసతులు, ఓటర్లకు అనుకూలతలు పరిశీలించాలని అన్నారు. తమ పరిధిలోని ప్రాంతంలో సోషల్, కమ్యూనిటీ, పొలిటికల్, లా అండ్ ఆర్డర్ పరిస్థితులు ఎలా ఉన్నాయో చూడాలన్నారు. బూత్ లెవల్ అధికారులు, తహసీల్దార్, ఎంపిడివో, ఎస్హెచ్ఓలను పరిచయం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో రాజకీయ పక్షాలతో సమావేశం నిర్వహించి, సమస్యలు చర్చించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఎంతో ముఖ్యమని, ఎన్నికలకు ఎలక్టోరల్, ఇవిఎం, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ సిబ్బంది కీలకమని కలెక్టర్ అన్నారు. ప్రతి ఎన్నికలు క్రొత్తగానే చూడాలని, ఏ దశలో ఎటువంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వకూడదని, ప్రతి దశను సీరియస్‌గా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియ, ఇవిఎంల నిర్వహణపై సెక్టార్ అధికారులకు అవగాహన కల్పించి, ఇవిఎంలపై హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, మధుసూదన్ నాయక్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభి, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

## తల్లి పాలు పిల్లలకు అమృతం

- కార్పొరేటర్ బుర్రి వెంకట్ కుమార్



ఖమ్మం కార్పొరేషన్, ఆగష్టు 2(మనం న్యూస్) : పిల్లలకు తల్లి పాలు అమృతమని 52వ డివిజన్ కార్పొరేటర్ బుర్రి వెంకట్ కుమార్ పేర్కొన్నారు. యన్.ఎస్.టి. రోడ్‌లోని అంగన్ వాడి సెంటర్లో ఏర్పాటు చేసిన రొటీన్ వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాస్థానిక కార్పొరేటర్ బుర్రి వెంకట్ కుమార్ హాజరై తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మాతృమూర్తులనుద్దేశించి మాట్లాడారు. 7వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలను నిర్వహిస్తున్న సంధర్భంగా ప్రసవం అయిన తల్లులు పుట్టిన పిల్లలకు గంటలోపు వెంటనే ముర్రుపాలు తాగించాలని, 6 నెలల వరకు కేవలం తల్లి పాలనే ఇవ్వాలని సూచించారు. తల్లి పాలు తాగిన పిల్లలు ఆరోగ్యంగా వుండి చురుకుగా ఉంటారని, తల్లి పాలవలన పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరిగి వ్యాధులు, ఇన్ఫెక్షన్లు కూడా రావని అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా పాఠశాలలు, ఆరోగ్య ఉపకేంద్రాలు, అంగన్వాడి కేంద్రాల్లో 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా అల్బెన్డజోల్ మాత్రలు ఏ.ఎన్.ఎమ్.ల ఆధ్వర్యంలో వేయించాలని తెలిపారు. అనంతరం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించి పాలిచ్చే తల్లులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ అన్వర్, అంగన్వాడి సూపర్వైజర్ సుధా భవాని, ఏ.ఎన్.ఎం. హేమలత, అంగన్వాడి టీచర్స్ జి.దుర్గ, ఉమ, సుమమాల, రజియా, ఆశ కార్యకర్తల కె. నాగలక్ష్మి, జి. ఝాన్సీ , ఆర్.పి. బి.మమత తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటితరంగా కార్మికులకు కార్మిక చట్టాలను అమలు చేయాలి



ఖమ్మం, ఆగష్టు 2(మనంన్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిమంది అసంఘటిత రంగమే కాకుండా టైల్స్ రంగంలో కూడా వేలాదిమంది కార్మికులు శ్రమ చేస్తూ శ్రమ దోపిడీకి గురవుతున్నారని, వారందరికీ చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని ఆగస్టు 4 తారీఖు నాడు హైదరాబాదులో జరిగే కార్మిక గర్జన సభను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య పిలుపునిచ్చారు. బుధవారం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో టైల్స్ రంగా కార్మికుల జనరల్ బాడీ యూనియన్ అధ్యక్షులు గౌస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ అసంఘటిత రంగంలో ఉన్న వివిధ రంగాల కార్మికులకు కనీస వేతనాల జీవోలు లేక వ్యాపార వర్గాల దయాదాక్షరాలపై ఆధారపడి బతుకుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చి పదేళ్లవుతున్నా 73 జీవో అమలు చేయకుండా బడా పారిశ్రామిక అధిపతివులకు అనుకూలంగా వ్యవహరిస్తుందని వారు ఆరోపించారు. రాష్ట్రంలో టైల్స్ శానిటేషన్ తదితర రంగాల్లో వేలాదిమంది కార్మికులు పనిచేస్తూ అందమైన నిర్మాణాలు చేస్తున్న కార్మికుల జీవితాలకు భద్రత లేదని వారన్నారు. మిషన్ భగీరథ, విద్యుత్తు, మోటారు రంగా వివిధ రంగాల్లో కార్మికులు చాలీచాలని వేతనాలతో తెలంగాణలో కూడా పనిచేస్తున్నారని, ధనిక రాష్ట్రంలో కూడా కార్మికుల స్థితి ఈ విధంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో సంఘటిత అసంఘటిత కార్మికుల హక్కుల వేతనాల సమస్యల సాధనకై ఐఎఫ్‌టియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇందిరా పార్కులో నిర్వహించే కార్మిక గర్జన జయప్రదం చేయాలని కోరారు. ఈ జనరల్ బాడీలో ఐఎఫ్టియు నగర కార్యదర్శి కే శ్రీనివాస్, పెరబోయిన వెంకన్న, హల్తాఫ్, నాగరాజు, యాకూబ్, షరీఫ్, హైమద్, సలీం, జలీల్, శ్రీనివాస్, అఫ్జల్, మిన్ను, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే రేగాకు అంగన్‌వాడీల వినతి



మణుగూరు, ఆగస్టు 2 (మనం న్యూస్): తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు కి అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్లు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ రానున్న అసంబ్లీ సమావేశాల సందర్భంగా సీఎం కెసిఆర్ ను కలిసి ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రమోట్ చేసే అంశం తీసుక వెళ్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఏఐటీయూసీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి అరుణ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ హెల్పర్ లతో శ్రమ దోపిడీ గురి చేస్తూ అదనపు పనులు కేటాయిస్తూ ఇబ్బందులు పాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ.జిల్లా కార్యదర్శి వెర్సుల మల్లికార్జున్ ,అక్కి నరసింహారావు తోట రమేష్ నాయకులు కోరేం శ్రీలత, మడకం అరుణ ,తోడేటి రాజేశ్వరి ,సరోజినీ ,హంసవేణి సాహితీ, మంగతాయారు, పుల్లమ్మ ,కళావతి, పద్మ ,సుశీల రమణ ,శైలజ ,దీప్తి ,నాగమణి పాల్గొన్నారు.

## కొండ చిలువ హల్‌చల్

- పట్టుకున్న అటవీ శాఖ అధికారులు

అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 02(మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం వినాయకపురంలో ఓ కోళ్ల దుకాణంలో బుధవారం ఉదయం ఏడు గంటల సమయంలో ఓ కొండచిలువ ప్రత్యక్షమైంది.. కోళ్ల దుకాణ యజమాని ఉదయం ఏడు గంటలకు తన దుకాణం దగ్గరకు రాగానే కోళ్ల పక్కనే కదులుతూ ఎటు వెళ్లలేని పరిస్థితిలో కొండచిలువ కనిపించింది. ఆ కోళ్ల దుకాణ యజమాని ఇర్ఫాన్ అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకుని కొండచిలువను బయటకు తీసుకొచ్చారు..అప్పటికే కొండ చిలువ రెండు కోళ్లను తినడంతో, ఎటూ కదలలేని స్థితిలో ఉంది. దాని నుండి కోళ్లను కక్కించి సమీప అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. ఈ కొండచిలువను చూడటానికి గ్రామస్తులు భారీ సంఖ్యలో చేరుకున్నారు.

## వర్షాల వలన బొగ్గురవాణా కుంటుపడకుండా చూడాలి

- సింగరేణి ఛైర్మన్ ఎండీ ఎన్ శ్రీధర్
- ఏరియాల జిఎంలతో ఉత్పత్తి సమీక్ష సమావేశం
- రోజుకు 1.90 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి
- 1.95 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపాలి
- అత్యవసర వినియోగం కోసం గ్రౌండ్ స్టాక్ను కొంత ఉంచుకోవాలి
- అవకాశం ఉన్న ఏరియాలో ఎక్కువ ఉత్పత్తి సాధించాలి
- రోజుకు 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి




భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 2 (మనం ప్రతినిధి) : వర్షాలు వల్ల బొగ్గ ఉత్పత్తి నిలిచిపోకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, తెలంగాణ మరియు ఇతర రాష్ట్రాలలో గల థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గ సరఫరాలో ఎటువంటి ఆటంకం లేకుండా ఏరియాల వారీగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.శ్రీధర్ ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన సంస్థ డైరెక్టర్లు, అడ్వైజర్లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో బుధవారం బొగ్గు ఉత్పత్తి, రవాణాపై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. భారీ వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తి కుంటుపడకుండా ఏరియాల్లో తీసుకున్న జాగ్రత్తలను ఆయన సమీక్షించారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో నిలిచిన నీటిని తోడి బయటకు పంపించడానికి ఇంకా అవసరమైతే మరిన్ని పంపులను ముందస్తుగానే ఏర్పాటు చేసుకోవాలని, వర్షం వెలిసిన కొద్ది గంటల్లోనే తిరిగి ఉత్పత్తి ప్రారంభించడానికి సంసిద్ధమై ఉండాలని సూచించారు. ఆగస్టు నెలలో రోజుకు కనీసం 1.90 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 1.95 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపాలని, రోజుకు కనీసం 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని, అందుకు ప్రణాళికబద్ధంగా తగు చర్యలు చేపట్టాలని ఏరియాల జీఎంలను ఆదేశించారు. గ్రౌండ్ స్టాక్ ఉంచుకోవాలి...వర్షాల తీవ్రతలో కూడా థర్మల్ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి నిరాటంకంగా సాగేందుకు సింగరేణి నుంచి బొగ్గు సరఫరా చేయటం కోసం కనీసం ఒక శాతం బొగ్గు అనగా ఐదు లక్షల టన్నుల బొగ్గును స్టాక్‌గా ఉంచుకోవాలని ఆదేశించారు. ఏరియాల వారీగా అవసరమై ఉన్న కొత్త యంత్రాలను తక్షణమే సమకూర్చాలని, ఉత్పత్తికి సంబంధించిన అన్ని సమస్యలని తక్షణమే పరిష్కరించాలని ఆయన డైరెక్టర్ లకు సూచించారు. అన్ని ఏరియాలోని ఓపెన్ కాస్ట్ గనులకు సంబంధించి ఓవర్ బర్డెన్ తొలగింపు కాంట్రాక్టులను ఇప్పటికే ఖరారు చేసి ఉంచామని, ఆయా కాంట్రాక్టర్లతో నిర్దేశిత లక్ష్యాలు మేర ఓవర్ బర్డెన్ తొలగింపుకు ఏరియాల జీఎంలు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఓవర్ బర్డెన్ లక్ష్యాల సాధనలో విఫలమవుతున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని కూడా ఆయన ఆదేశాలు జారీ చేశారు.అడ్రియాల లాంగ్ వాల్ భూగర్భ గనిలో తరచూ సమస్యలు ఉత్పన్నమవుతున్న నేపథ్యంలో శాశ్వత పరిష్కారం దిశగా పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే నిర్దేశిత రోజువారి బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా లక్ష్యాలు సాధించాలని, ఈ ఆర్థిక సంవత్సరం చివరి కల్లా కనీసం 720 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని దాటాలని పిలుపునిచ్చారు. కొత్త గనులను కూడా సకాలంలో ప్రారంభించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన ఏరియా జీయం లను కోరారు. ఈ సమావేశంలో హైదరాబాద్ సింగరేణి భవన్లో ఆయనతో పాటు డైరెక్టర్ ఈ అండ్ ఎండి సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్ వి కె శ్రీనివాస్, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ జి వెంకటేశ్వర్ రెడ్డి, అడ్వైజర్ మైనింగ్ శ్రీ డి ఎన్ ప్రసాద్, అడ్వైజర్ ఫారెస్ట్రీ సురేంద్ర పాండే, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ జె ఆల్విన్, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎం.సురేష్, కార్పొరేట్ జనరల్ మేనేజర్లు జక్కం రమేష్ (సీపీపీ), మల్లెల సుబ్బారావు (ఎంపీ), దేవేందర్ (మార్కెటింగ్), ఎల్వీ సూర్యనారాయణ (సీయంసీ), కొత్తగూడెం నుంచి కార్పొరేటర్ ఉన్నతాధికారులు అన్ని ఏరియా నుంచి ఏరియాలో జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

## వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరిక

- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రేగా



మణుగూరు, ఆగస్టు 2 (మనం న్యూస్) : మండలం లోని గుట్ట మల్లారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరాయి. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు, సంక్షేమ అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచింది అన్నారు.రైతులకు నిరంతర 24 గంటలపాటు ఉచితంగా విద్యుత్తు అందిస్తున్నట్లు తెలిపారు సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నట్లు చెప్పారు పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు.ప్రతి కార్యకర్త కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తూ ముందుకు వెళుతున్నది సీఎం కేసీఆర్ చేపట్టే అభివృద్ధి పథకాలు తెలంగాణ రాష్ట్రంలో పథకాలను ప్రజలు ఎంతో సద్వినియోగం చేసుకుంటున్నారు.దేశంలో ఎక్కడలేని విధంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఒక తెలంగాణ రాష్ట్రంలోని అమలవుతున్నాయని అన్నారు గత ప్రభుత్వాలు అభివృద్ధి గురించి ఆలోచించలేదని తెలంగాణ రాష్ట్ర నేర్పడిన తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి అన్నారు .పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు చనిపోతే వారి కుటుంబాలకు అండగా నిలిచేందుకు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉన్న ప్రతి కుటుంబానికి రెండు లక్షల బీమా సౌకర్యం కల్పించామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ పాలనలో అన్ని గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయన్నారు, ప్రజల ఆకాంక్ష మేరకు తమ పాలన సాగిస్తున్నమని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకల సౌకర్యాలు కల్పిసున్నామన్నారు.

## దళితులందరికీ దళితబంధు ఇవ్వాలి

- ఇల్లందు ఎంఎల్ఏకు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ వినతి



ఇల్లందు, ఆగష్టు2(మనం న్యూస్) : దళిత బంధు పథకాన్ని ఇల్లందు నియోజకవర్గంలో దళితులందరికీ వర్తింపచేయాలని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎంఎల్ఏ హరిప్రియ నాయక్‌కు మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ, జిల్లా అధ్యక్షులు దుపెల్లి శ్రీను మాదిగ వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా జిల్లా అధికార ప్రతినిధి సక్కుర్తి కోటేశ్వరావు మాదిగ, జిల్లా ప్రచార కార్యదర్శి కనకపుడి వీరస్వామి మాదిగ, ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ కోండ్రు సురేష్ మాదిగ, స్టూడెంట్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొండపల్లి మధు, నాయకులు బాబు రావు మాదిగ, కొమ్ము రామారావు మాదిగ, మునగలేటి శ్రీను మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు



వైరా రూరల్, ఆగష్టు 2(మనం న్యూస్) : వైరా పశు వైద్యశాల పరిధిలోని బ్రాహ్మణ పల్లి, వైరా లోని తెల్ల పశువులకు, నల్ల పశువులకు బుధవారం గాలి కుంటూ టీకాలు వేసి, నట్టల నివారణ మందులు ఇచ్చినట్లు మండల పశువైద్యాధికారి ఎంరాకేష్ కుమార్ తెలిపారు. 21 తెల్ల పశువులకు, 440 నల్ల పశువులకు టీకాలు వేసి నట్టల నివారణ మందులు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఈవో సురేష్, రామారావు, రామలింగేశ్వర స్వామి, ఎల్ ఎస్ ఏ రాము, వి ఏ ప్రకాష్ బాబు, ఓ ఎస్ రామాకుమారి, ఓఎస్ రాకేష్, ఓఎస్ ప్రసాదు, గోపాల్ మిత్రులు బి కృష్ణ, శేషగిరి, ప్రభాకర్, నరేష్, వెంకయ్య, సమ్మదు పాల్గొన్నారు.

## ఫోటో గ్రాఫర్ల సేవలు మరువలేనివి

- ఖమ్మం మేయర్ నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్



ఖమ్మం, ఆగష్టు 2 (మనం న్యూస్) : ఖమ్మం నగరంలోని టిఎన్‌జిఓస్ ఫంక్షన్ హాల్ నందు ఖమ్మం నగర ఫోటోగ్రాఫర్ల కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి వారు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో ఫోటోగ్రాఫర్ల సేవలు మరువలేనివి అని, ఎన్నో చిత్రాలు బంధించడం వారికే సాధ్యమని వారి సేవలను కొనియాడారు. ఖమ్మం నగరంలోని ప్రతి ఫోటోగ్రాఫర్‌కు ఏసమస్య ఉన్నా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండగా ఉంటారని తెలిపారు. రాబోయే రోజుల్లో మీ సహాయ సహకారాలు మంత్రి అజయ్ కుమార్‌కి అందించాలని తెలియజేశారు. అదేవిధంగా కామేపల్లి మండలం పొన్నెకల్‌లో 350 గజాలలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన భవన నిర్మాణానికి సహాయ సహకారాలు అందించడంతో పాటు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తామని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ఖమ్మం నగర గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు,ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియపై చర్యలు

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్

వైరా, ఆగస్టు 2 (మనం న్యూస్): పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియపై చర్యలు చేపడుతున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్, వైరా తహసీల్దార్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. వైరా నియోజకవర్గంలో 252 పోలింగ్ కేంద్రాలు వున్నాయని, వీటిలో 7 కేంద్రాల స్థల మార్పుకు ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. పోలింగ్ కేంద్రాల విషయమై సమస్యలు ఉంటే వెంటనే దృష్టికి తేవాలన్నారు. ఈవియంలపై ప్రతిఒక్కరికి స్పష్టమైన అవగాహన కల్పించే దిశగా మొబైల్, డిమాన్షేషన్ కేంద్రాల ద్వారా ప్రత్యక్షంగా అవగాహనను కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. అర్హత గల ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకొనేలా చైతన్యం తేవాలన్నారు. ఈ సమావేశంలో వైరా ఉప తహసీల్దార్ రాము, అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు పంట నష్టంపై అంచనాలు సిద్ధం చేయాలి

- అంటువ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి
- తాత్కాలిక మరమ్మతులకు నివేదికలు సమర్పించాలి
- మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 2 (మనం న్యూస్): జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ధ్వంసమైన రోడ్లు, కాలువలు, చెరువులు, పంట నష్టాలపై పక్కాగా అంచనాలను సిద్ధం చేయాలని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో భారీ వర్షాలు, వరద నష్టంపై ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన వాటి మరమ్మతులకు ప్రభుత్వం ఐదు వందల కోట్ల రూపాయలను విడుదల చేసిందని తెలిపారు. రాష్ట్రంలో గతంలో కురిసిన వర్షాల కంటే ఈసారి కురిసిన వర్షాపాతం తక్కువగా ఉన్నప్పటికి ఒకే ప్రాంతంలో కుండపోతగా భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసాయన్నారు. గురువారం నుండి మరో రెండు రోజులు కూడా వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయ పరుచుకొని జిల్లాలోని ప్రతినియోజక వర్గం వారిగా ఇరిగేషన్, ఆర్‌అండ్ బి, పంచాయతీరాజ్ రోడ్లకు ఏర్పడిన నష్టాలకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని, నష్టంపై అంచనాలను సిద్ధం చేసి అసెంబ్లి సమావేశాలలోగా ప్రభుత్వానికి నివేదికను పంపించాలని సూచించారు. వరదలతో వ్యవసాయం చేయడానికి వీలు లేకుండా పంట పోలాల్లోకి ఇసుక వచ్చి చేరడంతో తీవ్రంగా పంట పొలాలకు నష్టం వాటిల్లిందని, పంటపోలాను తీరిగి వ్యవసాయానికి అనుకులంగా మార్చేలా పంటపోలాల్లోకి చేరిన ఇసుకను ఉపాదికూలీల ద్వారా తొలగించేలా ప్రభుత్వానికి అనుమతికి ప్రతిపాదనలు పంపించాలి డిఆర్డిఓ ను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 3945 ఎకరాల్లో వరి , 788 ఎకరాల్లో పత్తి , 31 ఎకరాలోమొక్కజొన్న, 6 ఎకరాల్లో కూరగాయల తోటలు నష్టపోయాయన్నారు. వర్షాల కారణంగా సీజనల్ వ్యాదులు, అంటువ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు అప్రమత్తంగా వ్యవహంచి అవసరమైన మందులతో సిద్దంగా ఉండాలని సూచించారు. వర్షాలు, వరదలతో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే సహాయక చర్యలను ప్రారంబించి ప్రజలకు బరోసాను కలిగించాలని అన్నారు. ఇప్పటి వరకు మానేరు ప్రమాదస్థాయికి చేరుకోలేదని, మోయతుమ్మెద వాగు నుండి మానేరులోకి వస్తున్న లక్ష టీయంసీ వరదను దిగువకు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. దెబ్బతిన్న ఇన్టెక్ వాల్స్, కల్వర్టులు, మత్తడులను పునరద్ధరించడానికి కావాలసిన నిధుల కొరకు అంచనాలు సిద్ధం చేయాలని, పునరుద్దరణ పనులన వేగవంతం చేయాలని, వర్షాలు ఇంకా పడే అవకాశం ఉండడంతో పాడయిన రోడ్లను తాత్కాలికంగా మరమ్మతులు చేయాలని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు అనుమతించిన ఇరిగేషన్, రోడ్లు మరియు ఇతర పనులపై సంబంధిత అధికారులు, గుత్తేదారులతో క్షేత్రస్థాయిలో సమీక్షించాలని, పనుల్లో అలసత్వం వహించే కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకోవాలని తెలిపార. జిల్లాలో ఎక్కడా మంచినీరు, విద్యూత్ సరఫరాల్లో అంతరాయం కలుగకుండా చూడాలని ఆదేశించారు. భారీ వర్షాలు కురిసిన జిల్లాలో ఎక్కడ విద్యుత్‌కు అంతరాయం కలుగకుండా కృషి చేసిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. కలెక్టర్ డాక్టర్ బి. గోపి మాట్లాడుతూ వర్షాలు, వరదలతో జిల్లాలో శాశ్వత, పాక్షిక నష్టం వాటిల్లిందని, ఎర్పడిన నష్టాన్ని గుత్తేదారులు, ఆర్ అండ్ బి, పంచాయితిరాజ్ ఇతర శాఖల అధికారులతో సమీక్షించడం జరుగుతందని తెలియజేశారు. దెబ్బతిన్న కల్వర్ట్, కెనాల్ రీడిజైనింగ్ కొరకు పక్కాప్రతిపాదనలు సిద్దం చేయడం జరుగుతుందని, పంట పొలాల్లోకి చేరిన ఇసుక మేటను తొలగించే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నత్తనడకన పనులు సాగకుండా కాంట్రాక్టర్లు, అధికారులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు, పనులజాప్యానికి కారణమైన బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ నియోజక వర్గంలో వర్షాలు, వరదలతో తీవ్రనష్టం వాటిల్లిందని, ఇటీవలే 4వేల ఎకరాలకు నీటిని అందించే కల్వల ప్రాజెక్టు కట్ట తెగిపోవడంతో తీవ్రంగా నష్టం జరిగిందని తెలిపారు. కొత్తపల్లి గన్మకుల, గన్మకుల నుండి మల్లన్నపేట, గంగారం – బోత్తపల్లి, వీణవంక – లక్ష్మక్కపేట తదితర గ్రామాల మధ్య వరదలతో రాకపోకలు పూర్తగా నిలిచిపోవడం మాత్రమే కాకుండా రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. హుజురాబాద్ మత్తడి ఎత్తు పెంచాలని, అసంపూర్తిగా ఉన్న డ్రైనేజి పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హుజురాబాద్ ఆసుపత్రిలో గైనకాలజిస్టు లకొరత ఉన్నందున మరో డాక్టర్‌ను నియమించాలని, జమ్మికుంటకు చెందిన గైనకాలజిస్టు హుజురాబాద్ ఆసుపత్రిలో విధులు నిర్వహించడం తొ ప్రజలు ఇబ్బందుల ఎదుర్కోవాల్సి వస్తున్నందున డాక్టర్ ను తిరిగి జమ్మికుంటకు కేటాయించాలని, హుజురాబాద్ ఆసుపత్రిలోని ఐసియూ ని తెరిపించాలని తెలిపారు. చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మాట్లాడుతూ, నారాయణపూర్ చేరువు రీఎస్టిమెట్ చేసి కట్టఎత్తు పెంచా లని, బారీ వరదలు చేరడంతో చెక్ డ్యాంలు కోట్టుకుపోకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని తెలిపారు. మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాల కిషన్ మాట్లాడుతూ పంచాయితి రాజ్, ఆర్ ఆండ్ బిల ద్వారా గతంలో టెండర్ పనులు పూర్తయిన పనులు సాగించడంలో నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారని, వాటితొ పాటుగా ప్రస్తుతం చేపట్టనున్న పనులు కూడా పూర్తిచేయించాలని అధికారులను ఆదేశించారు. నియోజక వర్గంలో విద్యూత్ సమస్యలు తలెత్తకుండా అధికారులు వెనువెంటనే చర్యలు తీ సుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వొడితల సతీష్ బా బు, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్,సిపి సుబ్బా రాయుడు, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్ లోకల్ బాడీస్, నగర మేయర్ వై సునీల్ రావు,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, కరీంనగర్ ఆర్డిఓ కే. మహే ష్, మున్సిపల్ చైర్మన్లు, జిల్లా అధికారులు, ఎంపిడిఓ లు, ప్రజా ప్రతిని ధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు



నిజామాబాద్, ఆగస్టు 2 (మనం న్యూస్):మాజీ మంత్రి పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కంటేశ్వర్ లోని నీల కంఠేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ భవన్‌లో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు తాహె ర్‌బిన్ హందన్, పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రమార్తి గోపి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్కి యాదవ్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వేణు రాజ్,రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు జావేద్ అక్రమ్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంతిరెడ్డీ రాజారెడ్డి, కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుధాకర్ రావు,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిలు చంద్రకళ, ఉష, కార్యదర్శి విజయలక్ష్మి, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజారెడ్డి ,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మలైకా బేగం, ఆశాబి, సుభాష్ జాదవ్, సాయిలు, అష్రఫ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘ భవన నిర్మాణ పనులు ప్రారంభం



ఆర్మూర్, ఆగస్టు 2 (మనం న్యూస్ ): సుర్బీర్యాల్ గ్రామంలోని యాదవ సంఘ భవన నిర్మాణం పనులను సర్పంచ్ సట్లపల్లి సవితగణేష్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, అశ్విన్ రెడ్డి బుధవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, విజయ్, యోగేష్ కన్నా, రామకృష్ణ, నగేష్,రవి, నవీన్ మల్కాన్న,సాయన్న యాదవ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన బంతులు వేసిన విద్యార్థులు




ఆర్మూర్, ఆగస్టు 2 (మనం న్యూస్): ఆర్మూర్ మండలం కోమన్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు హరితహారం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా 3వేల34 విత్తన బంతులు తయారు చేశారు. ఈ సందర్భంగా వారు తయారు చేసిన 656 నేరేడు, 357 వేప, 500 కానుగ, 1521 అల్లనేరేడు విత్తన బంతులను రోడ్ల కిరువైపుల, ఊరి బయట వేశారు. విద్యార్థుల కృషి, ఆలోచనను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలూరి నర్సయ్య, గ్రామసర్పంచ్ నీరడి రాజేశ్వర్ ,గ్రామాభివృద్ధి కమిటి అధ్యక్షులు రోహన్ గౌడ్, ఉపాధ్యాయులు ఆనంద్,శ్రీనివాస్, గడ్డి చిన్నయ్య, సాయన్న, జయశ్రీ, చిన్నయ్య, రాజేందర్ గౌడ్, గ్రామస్తులు నరేశ్, సునీల్, సురేశ్, ప్రసాద్, రమేశ్, ముత్తెన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



భీంగల్, ఆగస్టు 2 (మనం న్యూస్): నిజామాబాద్ పోలీస్ కళాబృందం వారి ఆధ్వర్యంలో ప్రతి నెల బుధవారం నిర్వహించే సైబర్ జాగురత దివాస్‌లో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై హరిబాబు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు మాటలే పెట్టుబడి మోసమే వ్యాపారంగా మెదులుతారు కాబట్టి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పార్ట్ టైం జాబ్స్, లోన్ ఫ్రాడ్స్, లక్కీ లాటరీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్‌ల నుండి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆన్‌లైన్ మోసాలకు గురయిన వారు టోల్ ఫ్రీ నెంబర్ 1930 డయల్ చేసి సమస్య పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై చిరంజీవులు, ఎంఈఓ స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘు, కళాబృందం సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఆరోగ్య సూత్రాలు తెలియజేయాలి

- తల్లిపాల వారోత్సవాలు



భీంగల్, ఆగస్టు 2 (మనం న్యూస్): భీంగల్ మండలం సికింద్రాపూర్ గ్రామంలో గ్రామ సంఘం సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఐకేపీ సీనియర్ సిసి పురస్తూ నరేష్ మాట్లాడుతూగ్రామంలోని మహిళలందరూ ప్రతి నెల నెల తప్పకుండా రికార్డ్స్ ఆన్లైన్‌లో ఎంటర్ చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలను ఐకేపీ ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను సభ్యులందరూ వినియోగించుకోవాలన్నారు. బ్యాంకులో రుణాలు వినియోగించుకోవాలని కోరారు.వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి వ్యాధుల పట్ల జాగ్రత్త ఉండాలన్నారు. ప్రతి బాలింత తన పిల్లలకు తల్లిపాలు ఇచ్చి ఆరోగ్యంగా ఉండేటట్టు చూసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వివో ఏ రత్నాకర్‌గౌడ్, సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి జన్మదిన వేడుకలు



బోధన్, ఆగస్టు 2, (మనం న్యూస్): మాజీ మంత్రి పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం బోధన్ నియోజక వర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.ఉదయం వివిధ ఆలయాల్లో పూజలు నిర్వహించారు.ఈ సంధర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు బోధన్ పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి,పేదలకు అన్నదానం నిర్వహించారు.అనంతరం రక్త దాన శిబిరం ఏర్పాటు చేసి యూత్ కాంగ్రెస్ నాయకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగేశ్వర్ రావు,పాషా, గణపతి రెడ్డి,నరేందర్ రెడ్డి, సంజీవ్ రెడ్డి,అల్లే రమేష్,తలారి నవీన్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు మందర్న రవి,లాలూ, విఠల్ రెడ్డి, తోట గంగాధర్, యూత్ కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి,యగ్నేష్, చిద్రపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువ రైతు దుర్మరణం

హుజురాబాద్ రూరల్, ఆగస్టు 2 (మనం న్యూస్): హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామ శివారులో జూపాక క్రాస్ రోడ్ వద్ద బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని రాజ పల్లి గ్రామానికి చెందిన యువ రైతు గంద్ర కిరణ్ రెడ్డి దుర్మరణం చెందారు. ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్‌కు ఢీ కొట్టి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మండలంలోని రాజపల్లి గ్రామా నికి చెందిన కిరణ్ రెడ్డి తనకున్న వ్యవసాయ పొలం పనులు చూసుకుంటూ, పశువుల బేరం చేస్తూ భార్య ఇద్దరు కుమారులను పోషించుకునేవాడు. వ్యవసాయ పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా జూపాక క్రాస్ రోడ్ వద్ద బండి అదుపుతప్పడంతో ఈ ఘటన జరిగింది. సంఘటన స్థలాన్ని బ్లూ కోల్ట్స్ పోలీసులు సందర్శించి వివరాల నమోదు చేసుకొని మృతదేహాన్ని హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి మార్చురికి తరలించారు.

## రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అధికారం ఖాయం

- ఎంపి అరవింద్‌ను ప్రజలే ఓడిస్తారు
- మాజీ మేయర్ ధర్మపురి సంజయ్



నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 2 (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఖాయమని నగర మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ స్పష్టం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అని వ్యాఖ్యలు చేస్తోన్న ఎంపి అర్వింద్ లాంటి వారికి ప్రస్తుతం కాంగ్రెస్‌గ్రాఫే సరైన సమాధానం చెబుతుందన్నారు. బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిజామాబాద్ అర్బన్‌లో జరిగిన అభివృద్ధిపై చర్చకు మీడియా సాక్షిగా తాను సిద్దమేనని, అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపాలని డిమాండ్ చేశారు. తాను భవిష్యత్తులో పోటీ చేయడం ఖాయమని, కానీ నియోజకవర్గం గురించి మాత్రం అధిష్టానమే చెబుతుందని చెప్పారు. నిజామాబాద్ కాంగ్రెస్ నాయకులతో తనకు ఎలాంటి విభేదాలు లేవని వారంతా మంచి మిత్రులేనన్నారు. తాను ఆర్మూర్‌లో పోటీ చేస్తున్నట్లు జరుగుతున్నది ప్రచారం మాత్రమేనన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కు అనుకూల పవనాలు వీస్తున్నాయని, దేశంలో మోడి ప్రభుత్వాన్ని గద్దెదింపాలని ప్రజలే యోచిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రజల కోసం చేస్తున్న పనులు ఆ పార్టీకి రాబోయే రోజుల్లో పట్టం కడుతాయన్నారు. అర్బన్ కాంగ్రెస్‌లో ఎలాంటి విభేదాలు లేవని త్వరలో నే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంకు వెళ్లడం, ప్రజలకు మరింత చేరువ య్యేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ హయాంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాలు చేపడుతోన్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లనున్నట్లు సంజయ్ వెల్లడించారు.

## అంబరాన్నంటిన ఆర్టీసీ కార్మికుల సంబరాలు

- స్వీట్లు పంపిణీ చేసిన ఆర్టీసి చైర్మన్ గోవర్ధన్



నిజామాబాద్ రూరల్, ఆగస్టు 2 (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వంలో టిఎస్‌ఆర్టిసి సంస్థను విలీనం చేయడాన్ని హర్షిస్తూ నిజామాబాద్‌జిల్లా క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆర్టిసి కార్మికులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎస్‌ఆర్టిసి చైర్మన్, శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలోకి తీసుకురావడం ఉద్యోగులకు కెసిఆర్ అందించిన పెద్ద కానుక అన్నారు. ఊహించని విధంగా ఉద్యోగుల చిరకాల వాంఛ తీర్చిన కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆర్టిసి ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు. ఎన్నో ఏళ్లుగా నిబద్దతతో పనిచేస్తోన్న సిబ్బంది శ్రమను గుర్తించి వారిని ప్రభుత్వంలో విలీనం చేయాలని నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి టీఎస్‌ఆర్టీసీ కుటుంబం తరపున కతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయంతో సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి ప్రజా రవాణా వ్యవస్థను తెలంగాణలో మరింతగా ప్రజలకు చేరువ చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న డీఏలు ముఖ్యమంత్రి విడతలవారీగా చెల్లించడం జరిగిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఓ వైపు కార్పొరేషన్లను అమ్ముకుంటూ ఉద్యోగులను నడిబజార్లో పడేస్తుంటే, కేసీఆర్ మాత్రం ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారనడానికి ఇదే తాజా నిదర్శనమన్నారు. కార్పొరేషన్ను ప్రభుత్వంలో చేర్చుకోవడం చిన్న విషయమేమీ కాదని, ఈ నిర్ణయం దేశానికే ఆదర్శమని కొనియాడారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లు పాస్ చేసి ఉద్యోగుల చిరకాల వాంఛ నెరవేర్చుతామని, వారి ఉద్యమ స్ఫూర్తికి కానుకగా దీన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి జడ్పిటిసి సభ్యులు బాజిరెడ్డి జగన్మోహన్, టిఎస్ ఆర్టిసి ఆర్ఎం జానీరెడ్డి, డిప్యూటీ ఆర్ఎంలు సరస్వతి, శంకర్, ఒకటో డిపో డిఎం ఆనంద్, రెండవ డిపో డిఎం వెంకటేష్, బోధన్ డిఎం శ్రీనివాస్, బాన్సువాడ డి ఎం సదాశివ్, ఆర్మూర్ డి ఎం శ్రీనివాస్, కామరెడ్డి డి ఎం మల్లేష్, పిఓ పద్మజ, అంజన్న, నరేష్ చందర్ టీఎంయూ ఆర్టీసీ శ్రీనివాస్ వివిధ విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## వరద నష్టానికి రూ.249 కోట్లు మంజూరు చేయాలి

- సిఎంకు చాడ వెంకటరెడ్డి లేఖ



చిగురుమామిడి, ఆగస్టు 2 (మనం న్యూస్): ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా జరిగిన నష్టాన్ని పూడ్చడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 249 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం సిఎం కెసిఆర్‌కు లేఖ రాసారు. వర్షాల కారణంగా చెరువులు, కాలువలకు గండ్లు పడి తీవ్ర నష్టం వాటిల్లిందని, వాటిని మరమ్మతులు చేయడంతో పాటు కల్వర్టులు, బ్రిడ్జిలు నిర్మించడానికి నిధులు మంజూరు చేయాల్సిన అవసరముందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రేకొండ గ్రామ శివారులో నిర్మించిన వరద కాలువ కు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గండ్లుపడి పంట పొలాలకు తీవ్ర నష్టం కలిగిందని తెలిపారు. ప్రతీ ఏటా వర్షాకాలంలో కురుస్తున్న భారీ వర్షాల మూలంగా రేకొండ గ్రామ శివారులో ఉన్న వరద కాలువకు గండ్లు పడి వరద నీరు ఉధృతంగా వచ్చి రైతుల పంటపొలాలకు నష్టం కలుగుతుందని, బావుల్లో మట్టి నిండిపోయి, పొలాల్లో ఇసుక మేటలు పెడుతున్నాయని తెలిపారు. గత సంవత్సరమే అంచనాలు వేయించి 249 కోట్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు, ముఖ్యమంత్రి స్పందించి పనులు పూర్తి చేయిస్తానని మాట ఇచ్చినా, ఇప్పటి వరకు పనులు పూర్తి చేయించలేదని పేర్కొన్నారు. దానికి సంబంధించిన 10812 ప్యాకేజీ 3/ ప్రాజెక్టు 4 /ఎ2 ఫైల్ ఆర్థిక శాఖ లో పెండింగులో ఉందని చా డ తెలిపారు. వారం రో జుల క్రితం కురిసిన భా రీ వర్షాలకు రేకొండ శి వారు ప్రాంతం వరద మయం అయిందని పిట్ట ల వెంకట్రాజయ్య అనే రైతుకు చెందిన వరి పొ లంలో ఇసుక, మట్టి చేరి నష్టం జరిగిందని తెలిపా రు. బొమ్మనపల్లి ఊర చె రువు మత్తడి నీటితోపా టు వరద కాలువ నీరు దిగువన ఉన్న దుద్దేనప ల్లి గ్రామం వైపుకు వెళ్లా ల్సిన నీరు రివర్స్‌గా రేకొండ శివారుకు రావడంతో పంటలకు నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. తక్షణమే ఇంజనీరింగ్ అధికారుల బృందా న్ని పంపి కాలువను పరిశీలించి గండ్లు పూ డ్చాలని, కల్వర్టులు, బ్రిడ్జీలు నిర్మించి రైతులకు మేలు చేయాలని చాడ వెంకటరెడ్డి ముఖ్యమంత్రిని కోరారు.

## అదనపు పోలింగ్ స్టేషన్‌ల నివేదిక ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 02, (మనం న్యూస్): జిల్లాలో సవరించిన నూతన ఓటరు జాబితాకు అనుగుణంగా, ప్రస్తుతం ఉన్న పోలింగ్ స్టేషన్లకు అదనంగా ఏమైనా పోలింగ్ స్టేషన్లు అవసరం ఉంటే సూచనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పొలిటికల్ పార్టీల ప్రతినిధులను కోరారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో అన్ని పార్టీల ప్రతినిధులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఓటరు జాబితాలో కొత్త ఓటర్లు నమోదు కావడం, కొంత మంది ఇతర పోలింగ్ స్టేషన్లకు మారడం లేదా నియోజకవర్గం మారడం వంటి మార్పులు, చేర్పులు జరిగాయన్నారు. ఇందుకు అనుగుణంగా జిల్లాలో ప్రస్తుతం ఉన్న పోలింగ్ స్టేషన్లకు అదనంగా పోలింగ్ స్టేషన్ల సంఖ్యను పెంచడం లేదా వాటిని ఇతర స్థలాలకు మార్చడం వంటి సూచనలు ఉంటే చెప్పాలని కోరారు. స్పందించిన పార్టీల ప్రతినిధులు కొన్ని సూచనలు చేశారు. వాటిని క్షేత్ర స్థాయిలో వెళ్లి పరిశీలించి తగు నివేదిక ఇవ్వాల్సిందిగా ఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆర్డీఓ పద్మావతి, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 11న పెద్దపల్లి జిల్లాలో ఎమ్మార్పీఎస్ సన్నాహక సభ

కాల్వశ్రీరాంపూర్, ఆగష్టు 02, మనం న్యూస్: ఈ నెల 11 న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ సన్నాహక సభకు మండలంలోని మాదిగ, మాదిగ ఉపకులాల బంధువులందరూ హాజరు కావాలని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవ స్థాపకులు మందకృష్ణ మాదిగ హాజరవుతారని ఆగస్టు రెండో వారంలో జరగబోవు మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బచ్చలి రజినీకాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మండల ఇంచార్జ్ రాసాపెల్లి రవికుమార్ మాదిగలు పిలుపునిచ్చారు. బుధవారం ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ రాసాపెల్లి రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి గ్రామ కమిటీల నిర్మాణాలలో భాగంగా వారు మాట్లాడుతూ మాదిగ ఉపకులాల ప్రజలను చైతన్యం చేస్తూ ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీలను వేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు నిర్మాణం జరిగిన గ్రామ కమిటీలలో కిష్టంపేట్, ఎదులపూర్, మిర్జంపేట, మల్లయ్యపల్లి, పందిల్ల, మడిపల్లిలలో పూర్తికాగా ఇంకా మిగిలిన గ్రామాలు కూడా పూర్తి స్థాయిలో నిర్మాణం చేసి యావత్తు మాదిగ జాతిని చలో హైదరాబాద్ సభను తరలించి విజయవంతం అయ్యేలా కృషి చేస్తామన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లుకు చట్టభద్దత తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చే దిశగా మలిదశ ఉద్యమంలో అందరు భాగస్వాములు కావాలని కోరడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల కో కన్వీనర్ పుల్లురి సాగర్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వర్షాలతో బొగ్గురవాణా కుంటుపడకుండా చూడాలి

- సింగరేణి సి అండ్ ఎండి శ్రీధర్




మంచిర్యాల, ఆగస్టు 2, (మనం న్యూస్): వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, తెలంగాణ ఇతర రాష్ట్రాల్లోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరాలో ఎటువంటి ఆటంకం లేకుండా ఏరియాల వారీగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సింగరేణి సంస్థ చైర్మన్ ఎండి ఎన్.శ్రీధర్ ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన సంస్థ డైరెక్టర్లు, అడ్వైజర్లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో బుధవారం బొగ్గు ఉత్పత్తి, రవాణాపై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తి కుంటుపడకుండా ఏరియాల్లో తీసుకున్న జాగ్రత్తలను ఆయన సమీక్షించారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో నిలిచిన నీటిని తోడి బయటకు పంపించడానికి ఇంకా అవసరమైతే మరిన్ని పంపులను ముందస్తుగానే ఏర్పాటు చేసుకోవాలని, వర్షం వెలిసిన కొద్ది గంటల్లోనే తిరిగి ఉత్పత్తి ప్రారంభించడానికి సంసిద్ధమై ఉండాలని సూచించారు. ఆగస్టు నెలలో రోజుకు కనీసం 1.90 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 1.95 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపాలని, రోజుకు కనీసం 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని, అందుకు ప్రణాళికబద్ధంగా తగు చర్యలు చేపట్టాలని ఏరియాల జీఎంలను ఆదేశించారు. వర్షాల తీవ్రతలో కూడా థర్మల్ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి నిరాటంకంగా సాగేందుకు సింగరేణి నుంచి బొగ్గు సరఫరా చేయటం కోసం కనీసం ఒక శాతం బొగ్గు అనగా ఐదు లక్షల టన్నుల బొగ్గును స్టాక్ గా ఉంచుకోవాలని ఆదేశించారు. ఏరియాల వారీగా అవసరమైన్న కొత్త యంత్రాలను తక్షణమే సమకూర్చాలని, ఉత్పత్తికి సంబంధించిన అన్ని సమస్యలని తక్షణమే పరిష్కరించాలని ఆయన డైరెక్టర్ లకు సూచించారు. అన్ని ఏరియాలోని ఓపెన్ కాస్ట్ గనులకు సంబంధించి ఓవర్ బర్డెన్ తొలగింపు కాంట్రాక్టులను ఇప్పటికే ఖరారు చేసి ఉంచామని, ఆయా కాంట్రాక్టర్లతో నిర్దేశిత లక్ష్యాలు మేర ఓవర్ బర్డెన్ తొలగింపుకు ఏరియాల జీఎంలు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఓవర్ బర్డెన్ లక్ష్యాల సాధనలో విఫలమవుతున్న వారిపై తగు చర్యలు తీసుకో వాలని కూడా ఆయన ఆదేశాలు జారీ చేశారు.అడ్రియాల లాంగ్ వాల్ భూగర్భ గనిలో తరచూ సమస్యలు ఉత్పన్నమవుతున్న నేపథ్యంలో శాశ్వత పరిష్కారం దిశగా పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే నిర్దేశిత రోజువారి బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా లక్ష్యాలు సాధించాలని, ఈ ఆర్థిక సంవత్సరం చివరి కల్లా కనీసం 720 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని దాటాలని పిలుపునిచ్చారు. కొత్త గనులను కూడా సకాలంలో ప్రారంభించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన ఏరియా జీయంలను కోరారు.

# అభివృద్ధికి అందరి సహకారం కావాలి





- మున్సిపాల్టీలో అంతర్గత రోడ్లు
- బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 02, (మనం న్యూస్) : వనపర్తి నియోజకవర్గం అభివృద్ధికి అందరి సహకారం కావాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో 3వ. వార్డుకు చెందిన 30 మంది బిఆర్ఎస్‌లో చేరారు. వీరికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. వనపర్తి పట్టణ అభివృద్ధికి కలిసి వచ్చిన ప్రతి కార్యకర్తను అక్కున చేర్చుకుని అందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా అందరూ కలసి రావాలని సాధారణంగా ఆహ్వానించారు. భవిష్యత్ తరానికి బలమైన పునాదులు వేస్తున్నామని, తెలంగాణ ప్రభుత్వంలో విద్య, వైద్యం, రవాణా, వ్యవసాయం, ఉపాధి వంటి అన్నీ రంగాలు అభివృద్ధి చెందాయన్నారు. వనపర్తి పట్టణం వేగంగా విస్తరిస్తుందని, ఇందుకు అనుగుణంగా నీళ్లు, కరెంటు, రహదారులు వంటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు గుర్తు చేశారు. మున్సిపాల్టీలోని అంతర్గత రోడ్లు పెద్ద ఎత్తున మెరుగు పరిచామన్నారు. మరిన్ని రహదారుల నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రూ. 2కోట్ల రహదారి పనులు జరుగుతున్నాయని తెలిపారు. మరో రూ. 40లక్షల రహదారి త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, నియోజకవర్గ సమన్వయకర్త ప్రమోద్ రెడ్డి, పట్టణ సమన్వయ కర్త అరుణ్ ప్రకాష్, కౌన్సిలర్లు సమద్,గులాం ఖాదర్, నాయకులు తిరుమల్, ప్రేమ్‌నాథ్ రెడ్డి, గోపి గౌడ్, మధు, తాండవ కృష్ణారెడ్డి, హరి, వేణు గౌడ్, నిరంజన్ గౌడ్, కొండా శ్రీనివాస్ గౌడ్, ఈశ్వరమ్మ, స్వప్న, మున్సిపల్ కౌన్సిలర్ వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే కష్టాలన్నీ తీరుతాయి




- పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం
- మాజీ మంత్రి జి చిన్నారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 02 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల కష్టాలన్నీ తీరుతాయని మాజీ మంత్రి, ఏఐసిసి కార్యదర్శి, రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో పాదయాత్రను జమ్మిచెట్టు నుండి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల కష్టాలన్నీ తీరిపోతాయని తెలిపారు. మహిళలకు రూ. 500లకే సిలిండర్, రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ, భూమిలేని నిరుపేదలకు ప్రతి ఏడాది రూ. 12 వేలు, 18ఏళ్లు పైబడిన విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీ, కౌలు రైతుకు ఎకరానికి రూ. 5వేల పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఇల్లు కట్టుకోడానికి ఎస్సీ, ఎస్టీలకు రూ. 6లక్షలు సాయం అందిస్తామని 18, 19వ. వార్డుల్లో తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. 21వ. వార్డులో హరిజన వాడ కర్రెమ్మ ఆలయాన్ని చిన్నారెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ చిన్నారెడ్డిని, పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్‌ని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ డి వెంకటేష్, పార్టీ శ్రేణులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మైనార్టీ రాష్ట్ర నాయకులు కమ్మర మియా, ఓబిసి జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, సేవాలాల్ రాష్ట్ర నాయకులు సిరాజుద్దీన్, మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్, మత్స్యకార జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సమ్మద్ మియా, మున్సిపల్ కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి, మాజీ కౌన్సిలర్ కృష్ణబాబు, ఓబిసి పట్టణ అధ్యక్షులు బొంబాయి, మన్నెంకొండ మెంటపల్లి రాములు, ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎల్లన్న, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా, ఆసిఫ్ మియా సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు, పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహ, పెద్దమందడి రాజు, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటేష్, వెంకట్ నారాయణ, పెంటన్న, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, గోపాల్‌పేట మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ రెడ్డి, ధర్మారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, గంధం లక్ష్మయ్య, ఇంద్ర, నాగన్న, సీతన్న, పిట్టల శ్రీను, అబ్దుల్లా, రాగి అక్షయ్, విజయ్ రాజన్, శివశంకర్, శివ బాష, చిట్టెమ్మ, జయమ్మ, కె శివ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణల నమోదుకు 5 చివరి తేదీ

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, పి.ఉదయ్ కుమార్



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 02, (మనం న్యూస్): ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో నూతన ఆవిష్కరణల నమోదుకు చేసుకోడానికి ఈ నెల 5 వరకు అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జీవితంలో మనం ఎదుర్కొనే సమస్యలను నూతన చిట్కాలతో సులువుగా చేయగలిగే ప్రతిదీ ఆవిష్కరణగా భావించడం జరుగుతుందన్నారు. ఇలాంటి నూతన ఆవిష్కరణలు వ్యవసాయ రంగంలో, గ్రామ స్థాయిలో అనేకం జరుగుతుతంటాయి, వాటిని ఇంటింటా ఇన్నోవేటర్ అనే కార్యక్రమానికి పంపించేందుకు 9100678543 అనే వాట్సాప్ నెంబర్‌కు పంపించాలని సూచించారు. అనీన ఆవిష్కరణలను హైదరాబాద్‌లోని సాంకేతక(ఐ.టి) శాఖకు పంపించడం జరుగుతుందన్నారు. ఎంపికైన ఉత్తమమైన ఆవిష్కరణలను ఆగస్టు 15న జరిగే స్వాతంత్ర్య దినోత్సవం రోజున పరేడ్ గ్రౌండ్‌లో ఒక స్టాల్ పెట్టి ఆవిష్కరణను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. అందు వల్ల ప్రతి గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి నూతన ఆవిష్కరణలపై చర్చించడం, ఆవిష్కరణ ప్రదర్శించడం, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ స్థాయిలో జరిగే నూతన ఆవిష్కరణలను ఇంటింటా ఇన్నోవేటర్‌లో నమోదు చేయించేందుకు యువత చొరవ తీసుకోవాలని తెలిపారు.

## ఆర్డీఓకు జన్మదిన శుభాకాంక్షలు



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 02 (మనం న్యూస్): వనపర్తి ఆర్డీఓ ఎస్ పద్మావతికి టిఆర్ఎస్ నాయకులు పూల మొక్క అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం ఆర్డీఓను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంధం పరంజ్యోతి, జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ గంధం నాగరాజు, గంధం శ్రీకాంత్ ఉన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలి



- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఆదేశం

నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 02, (మనం న్యూస్): జిల్లాలో క్లిష్టమైన, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆదేశించారు. రానున్న ఎన్నిల నేపథ్యంలో జిల్లాలో క్లిష్టమైన లేదా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించేందుకు ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ కె మనోహర్, అదనపు కలెక్టర్లు, ఆర్డీఓలు, పోలీస్ అధికారులతో కలెక్టర్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత అసెంబ్లీ, పార్లమెంట్, లోకల్ బాడీ ఎన్నికల్లో ఏదైనా పోలింగ్ కేంద్రంలో గొడవలు, కుల, మతపరమై ఘర్షణలు, ఓటు వేయడానికి ప్రభావం చూపే సంఘటనలు, భయంతో ప్రజలు ఓటు వేయడానికి ముందుకు రాలేని పరిస్థితులు ఉంటే పూర్తి సమాచారంతో నివేదిక ఇవ్వాలనిసూచించారు. జిల్లాలో వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలు ఏవీ లేవని ఒక నిర్ధారణకు రాగా, క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలు కొన్ని ఉన్నాయని పోలీస్ అధికారులు తెలిపారు. స్పందించిన కలెక్టర్ అలాంటి క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలు జిల్లాలో ఎన్ని ఉన్నాయి? ఎక్కడెక్కడ ఉన్నాయో నివేదిక రూపంలో ఇవ్వాల్సిందిగా కోరారు. పోలీస్ అధికారులు, ఆర్డీఓలు సమన్వయంతో జాబితా సిద్ధం చేసి ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ కె మనోహర్, అదనపు కలెక్టర్(లోకల్ బాడీ) కుమార్ దీపక్, అదనపు కలెక్టర్(రెవెన్యూ) కె. సీతారామ రావు, ఆర్డీఓలు, సిఐలు, ఎస్.ఐలు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరుల అభివృద్ధికి కృషి చేస్తాం

- జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భూమయ్య, వెంకటయ్య



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 02, (మనం న్యూస్): జిల్లాలోని వడ్డెరుల అభివృద్ధి కోసం కృషి చేస్తామని జిల్లా నూతన కమిటీ తెలిపింది. వడ్డెరుల సంఘం జిల్లా కమిటీని జాతీయ కార్యదర్శి పెబ్బేరు ఈశ్వర్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా దాసర్ల భూమయ్య, ప్రధాన కార్యదర్శిగా క్రిష్ణగిరి వెంకటయ్య, కో-శాధికారిగా అమ్మపల్లి ఈశ్వర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వడ్డే రమేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో వడ్డెరుల అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. అన్నీ రంగాల్లో వడ్డెర కులస్తులు వెనుకబడి పోయారని, వడ్డెర హక్కుల సాధన కోసం కృషి చేస్తామని తెలిపారు. వడ్డెరులు ఇతర రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ జాబితాలో ఉంటే తెలుగు రాష్ట్రాల్లో బిసి జాబితాలో ఉన్నారని గుర్తు చేశారు. వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గోపాల్, బలరాం, రాములు, కృష్ణయ్య, శ్రీను, వెంకటేష్, అంజి, కార్తీక్, శ్రీనివాసులు, కాశీ, రమేష్, ఈశ్వర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు అండగా తెలంగాణ ప్రభుత్వం

- ఎమ్మెల్యే డా.రసమయి హామీ



తిమ్మాపూర్, ఆగష్టు 2, (మనం న్యూస్): అంగన్ వాడి టీచర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మెన్, మానకొండూర్ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని అంగన్ వాడి టీచర్లు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో అంగన్ వాడి టీచర్లకు తక్కువ వేతనం ఉండేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై కేసీఆర్ సీఎం అయ్యాక అంగన్ వాడి టీచర్లకు 13650 వేతనం ఇస్తున్నారని, దేశంలో ఎక్కడా కూడా తెలంగాణ మాదిరిగా అంగన్ వాడి టీచర్లకు ఎక్కువ వేతనాలు ఇవ్వడం లేదని అన్నారు.అంగన్ వాడి టీచర్లు తెలంగాణ ప్రభుత్వానికి వారధి లాంటివారని, అంగన్ వాడి టీచర్ల సమస్యలను సీయం కేసీఆర్ దృష్టికి కూడా తీసుకెళ్తానని ఎమ్మెల్యే రసమయి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి రామ కృష్ణా రావు, నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నాయకుల అక్రమ అరెస్టును నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ నిరసన




సిరిసిల్ల అర్బన్, ఆగష్టు 2, (మనం న్యూస్): జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఛలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోన్న ఎస్ఎఫ్ఐ నాయకులను అక్రమ అరెస్టులు చేశారని పేర్కొంటూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ద్వారా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. తక్షణమే నూతన జాతీయ విద్యా విధానం వెనక్కు తీసుకొని ఈ దేశ విద్యారంగాన్ని కాపాడాలని, ఫెడరల్ వ్యవస్థలో గవర్నర్ల జోక్యాన్ని తగ్గించాలని, తెలంగాణ రాష్ట్ర విద్యా రంగానికి ఇచ్చిన విభజన హామీలను కేంద్రం అమలు చేయాలని, రాష్ట్ర విద్యార్థులకు పెండింగ్ ఫెలోషిప్ విడుదల చేయాలి, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ లో నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపా.ధ్యక్షుడు కుర్ర రాకేష్, జిల్లా నాయకులు సాయిచరణ్, ఆదిత్య, శశి, మధు, వేణు, ప్రవీణ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



# వెస్టిండీస్‌తో టీ20 సిరీస్..

## అరంగేట్రం చేయనున్న ఐపీఎల్ స్టార్స్..!

భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య పొట్టి సిరీస్‌కు రేపటితో తెరలేవనుంది. ఐదు టీ20ల సిరీస్లో భాగంగా నేడు మొదటి మ్యాచ్ బ్రియాన్ లారా స్టేడియంలో జరుగనుంది. యువకులతో నిండిన భారత జట్టుకు హార్దిక్ పాండ్యా సారథ్యం వహించనున్నాడు. ఐపీఎల్ స్టార్స్ యశస్వీ జైస్వాల్, తిలక్ వర్మతో పాటు పేసర్ ముకేశ్ కుమార్ పొట్టి ఫార్మాట్లో అరంగేట్రం చేయనున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. కరీబియన్ గడ్డపై టెస్టుల్లో ఆరంగేట్రం చేసిన యశస్వీ జైస్వాల్ అద్భుతంగా రాణించాడు. రెండు హాఫ్ సెంచరీలు, సెంచరీతో కదం తొక్కాడు. సూపర్ ఫామ్లో ఉన్న యశస్వీ తన కెంతో ఇష్టమైన టీ20ల్లోనూ ఓపెనర్గా సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతున్నాడు. ముంబై ఇండియన్స్ తరఫున అదరగొట్టిన తెలుగు కుర్రాడు తిలక్ వర్మ మిడిలార్డర్లో తన మార్క్ చూపించేందుకు సిద్ధంగా ఉన్నాడు.

ఇప్పటికే టెస్టు, వన్డే సిరీస్లో ఆకట్టుకున్న ముకేశ్ కుమార్ టీ20ల్లో జోరు కొనసాగించాలని అనుకుంటున్నాడు. అయితే.. వన్డే సిరీస్లో ప్రయోగాలు చేసిన టీమిండియా మేనేజ్మెంట్ టీ20ల్లో అదే పంథా అనురిస్తుందా? అనేది ఆసక్తికరంగా మారింది.

భారత తుది జట్టు అంచనా : ఇషాన్ కిషన్(వికెట్ కీపర్), శుభ్మన్ గిల్, యశస్వీ జైస్వాల్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా(కెప్టెన్), అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, అర్ష్దీప్ సింగ్, అవేశ్ ఖాన్, ముకేశ్ కుమర్.

టెస్టు సిరీస్లో విండీస్ను చిత్తు చేసిన భారత్ అదే ఊపులో వన్డే సిరీస్ కూడా కైవసం చేసకుంది. పాండ్యా కెప్టెన్సీలో యువ భారత్ మూడో వన్డేలో 200 పరుగుల తేడాతో ఆతిథ్య జట్టును ఓడించింది. దాంతో, ముచ్చ టగా మూడో ట్రోఫీ కూడా గెలవాలనే పట్టుదలతో ఉంది. అయితే.. టీ20ల్లో రెండు సార్లు చాంపియన్గా విండీస్కు ఘనమైన రికార్డు ఉంది. దాంతో, ఇరుజట్ల మధ్య హోరాహోరీ తప్పకపోవచ్చు.

# రెండో రౌండ్‌లో సింధు, శ్రీకాంత్..

### మిక్స్డ్ డబుల్స్ జోడీ ఖేల్ ఖతం



భారత స్టార్ షట్లర్ పీవీ సింధు ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో బోణీ కొట్టింది. ఈ ఏడాది ఒక్క టైటిల్ కూడా గెలవలేక పోయిన ఆమె మహిళల సింగిల్స్ రెండో రౌండుకు చేరింది. 47వ ర్యాంకర్ అష్మితా చాలిహపై 21-18, 21-13తో సింధు విజయం సాధించింది. తర్వాతి మ్యాచ్‌లో ఆమె భారత్‌కు చెందిన ఆకర్షి కష్యప్‌ను ఢీ కొట్టనుంది. పురుషుల సింగిల్స్ కిదాంబి శ్రీకాంత్, హెచ్ఎస్ ప్రణయ్, ప్రియాన్షు రజావత్ మొదటి రౌండ్లో విజయం సాధించారు. జపాన్ ఓపెన్లో విఫలమైన ప్రణయ్ హాంకాంగ్కు చెందిన చెక్ యూను చిత్తు చేశాడు. మూడు సెట్లలో జోరుగా ఆడిన భారత షట్లర్ 21-18, 16-21, 21-15తో గెలిచి రెండో రౌండ్కు దూసు కెళ్లాడు. మరో మ్యాచ్‌లో 19వ ర్యాంకర్ శ్రీకాంత్ జపాన్ ఆటగాడైన కెంటా నిషిమొటోపై 21-18, 21-7తో అవలీలగా గెలుపొందాడు. యంగ్‌స్టర్ ప్రియాన్షు వైల్ కార్డ్ ప్లేయర్ నాథన్ టాంగ్ 21-12, 21-16తో విజయం సాధించాడు. మిక్స్డ్ డబుల్స్‌లో సుమీత్ రెడ్డి, అశ్విని పొన్నప్ప ఇంటిబాట పట్టారు. జపానుకు చెందిన హిరోకి మిడోరికవా, నాట్సు సాయిటోపై 13-21, 12-21తో వరుస సెట్లలో ఓడిపోయారు. సింధుతో పాటు వచ్చే ఏడాది పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాలనుకుంటున్న ఇండియన్ షట్లర్లకు ఈ ఓపెన్ చాలా కీలకం. ఈ ఏడాది మే 1 నుంచి బ్యాడ్మింటన్ క్వాలిఫై రేసు మొదలైంది. దాంతో, ఈ టోర్నీలో ప్రతి మ్యాచ్ మనోళ్ల ఒలింపిక్ బెర్తును నిర్ణయించనుంది.

## క్వార్టర్ ఫైనల్లోనే ఇంటిదారి పట్టిన

# భారత ఆర్చర్లు



వరల్ ఆర్చరీ చాంపియన్షిప్‌లో భారత ఆర్చర్లు నిరాశపరిచారు. క్వార్టర్ ఫైనల్లోనే ఇంటిదారి పట్టారు. దాంతో, వచ్చే ఏడాది ప్యారిస్లో జరుగనున్న ఒలింపిక్స్ పోటీల్లో పురుషుల, మహిళా జట్లు టీమ్ కోటాకు అర్హత సాధించలేకపోయాయి. ఈ టోర్నమెంట్లో టాప్ 3లో ఉన్న జట్లకు, ఆర్చర్లకు నేరుగా ఒలింపిక్స్ బెర్తు ఖరారు అవుతుంది. ఎంతో కీలకమైన ఈ పోటీల్లో భారత ఆర్చర్లు సత్తా చాటలేకపోయారు. జరిగిన క్వార్టర్ ఫైనల్లో ధీరజ్ బొమ్మదేవర, రజత్ చౌహాన్, తుషార్ షెల్కేతో కూడిన పురుషుల జట్టు 1-5 (49-55, 57-57, 53-55)తో కొరియా జట్టు చేతిలో ఓటమి పాలైంది. భజన కౌర్, అకింత భకత్, సిమ్రాన్జీత్ కౌర్‌లతో కూడిన మహిళల జట్టు 2-6 (49-48, 52-53, 48-50, 54-57) తో నెదర్లాండ్స్ ఆర్చర్ల చేతిలో అనూహ్యంగా చిత్తు అయింది.



# అలాంటి సినిమాల్లో నటించను..

వినూత్న పాత్రలను ఎంచుకుంటూ తన అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న నటి మాళవికా మోహనన్. చేసింది తక్కువ సినిమాలే అయినా తన అందాల ఆరబోతతో సోషల్ మీడియాలో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పరుచుకుంది. ఘాటైన ఫోటోలను పోస్ట్ చేస్తూ కుర్రకారును మాయలో పడేస్తుంది. 'పేట' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ భామ.. 'మాస్టర్' సినిమాతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం ఈమె హిందీలో 'యుద్ర ' సినిమాతో పాటు, విక్రమ్ తంగళన్ మూవీలో నటిస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా ఆమె ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేసింది. తాను చేయబోయే ఏ రోల్‌కైనా ఇంపార్టెన్స్ లేకపోతే.. అలాంటి చిత్రాల్లో నటించనని మాళవికా మోహనన్ తెలిపింది. రూ.500 కోట్లు వసూలు చేసే భారీ బడ్జెట్ చిత్రంలో కూడా తన పాత్రకు ప్రాధాన్యత లేకపోతే నిర్మోహమాటంగా నో చెప్పేస్తానని వెల్లడించింది. తనకు ఇంపార్టెన్స్ లేని సినిమాలో చేసి అది సూపర్ హిట్ అయినా అలాంటి సినిమాల వల్ల తనకు గుర్తింపు రాదని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని తేల్చి చెప్పింది. ప్రస్తుతం మాళవిక చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.




# ఆసుపత్రిలో చేరిన అదా శర్మ

ఇటీవల బ్లాక్ బస్టర్ చిత్రం ది కేరళ స్టోరీలో కనిపించిన నటి అదా శర్మ ఫుడ్ అలెర్జీ మరియు తీవ్రమైన డయేరియా కారణంగా ఆసుపత్రిలో చేరారు. తన వెబ్ సిరీస్ కమాండో ప్రమోషనల్ ఈవెంట్కు ముందు, నటి అస్వస్థతకు గురైంది. ప్రస్తుతం ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. నివేదికల ప్రకారం, ఆమెను అత్యవసరంగా ఆసుపత్రికి తరలించారు. ప్రమోషనల్ ఈవెంట్‌కు ముందు ఆమెకు దద్దుర్లు మరియు వాంతులు రావడం ప్రారంభమైనట్లు కొన్ని నివేదికలు పేర్కొన్నాయి. అయితే ఇందుకు సంబంధించిన హెల్త్ బులెటిన్ ఇంకా వెలువడాల్సి ఉంది. అదా శర్మ త్వరగా కోలుకోవాలని అభిమానులు కోరుకోవడం ప్రారంభించారు.




మనం సినిమా
manamcinema

# భోళా శంకర్ సెన్సార్ కంప్లీట్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా మెహర్ రమేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ మాస్ యక్షన్ కమర్షియల్ ఎంటర్టైనర్ మూవీ భోళా శంకర్. తమన్నా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో మెగాస్టార్ చెల్లెలిగా కీర్తి సురేష్ నటిస్తుండగా మహతి స్వర సాగర్ సంగీతం అందిస్తున్నారు. అజిత్ హీరోగా నటించిన తమిళ సుపర్ హిట్ మూవీ వేదాళంకి రీమేక్‌గా తెరకెక్కుతున్న భోళా శంకర్ నుండి ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు అన్ని కూడా మెగా ఫ్యాన్స్‌ని ఆడియన్స్‌ని ఆకట్టుకుని మూవీపై భారీ స్థాయి అంచనాలు ఏర్పరిచాయి. అయితే అసలు విషయం ఏమిటంటే, నేడు ఈ మూవీ యొక్క సెన్సార్ పూర్తి కాగా దీనికి యు/ఏ సర్టిఫికెట్ కేటాయించారు. అయితే ఈ మూవీ యొక్క రన్ టైం వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. కాగా అందరిలో మంచి పాజిటివ్ బజ్ ఏర్పరిచిన భోళా శంకర్ ఆగష్టు 11న గ్రాండ్‌గా భారీ స్థాయిలో ఆడియన్స్ ముందుకి రానుంది. ఇక ఈ మూవీని ఏకే ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై రామ బ్రహ్మం సుంకర, అనిల్ సుంకర భారీ స్థాయిలో నిర్మించారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.